
## మిత్రుని కుటుంబానికి రూ.50వేలు ఆర్థికసాయం



నవతెలంగాణ-గోవిందరావుపేట


మండలంలోని పస్రా గ్రామంలో గజ్జి మల్లికార్జున్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. మృతుడి తోటి మిత్రులు కలిసి గురువారం రూ.50వేల ఆర్థికసాయం మృతుడి భార్యకు సహాయంగా అందించారు.

అనుదినం జనస్వరం

# నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

శుక్రవారం 17 మార్చి 2023


## నేడు క్రీడా వార్షికోత్సవం

నవతెలంగాణ- కోల్ బెల్ట్

నేడు వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ 22 వ వార్షికోత్సవం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ క్రీడామైదానంలో నిర్వహించినున్నట్లు ఏరియా అధికార ప్రతి ఆజ్మీర తుకారం గురువారం ప్రకటనలో తెలిపారు. ఏరియా జీఎం బళ్ళారి శ్రీనివాస్ రావు హాజరవుతారని, 2022-23 ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 22 వరకు సింగరేణి ఉద్యోగులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం ఉంటుందని తెలిపారు. వివిధ స్కూల్ విద్యార్థులకు రన్నింగ్ పోటీలు, ఉద్యోగులకు గ్రూపుల వారిగా టగ్ ఆఫ్ వార్, మహిళలకు త్రోబాల్ పోటీలు నిర్వహిస్తారన్నారు. ఉద్యోగులు, కుటుంబీకులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# ఆకాల వడగండ్ల వర్షం

- దెబ్బతిన్న పంటలు.. రైతన్నకు నష్టం..

నవతెలంగాణ-గార్ల/మల్హర్‌రావు/గోవిందరావుపేట/గణపురం

వాతావరణ పీడన మార్పులతో మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలో గురువారం ఆకాలంగా వడగళ్ళ వాన కురిసింది. దీంతో పత్తి, మిర్చి, మొక్కజొన్న పంటలు దెబ్బ తిన్నాయి. మండల పరిధి గోపాలపురం, పినిరెడ్డిగూడెం, ముల్కనూరు, చిన్న కిష్టాపురం, పెద్ద కిష్టాపురం, సీతంపేట, మర్రిగూడెం, రాంపురం, మద్దివంచ, బుద్దారం, పుల్లూరు, పోచారం, శేరిపురం, నగరం, బాలాజీ తండా ల తో పాటు వివిధ గ్రామాల్లో చేతికి అందిన మిర్చి, మొక్కజోన్న,పత్తి పంటలు దెబ్బతిన్నాయి. అయా గ్రామాల్లో కల్లాల్లో ఆరబోసిన ఎండు మిర్చి వర్షానికి తడిసి ముద్దయ్యాయి. లక్షల రూపాయలు అప్పులు చేసి పంటలకు పెట్టుబడి పెట్టుకోగా ఆకాల వర్షంతో రైతులు పంటలు తీవ్రంగా నష్టపోయారు. జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలోని పెద్దతూండ్ల, మల్లారం,తాడిచెర్ల, రుద్రారం గ్రామాల్లో అకాల వర్షం కురవడంతో మిర్చి పంట తడిసి ముద్దయింది. సుమారు రెండు గంటలపాటు కురిసిన వర్షానికి రహదారులు,మురికి కాల్వలు పొంగి పొర్లాయి. గణపురం మండలంలో గురువారం అకాల వర్షంతో అపార నష్టం వాటిల్లింది. ఒక్కసారిగా మండల వ్యాప్తంగా వర్షం కురవడంతో ఆరబోసిన మిర్చి. పత్తి తడిసి ముద్దయింది. చేతికి వచ్చే దశలో మిర్చి కల్లాల వద్ద తడిసి ముద్ద కావడంతో రైతులు కన్నీట్లి పర్యంతమ వుతున్నారు. అంతేకాక మామిడి తోటలో కాయలు నేల రాలిపోయాయి. ములుగు జిల్లా గోవిందరావుపేట మండల వ్యాప్తంగా గురువారం మధ్యాహ్నం సుమారు రెండు గంటల పాటు వడగళ్లతో కూడిన రాళ్ల వాళ్ళ కురిసింది. మరో రెండు రోజులపాటు వర్ష సూచన ఉందన్న వాతావరణ శాఖ వార్తతో రైతులు బెంబేలెత్తిపోతున్నారు.

### నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి : సీపీఐ(ఎం)

అకాలంగా కురిసిన వర్షం కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం నష్టపరహారాన్ని చెల్లించి రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ కోరారు. చేతికి అందిన పంటలు వర్షం కారణంగా దెబ్బతిన్నాయాని, తడిసిన మిర్చి పంటలను ప్రభుత్వ మే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు నష్టపోయిన పంటలను సర్వే చేయించి ఎకరానికి యాభై వేల రూపాయల చొప్పున నష్టపరిహారాన్ని చెల్లించి అన్నదాత లను ఆదుకోవాలని కోరారు.

### మద్దతు ధరు కొనుగోలు చేయాలి : రైతులు

తడిసిన, రంగు మారిన మిర్చి పంటను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని బాధిత రైతులు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం పంట నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతులు వేడుకొంటున్నారు. వర్షం తగ్గుముఖం పట్టడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారన, లేదంటే కళ్ళాల్లో అరబోసిన, తొటలపై ఉన్న వేలాది ఎకరాల్లో వేసిన మిర్చి పంట దెబ్బతినడంతోపాటు కోట్ల రూపాయల పంట నష్టం జరగేదని రైతులు వాపోయారు.

# విద్యార్థి దశలో పదవ తరగతి కీలకం

- జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య



నవతెలంగాణ - ములుగు

విద్యార్థి దశలో పదవ తరగతి కీలకం అని జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య అన్నారు. పదవ తరగతి విద్యార్థులకు 2022-23 విద్యా సంవత్సరానికి గాను వార్షిక పరీక్షలు ఏప్రిల్ 3 నుండి 13 వరకు జరగను న్నాయి. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి మొత్తం 3170 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ఇందులో 1505 మంది బాలికలు, 1665మంది బాలురు హాజరుకానున్నారు. ఇందులో జిల్లా పరిషత్ విద్యార్థులు 864, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 26 మంది, గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు 596మంది, కస్తూరిబా గాంధీ పాఠశాలల విద్యార్థినిలు 232 మంది, తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ విద్యార్థులు 287 మంది, అన్ని రకాల గురుకులాల నుండి 677 మంది, ప్రైవేటు పాఠశాలల నుండి 488 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ నవతెలంగాణతో గురువారం మాట్లాడారు. విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లాను అగ్ర గ్రామిలో నిలపాలని కోరారు. పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో భయం వీడి పట్టుదలతో చదివితే మెరుగైన ఫలితం వస్తుందని అన్నారు. గ్రాండ్ టెస్ట్‌లు, స్టడీ అవర్స్ కోచింగ్ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పదవ తరగతి పాఠశాల సెంటర్లలో అన్ని రకాల వసతులు, పరీక్షల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, వారు ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదవగలరని అన్నారు. పర్యవేక్షణ చేపట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాల న్నారు. జిల్లాలో పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు 21 పరీక్షా కేంద్రాలను, 21 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 21 డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, ఒక అడిషనల్ డిపార్ట్మెంటల్ ఆఫీసర్, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, ప్రశ్నాపత్రాలను పోలీస్ స్టేషన్లలో భద్రపరచుటకు రెండు రూట్ ఆఫీసర్ బృందాలు, పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాల ఏర్పాటు తదితర వాటిపై వివిధ డిపార్ట్మెంట్ ఉన్నతాధికారులతో సమీక్షిస్తున్నమన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలలో మెడికల్ విభాగం కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నమన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాలు ఉన్నటువంటి రూట్ లలో వీలైనన్ని ఎక్కువ బస్సులు పరీక్షల సమయంలో నడిపేందుకు, విద్యుత్ ఆటంకం లేకుండా తగు ఏర్పాట్లు చేయనున్నామన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు మంచినీటి ఏర్పాటు, తదతర వసతులపై సంబంధిత అధికారులకు సూచించనట్టు తెలిపారు.

## ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు షురూ..

- పోలీసులు భారీ బందోబస్తు



నవతెలంగాణ- తాడ్వాయి

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు గురువారం నుండి పరీక్షలు మొదలయ్యాయి. కాగా ఏప్రిల్ 5 వరకు జరగనున్నాయి. తాడ్వాయి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 193 మంది విద్యార్థులకు గాను 176 మంది ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాశారు. 17 మంది గైరాజరైనట్లు చీఫ్ సూపరంటెండెంట్ అనిల్ తెలిపారు. విద్యార్థులకు పరీక్ష కేంద్రాల్లో తాగునీటి, తదితర సౌకర్యాలు కల్పించారు. ఉదయం 9 గంటలకు మొదలై పరీక్ష మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగింది. నిముషం ఆలస్యమైన అనుమతించబడదు అనే నిబంధనతో విద్యార్థులు ఉరుకుల పరుకులపై సరైన సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. పరీక్ష కేంద్రం వద్ద స్థానిక ఎస్సై వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. పరీక్షల నిర్వహణ అనంతరం పత్రాలను భారీ బందోబస్తు నడుమ పోస్ట్ ఆఫీస్‌కి సురక్షితంగా తరలించారు.

# నేడు సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర

- హాజరు కానున్న సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి , రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య,
- యాత్ర బృందం నాయకులు పోతినేని సుదర్శన్‌రావు



నవతెలంగాణ - మట్టెవాడ

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగట్టి ప్రజల్లో చైతన్యం నింపే దిశగా సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన జన చైతన్య యాత్ర ప్రారంభ సభ వరంగల్ లోని 27వ డివిజన్ ఆజాంజాహి మిల్ గ్రౌండ్‌లో నేడు జరగనుంది. జన చైతన్య ప్రారంభంకులు సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి , రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య, యాత్ర బృందం నాయకులు పోతినేని సుదర్శన్‌రావు, తదతరులు హాజరు కానున్నారు. సంబంధిత పనులు చకచకా జరుగుతున్నాయి. సభ ప్రాం గణమంతా ఎరుపుమయం అయ్యేలా వరంగల్ జిల్లా కమిటీ దగ్గరుండి పర్యవేక్షించింది. పార్టీ వరంగల్ జిల్లా కమిటీ కార్యదర్శి చింతమల్ల రంగయ్య ఆధ్వర్యంలో జిల్లా కమిటీ నాయకులు సంబంధిత పనులను గురువారం దగ్గరుండి పరిశీలించి పలు సూచనలు చేశారు. సుమారుగా 25 వేల పైచిలుకు జన సమీకరణకు అనుకూలంగా సభ ప్రాంగాణా నికి ఎదురుగా ఇరువైపులా రెడ్ కార్పెట్లు పరుస్తూ, సభకు వచ్చే ప్రజలు కూర్చునే విధంగా కుర్చీలను ఏర్పాటు చేశారు. డిజె సౌండ్ బాక్సులు, లైటింగ్‌లతో పాటు సభకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పా ట్లను చేశారు. నేడు 11 గంటలకు సభ ప్రారంభం అతుంది. కాగా ఆజంజాహిగ్రౌండ్ లో జనచైతన్య యాత్రకు వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి నాలుగు వైపుల నుండి కమ్యూనిస్టులు ఎర్రని చీరలు, ఎర్రని అంగీలతో రెడ్ కవాతు నిర్వహిస్తూ భారీ ర్యాలీగా జన చైతన్య యాత్రకు తరలివచ్చేవిధంగా పార్టీ నాయకులు చర్యలు తీసుకుం టున్నారు. నగరం నలువైపులలో ప్రధాన కూడళ్లలో సభకు సంబంధించిన స్వాగత తోరణాలు పెద్ద పెద్ద ఫ్లెక్సీల ఏర్పాటు చేశారు. సభ ఏర్పాట్లను సమీక్షించిన వారిలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు బాబు, ముక్కెర రామస్వామి, భూక్య సమ్మయ్య ఈసంపల్లి బాబు జిల్లా కమిటీ సభ్యులు హనుమకొండ శ్రీధర్లు పాల్గొన్నారు.

- ప్రారంభ సభ ఏర్పాట్లను సమీక్షించిన వరంగల్ జిల్లా కమిటీ







# బీజేపీ మతోన్మాదానికి వ్యతిరేకంగా...

- మత సామరస్యం, ప్రజాస్వామ్యం పరిరక్షణకు జనచైతన్య యాత్ర
- నేటి బహిరంగసభను విజయవంతం చేయాలి : సీహెచ్ రంగయ్య



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

బీజేపీ మతోన్మాద, కార్పొరేటీకరణ విధానాలను వ్యతిరేకిస్తూ మతసామరస్యం, ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం పోరాడడంలో భాగంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ జన చైతన్య యాత్రను చేస్తున్నట్లు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు, వరంగల్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య తెలిపారు. గురువారం 'నవతెలంగాణ'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో జన చైతన్య యాత్ర ముఖ్య ఉద్దేశాన్ని ఆయన వివరించారు. బీజేపీ మతోన్మాదం, కార్పొరేటీకరణ విధానాలతో దేశంలో కేంద్ర ప్రభుత్వం అలజడి సృష్టిస్తుందన్నారు. బీజేపీ అవలంభిస్తున్న ఈ విధానాలను వ్యతిరేకిస్తూ, మత సామరస్యం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఈ యాత్రను చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మూడు యాత్రలు నిర్వహిస్తుండగా, తొలుత మొదటి యాత్ర ఈనెల 17న వరంగల్ జిల్లా నుండి ప్రారంభమవుతుం దన్నారు. ఈ యాత్ర సందర్భంగా శుక్రవారం ఉదయం 10గంటలకు వరంగల్ జిల్లా కేంద్రంలోని ఆజాంజాహి మిల్లు మైదానంలో జరుగనున్న బహిరంగసభను విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. ఈ యాత్రను సీపీఐ(ఎం) ఆలిండియా ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రారంభిస్తారని, ఈ సందర్భంగా జరుగనున్న బహిరంగసభసలో ఆయన ప్రసంగించనున్నట్లు చెప్పారు. ఈనెల 17వ తేదీ నుండి 29వ తేదీ వరకు యాత్ర నిర్వహిస్తున్నట్లు చెప్పారు. హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల నుండి ప్రయాణించి ఈనెల 29వ తేదీన హైద్రాబాద్‌కు చేరుకుంటుందని అన్నారు. ఈ సందర్భంగా హైద్రాబాద్‌లోని ఇందిరాపార్క్‌లో ముగింపు బహిరంగసభ జరుగనుందన్నారు. ఈ యాత్రకు రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు పోతినేని సుదర్శన్‌రావు నేతృత్వం వహిస్తారన్నారు.

### నివేశన స్థలాలకు పట్టాలివ్వాలి

గత 20 ఏండ్లుగా 17 కేంద్రాల్లో పేదలు గుడిసెల్లో నివసిస్తున్నారన్నారు. సుందరయ్యనగర్, పోతననగర్, రఘునాథ్‌నగర్, ఒఎస్ నగర్, ఎన్‌పిఆర్ నగర్, జ్యోతిబసు నగర్, నానిమియా తోట, డికె నగర్, ఎంహెచ్‌నగర్, నర్సంపేట పట్టణం తదితర ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో పేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారన్నారు. వీరందరికీ ఇంటి నెంబర్లు వచ్చాయని, ఇంటిపన్ను, నీటిపన్ను చెల్లిస్తున్నందునా వీరందరికీ పట్టాలివ్వాలన్నారు. సుమారు 5 వేల మంది పేదలు గత 20 ఏండ్లుగా ఈ ప్రాంతాల్లో నివసిస్తున్నారన్నారు.

### తీవ్రమైన భూ పోరాటం

వరంగల్ నగరంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో 2022 మేలో జరిగిన భూ పోరాటం పతాకస్థాయిలో జరిగింది. ఈ పోరాటం నేపథ్యంలో 6 కేంద్రాల్లో 10 వేల గుడిసెలు వేసినట్లు చెప్పారు. ఈ పేదలందరికీ పట్టాలివ్వాలన్నారు. గత ఏడాదిగా గుడిసెల్లోనే పేదలు నివాసముంటున్నారన్నారు. జక్కలొద్ది, తిమ్మాపూర్ శివారులోని బెస్తంచెరువు, ఎంహెచ్‌నగర్, కొత్తపేట, దేశాయిపేట శివారు, శివనగర్‌లో జరిగిన భూపోరాటంలో పెద్ద సంఖ్యలో పేదలు పాల్గొన్నారన్నారు. నిర్బంధాలు వచ్చిన ఎదుర్కొని అక్కడే నివాసముంటున్నారన్నారు.

### ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలివ్వాలి

ఇప్పటికే గుడిసెలు వేసుకున్న పేదలకు జీవో 58 ప్రకారం వెంటనే పట్టాలివ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి అర్హులకు రూ.3 లక్షలు ఇస్తామని ప్రకటించిందని, దీన్ని మేం స్వాగతిస్తున్నామన్నారు. ఇంటి నిర్మాణానికి అర్హులకు రూ.3 లక్షల బదులు రూ.5 లక్షలివ్వాలన్నారు.

### బహిరంగసభను విజయవంతం చేయాలి

వరంగల్ ఆజాంజాహి మిల్లు మైదానంలో శుక్రవారం జరుగనున్న భారీ బహిరంగసభను విజయవంతం చేయాలని రంగయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సభలో సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య, చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, పాలడుగు భాస్కర్, మల్లు లక్ష్మి తదితరులు పాల్గొంటారన్నారు.

# బీజేపీ పాలనలో మతసామరస్యానికి తూట్లు

- ప్రజాస్వామ్య పరిరక్షణకే జనచైతన్య యాత్ర : బొట్ల చక్రపాణి



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

బిజెపి పాలనలో మతసామరస్యానికి తూట్లు పొడిచారని, మత సామరస్యం, ప్రజాస్వామ్య పరిరక్షణకే సీపీఐ(ఎం) ఆలిండియా కమిటీ పిలుపు మేరకు రాష్ట్రంలో జన చైతన్య యాత్రను నిర్వహిస్తుందని పార్టీ హన్మకొండ జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి తెలిపారు. గురువారం 'నవతెలంగాణ'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో జన చైతన్య యాత్ర ఉద్దేశం, యాత్ర జరిగే తీరును వివరించారు. ఒకే మతమంటూ హిందూయేతర మతాలపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దాడులు సాగిస్తుందన్నారు. దళిత, గిరిజన, మహిళా, మైనార్టీ, బిసిలపై నిరంతరం దాడులు జరుగుతున్నాయన్నారు. రాజ్యాంగ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తుందన్నారు. గవర్నర్ల వ్యవస్థను ఆర్‌ఎస్ఎస్ నాయకులతో నింపి రాష్ట్రాల హక్కులను కాలరాస్తుందన్నారు. బీజెపియేతర ప్రభుత్వాల పట్ల నిరంకుశ వైఖరిని కొనసాగిస్తున్నారన్నారు. బిజెపి, ఆర్‌ఎస్ఎస్ రాష్ట్రంలో మతాల చిచ్చు పెట్టి గద్దెనెక్కాలనే రాజకీయ వికృత క్రీడ ఆడుతున్నాయన్నారు. మతసామరస్యాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికే జనచైతన్య యాత్రను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జనచైతన్య యాత్ర సందర్భంగా శుక్రవారం ఉదయం 8.00 గంటలకు కాజీపేట రైల్వే జంక్షన్ నుండి బైక్ ర్యాలీ బయలు దేరి 'కుడా' గ్రౌండ్‌కు చేరుకుంటుందని, అక్కడ ఉదయం 9.00 గంటలకు జరిగే బహింరగసభలో సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పాల్గొని ప్రసంగించనున్నట్లు తెలిపారు. ఈ సభలో సిపిఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య, చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, పాలడుగు భాస్కర్, మల్లు లక్ష్మీ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. బహిరంగసభ ముగిశాక బైక్‌ర్యాలీ నేరుగా వరంగల్ ఆజాంజాహి మిల్లు మైదానానికి చేరుకుంటుంద న్నారు. 'కుడా' మైదానంలో జరిగిన బహిరంగసభను విజయవంతం చేయాలని కోరారు.

### విభజన చట్టానికి తూట్లు

విభజన చట్టంలో రాష్ట్రానికి ఇచ్చిన హామిలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నెరవేర్చడం లేదు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ విషయం చట్టంలో లేదని స్వయంగా కేంద్ర మంత్రి బుకాయించడం దారుణమన్నారు. గుజరాత్ రాష్ట్రంలో కోచ్ ఫ్యాక్టరీని మంజూరు చేసిన మోదీ, కాజీపేటకు మంజూరు చేయలేదన్నారు. ఇదిలావుంటే ప్రధాని మోదీ ప్రైవేటీకరణ విధానాలతో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. కాజీపేటలోని లోకోలను విజయవాడ, బల్లార్షలకు తరలిస్తున్నారని, ఇది ఆపకపోతే భవిష్యత్తులో కాజీపేట జంక్షన్ ఉనికి ప్రమాదంలో పడుతుందన్నారు.

### పేదలకు పట్టాలివ్వాలి

గత ఏడాది మేలో హన్మకొండ జిల్లాలో పెద్ద ఎత్తున భూపోరాటం చేశామని, 8 కేంద్రాల్లో భూపోరాటంలో భాగంగా 8-10 వేల గుడిసెలు వేయడం జరిగిందన్నారు. కాజీపేట మండలంలోని కోటచెరువు, బంధం చెరువు, హన్మకొండలోని గోపాలపురం చెరువు, హసన్‌పర్తి మండలంలోని చేపల కేంద్రం, ఎర్రచెరువు, పెగడపల్లి చెరువు, ఎల్కతుర్తి మండలం మావు చెరువు, ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామాల్లో పెద్ద ఎత్తున పేదలు భూపోరాటంలో పాల్గొన్నారన్నారు. వేలేరు మండలం ఇచ్చులపల్లిలో సాగుభూమి కోసం పోరాటం జరిగిందన్నారు. వీరందరికీ వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పట్టాలివ్వాలన్నారు. కాజీపేట మండలం మెట్టుగుట్ట దేవస్థానం భూముల్లో 15 ఏండ్ల క్రితం సీపీఐ(ఎం) నేతృత్వంలో జరిగిన భూ పోరాటంలో 400 కుటుంబాలు గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నాయన్నారు. 2022 జనవరిలో ఇక్కడి ఇండ్లను ప్రభుత్వం కూల్చివేసే ప్రయత్నం చేసినా, పార్టీ కార్యకర్తలు, ప్రజలు తీవ్రంగా ప్రతిఘటించి ఇండ్లను కాపాడుకున్నారన్నారు. వీరందరికి దేవస్థానం భూములను కొని పట్టాలు పంపిణీ చేయాలన్నారు. 2022 మేలో జరిగిన భూ పోరాటంలో పెద్ద ఎత్తున పేదవర్గాలు పాల్గొన్నాయన్నారు. పోలీసుల నిర్బంధాన్ని, కేసులను సైతం ఎదుర్కొని ఆయా ప్రాంతాల్లోనే నివాసముంటున్నారన్నారు.



## జనంలో చైతన్యం రగిలించడమే లక్ష్యం

- నేడు మహబూబాబాద్ తహసిల్దార్ కార్యాలయ సెంటర్‌లో జన చైతన్య యాత్ర బహిరంగ సభ
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాక

నవతెలంగాణ మహబూబాబాద్

దేశంలో సంక్షేమం, మతసామరస్యం ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం పరిరక్షించడమే లక్ష్యంగా సీపీఐ(ఎం) చేపట్టిన భారీ ప్రజా జన చైతన్య యాత్ర విజయవంతానికి మానుకోటలో భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. బీజేపీ మతోన్మాద కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ దేశ ప్రజలను చైతన్యం చేయడమే లక్ష్యంగా రాష్ట్రంలో బీజేపీని కట్టడి చేసి ఒంటరి చేయడమే ధ్యేయంగా భారీ ప్రణాళిక సీపీఐ(ఎం) రూపొందించింది. మార్చి 17 నుంచి 29 వరకు యాత్రలు తెలంగాణ వ్యాప్తంగా చేపట్టనున్నారు. నేడు వరంగల్ నుండి యాత్ర బయలుదేరనుంది. అదే రోజు సాయత్రం 5 గంటలకు మానుకోటకు యాత్ర చేరుకుంటుంది. అనంతరం ములుగు భూపాలపల్లి, కొత్తగూడెం భద్రాచలం ఖమ్మం సూర్యాపేట నల్గొండ మీదుగా హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ యాత్ర నేడు మానుకోటకు చేరుకుంటున్న సందర్భంగా పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. నెల రోజులుగా సభలు, సమావేశాలు, గ్రూప్ మీటింగులు ప్రజాసంఘాల మీటింగులు నిర్వహంచడమే కాకుండా అనుబంధ సంఘాల కార్యకర్తలు జిల్లా వ్యాప్తంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే యాత్ర కొనసాగే రూట్లో భారీగా తోరణాలు ఫ్లెక్సీలు ఎర్రజెండాలు కట్టారు. బహిరంగ సభ స్థలాన్ని జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, నాయకులు సుర్ణపు సోమయ్య గునిగంటి రాజన్న ఆధ్వర్యంలో పార్టీ బృందం పరిశీలించింది. యాత్రలో రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య పాల్గొంటారు. మహబూబాబాద్ జిల్లాలో ఏర్పాట్లను జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పర్యవేక్షిస్తున్నారు. బహిరంగ సభకు సీపీఐ(ఎం)తోపాటు సీఐటీయూ అనుబంధ కార్మిక సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘం, కేవీపీఎస్, గిరిజన సంఘం ఉపాధ్యాయ ఉద్యోగ కార్మిక సంఘాలు వివిధ వర్గాల కార్మికులు, ప్రజాతంత్రవాదులు, విద్యావంతులు, మేధావులు కూడా భారీ సంఖ్యలో హాజరుకానున్నారు.



## ఆడబిడ్డలకు వరం కళ్యాణలక్ష్మీ

- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-రేగొండ

కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఆడబిడ్డలకు గొప్ప వరమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ వెంకటరమణరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని 83 మంది కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.83 లక్షల పైచిలుకు చెక్కులను, ముఖ్యమంత్రి సహాయనిధి కింద 9మందికి గాను రూ.4 లక్షల 45వేల విలువైన చెక్కులను అందించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల వారికి అండగా నిలుస్తోందన్నారు. మహిళలు, రైతులు, పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. అనంతరం మండల కేంద్రంలోని గౌడ కులస్తుల ఆధ్వర్యంలో గౌడ సంఘం క్యాలెండర్ 2023 ను ఆవిష్కరించారు. గీత కార్మికులకు గీత పన్ను రద్దు చేసి వారి అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. తక్కువ వయసులోనే గీత సోదరులకు ప్రభుత్వం పెన్షన సౌకర్యాన్ని కల్పించిందని అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ హాలుకు స్థలం కేటాయించి, కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు అందించేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ షర్ఫుద్దీన్, ఎంపీడీవో సురేందర్, ఎంపీపీ లక్ష్మీ రవి జడ్పిటిసి విజయ, జిల్లా రైతు బంధు కోఆర్డినేటర్ మహేందర్, పిఎసిఎస్ చైర్మన్ విజన్ రావు, వైస్ చైర్మన్ పాపిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ సంతోష్, స్థానిక సర్పంచ్ నిషిద్ధర్, రెడ్డి, ఎంపీటీసీ సుమలత బిక్షపతి , బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్, నాయకులు ఉమేష్ గౌడ్, కొలపాక బిక్షపతి, రజినీకాంత్, సర్పంచులు రంజిత్, శ్రీనివాస్, సుమలత భాస్కర్, రజిత రాజు, సర్పంచులు, ఎంపీటీసీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి జలాలు దేవాదుల ద్వారా సాగు నీరు అందించాలి

- ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క సమీక్ష



నవతెలంగాణ - ములుగు

గోదావరి జలాలు దేవాదుల ద్వారా నియోజక వర్గంలోని అన్ని మండలాలకు సాగునీరు అందించాలని ఇరిగేషన్ అధికారులను ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క ఆదేశించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నీటి పారుదల శాఖ అధికారులతో గురువారం సమీక్ష నిర్వహించి సీతక్క మాట్లాడారు. తలాపునే గోదావరి ఉన్న ఇక్కడి నుండి గోదావరి జలాలు పక్క నియోజక వర్గాలకు తరలించుకు పోతున్నా... స్థానికంగా చుక్క నీరు రాకపోవడం వల్ల రైతులకు సాగు నీరు రాక పంటలు దెబ్బతిన్నాయన్నారు. ఎస్ఆర్ఎస్పి కాలువలు ఆధునీకరించి వెంకటాపూర్ మండలం లోని రామప్ప నుండి కేశవ పూర్ వరకు కెనాయిల్ ఆధునీకరించాలన్నారు. ములుగు మండలం లోని దేవాగిరి పట్నం పత్తిపెల్లి, పోట్లపూర్, సర్వపూర్ కాశిందేవిపేట, అంకన్న గూడెం, రాయిని గూడెం గ్రామాల రైతులకు సాగు నీరు అందించాలన్నారు. కొడిషల కుంటకు మంజూరైన దేవాదుల పైపులైన్ పూర్తి చేసి రైతులకు సాగు నీరు అందించాలన్నారు. రామప్ప నుండి లక్న వరం, రామప్ప నుండి కోడిషల కుంట వరకు మంజూరైన దేవాదుల పైపు లైన్ వరకు భూ సేకరణ పూర్తి చేయాలని అన్నారు. కెనాల్ ఆధునీకరణకుప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి అందించాలని అధికారులకు సూచించారు.

## ఎస్‌ఎపిపై అవగాహన కార్యక్రమం



నవతెలంగాణ- కోల్‌బెల్ట్

హాస్పిటల్ మేనేజ్మెంట్ సిస్టం, ఈఆర్‌పి- ఎస్‌ఏపి అనే కార్యక్రమంపై కార్పొరేట్ అధికారులు హరిశంకర్ డీజీఎం (ఐటి), నాగ దీప డిప్యూటీ మేనేజర్(ఐటి) గురువారం భూపాలపల్లి ఏరియా ఏరియాలోని ఆయా గనుల సంక్షేమ అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జీఎం కార్యాలయం సమావేశం మందిరంలో జరిగిన అవగాహన కార్యక్రమానికి ఏరియా రక్షణాధికారి జి ఎల్ ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కార్పొరేట్ అధికారులు మాట్లాడుతూ ఈ ఆర్ పి -ఎస్ ఏ పి లో ఉద్యోగులకు సంబంధించిన వివరాలు పొందుపరచునప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎంవో డాక్టర్ పద్మజ, ఐటీ మేనేజర్ రజనీకుమారి, వివిధ గనుల సేఫ్టీ, సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## అనాధ వృద్ధాశ్రమానికి రూ.11,000 విరాళం



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల కేంద్రంలో రైజింగ్ స్టార్ ప్రైవేట్ స్కూల్ విద్యార్థులు రూ.11,000 సేకరించి గురువారం మంచిర్యాల జిల్లా నస్పూర్ సాయినాథ్ వృద్ధ ఆశ్రమ వెల్ఫేర్ సొసైటీక విరాళంగా పాఠశాల కరెస్పాండెంట్ మంజుల రెడ్డి ఆధ్వర్యంలో అందజే శారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ మాట్లాడుతూ చిన్న వయసులోనే సేవాగుణం కనబర్చిన విద్యార్థులను అభినందించారు. భవిష్యత్‌లో ఇలాంటి కార్యక్రమాలు మరన్ని చేపట్టాలని కోరారు.




అనుదినం జనస్వరం

# నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



2 జయశంకర్-భూపాలపల్లి, ములుగు

శుక్రవారం 17 మార్చి 2023


## 20న తై బజార్-అంగడి బహిరంగ వేలం

నవతెలంగాణ-మహాదేవపూర్

గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో తేదీ:20. సోమవారం తై బజార్-అంగడ 2023-2024 వార్షిక సంవత్సరానికి గాను బహిరంగ వేలం నిర్వహించ నున్నట్టు సర్పంచ్ శ్రీపతిబాపు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేలంలో పాల్గొనాలనుకునే ఆసక్తిగల వారు గ్రామ పంచాయతీ కార్యాలయంలో రూ.20వేలు డిపాజిట్‌గా చెల్లించిన రసీదుతో మార్చి 19 సాయంత్రం 4గంటల వరకు పేర్లు నమోదు చేసుకోవచ్చని అన్నారు. డిపాజిట్ చెల్లించిన వారు మాత్రమే బహిరంగ వేలంలో పాల్గొనేందుకు అర్హులని అన్నారు.

# కంటి వెలుగు దేశానికి ఆదర్శం : ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-చిట్యాల

ఏ రాష్ట్రంలో లేనివిధంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయడం దేశానికి ఆదర్శమని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని జడలు పేట గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అంధత్వ రహిత



తెలంగాణే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. దీనిని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు అవగాహన కల్పించేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయా లన్నారు. ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేసు కునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ పథకాన్ని దేశమంతా అమలు చేయడం కోసం బీజేపీ ఇతర రాష్ట్రాలలో పథకాన్ని ప్రవేశపెట్టే యోచనలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పీడీవో రామయ్య, ఎంపీపీ దావు వినోదావీరరెడ్డి జెడ్పిటిసి సాగర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆరెపల్లి మల్లయ్య, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కామెడీ రత్నాకర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గణపతి, బాసింపల్లె సర్పంచ్ దామెరబోయిన నారాయణరావు, వైద్యులు మహేశ్వరి, నాయకులు పిట్ట సురేష్ ఉప సర్పంచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




### టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్నపత్రాల లీకేజీ కారకులను

## కఠినంగా శిక్షించాలి : డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ - ములుగు

రాష్ట్రంలో పరిపాలనలో భాగంగా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య అను సంధానంగా ఉండే ప్రభుత్వ ఉద్యోగుల నియామక సంస్థ అయిన టీఎస్ పీఎస్సి ఉద్యోగాల భర్తీకి తయారుచేసిన వివిధ గ్రూపుల శాఖలకు సంబం ధించిన ప్రశ్నాపత్రాలను లీక్ చేసిన రేణుక ప్రవీణ్‌లను కఠినంగా శిక్షించాలని డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, జన విజ్ఞాన వేదిక ములుగు జిల్లా కమిటీల ఆధ్వర్యంలో గురువారం ములుగు కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డీవైఎఫ్ఐ, జేవీవీ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు రత్నం ప్రవీణ్, కలవల రవీందర్, టీఎల్ రవి మాట్లాడుతూ నిరుద్యోగులు ఉద్యోగాల కోసం పట్టణ కేంద్రాలకు వెళ్లి లక్షల రూపాయలు కోచింగ్ సెంటర్లో దారపోసి ప్రిపరేషన్ అవుతున్నారన్నారు. ప్రభుత్వం నోటిఫికేషన్ వేసి పరీక్షలు నిర్వహిస్తే టీఎస్ పీఎస్సీ అధికారుల బాధ్యతారాహిత్యం వల్ల అనేక సందర్భాలలో పేపర్ లీకేజీలు కావడం నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. గతంలో గ్రూప్-2లో ఇలానే జరిగిందన్నారు. ఇప్పుడు గ్రూప్ 1, టౌన్ ప్లానింగ్, ఏఈ పరీక్షలు ప్రభుత్వం నిర్వహించిందనీ, కానీ, పేపర్లు లీక్ చేసి నిరుద్యోగులకు తీరని అన్యాయం చేశారన్నారు. టీఎస్ పిఎస్సి పేపర్ లీకేజీలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలనీ, నిర్లక్ష్యంగా వ్యవరించిన చైర్మెన్ జనార్దన్ రెడ్డిని తొలగించాలన్నారు. క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే భవిష్యత్తులో నిరు ద్యోగులందరిని ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం బోర్డులో వారి వెనక ఉన్న వారిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయఏవో విజయభాస్కర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్, జెవివి జిల్లా కార్యదర్శి కలవల రవిందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి, నాయకులు సునీల్ శంకర్, రవితేజ, బాలేశ్వర్, సుమంత్, శివ కేశవ్, స్వామి, రాజ్ కుమార్, సాయి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సామాజిక రచయితల సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ సామాజిక రచయితల సంఘం జిల్లా కమిటీని గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ సామాజిక రచయితల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా చిట్యాల మండల కేంద్రానికి చెందిన మాసు రమేష్,ప్రధాన కార్యదర్శిగా రేగొండ మండలం రేపాక గ్రామానికి చెందిన వెంగల రణధీర్,ఉపాధ్యక్షుడిగా చిట్యాల మండలం జడల్‌పేట గ్రామానికి చెందిన పుట్టకొక్కుల రవీందర్‌ను ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర సహ అధ్యక్షుడు కామిడీ సతీష్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు నోముల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు వారికి నియామక ఉత్త ర్వులను అందించారు. అనంతరం సతీష్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ సమాజానికి దిక్సూచి రచయితలేనని,ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్ళను కదిలిస్తుందని,రచయితలు సమాజ వికాసానికి కషి చేస్తూ సామాజిక అంశాలపై దష్టిని కేంద్రీకరించి తమ రచనలు చేయాలని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో వివిధ పత్రికలలో తమదైన శైలిలో వ్యాసాలు,కవితలు రాస్తున్న రమేష్,రణధీర్,రవీందర్ లను నియమించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ నాయకులు మాట్లాడుతూ గొప్ప అవకాశాన్ని కల్పించినందుకు రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

## వరంగల్‌లో రిటైల్ ఎక్స్‌పీరియన్స్ స్టోర్‌ను ప్రారంభించిన అల్టిగ్రీన్...

నవతెలంగాణ-హైదరాబాద్

భారతదేశంలో సుప్రసిద్ధ వాణిజ్య విద్యుత్ వాహన తయారీదారు అల్టిగ్రీన్ నేడు తమ బ్రాండ్ నూతన రిటైల్ ఎక్స్‌పీరియన్స్ కేంద్రాన్ని తెలంగాణాలోని వరంగల్‌లో ప్రారంభించింది. ఇది భారతదేశంలో కంపెనీకి 24వ డీలర్‌షిప్. గతంలో ముంబై, చెన్నై, హైదరాబాద్, ఢిల్లీ మరియు బెంగళూరు లాంటి ప్రధానమైన మెట్రో నగరాలలో తమ డీలర్‌షిప్‌లను విజయవంతంగా ప్రారంభించింది. ఇతర నగరాలలో అల్టిగ్రీన్ ఎక్స్‌పీరియన్స్ కేంద్రాల్లాగానే, వరంగల్‌లోని ఈ నూతన డీలర్‌షిప్ ఈవీ ప్రియులకు అల్టిగ్రీన్ యొక్క విస్తృతశ్రేణి విద్యుత్ కార్గో వాహనాలను పొందే అవకాశం అందిస్తుంది. హైదరాబాద్‌లో తమ బంధాన్ని మరింతగా విస్తరిస్తూ, అల్టిగ్రీన్ ఇప్పుడు తెలంగాణాలో ఆటోమోటివ్ వరంగా అత్యున్నత సంస్థ రామ్ ఎలక్ట్రిక్‌తో భాగస్వామ్యం విస్తరించింది. అల్టిగ్రీన్ రిటైల్ ఎక్స్‌పీరియన్స్ కేంద్రంను దాస్యం వినయ్ భాస్కర్ గారు (ప్రభుత్వ చీఫ్ విప్, ఎంఎల్ఏ, వరంగల్ వెస్ట్) ప్రారంభించారు. ఈ డీలర్‌షిప్ ప్రారంభంతో వినియోగదారులకు మెరుగైన, గతంలో ఎన్నడూ చూడని అనుభవాలను ప్రపంచశ్రేణి,ఆధునిక మౌలిక సదుపాయాలతో అల్టిగ్రీన్ అందించనుంది.

## విద్యార్థులు ప్రణాళికతో చదవాలి : ఎంపీపీ

నవతెలంగాణ-మల్హర్‌రావు



పదోవతరగతి విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా ప్రణాళికతో చదివి వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు. జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలంటే పదోవతరగతి తొలి మెట్టు లాంటిదన్నారు. విద్యార్థులు మానసిక ఒత్తిడి లేకుండా కష్టపడి చదివి మంచి ఫలితాలను సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలన్నారు. పదోవతరగతిలో పదికి పది జీపీఏ సాధించేలా ప్రతి విద్యార్థి సిద్ధం కావాలని అన్నారు. ఈ విద్యాసంవత్సరం జిల్లాలోనే కాకుండా రాష్టంలో ప్రథమ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, తిరుపతిరావు పాల్గొన్నారు.

## వాడివేడిగా మండల సర్వసభ్య సమావేశం

- ధాన్యం కొనుగోలు పై సాగిన చర్చ
- అభివృద్ధికి సహకరించాలి: ఎంపీపీ

నవతెలంగాణ- కాటారం

ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రామీణ ప్రాం తాల ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు, ప్రభు త్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, మొదలగు అం శాలపై నిర్వహించే మండల సర్వసభ సమావేశం వాడివేడిగా సాగింది. గురువారం మండల కేంద్రం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య అధ్యక్షతన మండల సర్వసభ సమావేశం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి సంజీవరావు, ఎంపీడీవో శంకర్ నాయక్, పలు శాఖల అధికారులు పాల్గొన్న సభలో ప్రజా సమస్యలపై ప్రజా ప్రతినిధులు ప్రశ్నలు లేవనెత్తగా సంబంధిత అధి కారులు సమాధానం ఇచ్చారు. ధాన్యం కొనుగోలు భారీ ఆక్రమణలు జరిగాయని గౌరవ సభ్యులు సభ దష్టికి తీసుకువచ్చారు. ఎంపీపీ సమ్మయ్య స్పందిస్తూ మల్లారం, విలాసాగర్, లక్ష్మీ పూర్ గ్రామాలలోని రైతు లు ధాన్యం అమ్ముకొని సుమారు మూడు నెలల కావ స్తున్నా రైతుల ఖాతాలో అధికారులు డబ్బులు జమ చె య్యకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సెంటర్ నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని అ న్నారు. ఎంపీటీసీ జాడి మహేశ్వరి మాట్లాడుతూ గత సమావేశాలలో అధికారుల దష్టికి తీసుకువచ్చిన మిషన్ భగీరథ సమస్యలను నేటికీ పరిష్కరించక పోవడంపై అసహనం వ్యక్తం చేశారు. అధికారులు




సమావేశంలో సమాధానాలు మాత్రమే చెబుతున్నారని సమస్యలను మాత్ర పరిష్కారాన్ని చూపడం లేదని అన్నారు. మిషన్ భగీరథ తాగునీటి సరఫరా సక్ర మంగా కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారని గౌరవ సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఎంపీపీ సమ్మయ్య స్పందిస్తూ తాగునీటి సర ఫరాలో ఇబ్బందులు ఏర్పడకుండా వెంటనే పరిష్కరిం చాలని అధికారులకు సూచించారు. వేసవిలో నీటి సమస్య ఏర్పడకుండా చూడాలన్నారు. కాటారం మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టి సమావేశానికి హాజరైన చైర్మన్ పెండ్యాల మమతను గౌరవ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాటారం తాసిల్దార్ జివాకర్ రెడ్డి, ఎంపీ ఓ ఉపేంద్రయ్య, ఎంపీటీసీలు తోట జనార్దన్, బాసాని రవి, జాడి మహేశ్వరి రమేష్, రవీందర్ రావు, బోడ మమత నరేష్, విజయ రెడ్డి, సర్పంచులు దేవేందర్ రెడ్డి, జంగిలి నరేష్, కోడి రవికుమార్, రఘురాం నాయక్, అంగజాల అశోక్, ఆకుల చంద్రశేఖర్, కంకణాల లత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే సీతక్క పరామర్శ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన పైడాకుల మహేష్ స్రవంతిల కుమా రుడు బుధవారం ఈతకు వెళ్లి మృతిచెందగా గురువారం ఎమ్మెల్యే సీతక్క మృతుని కుటుం బాన్ని పరామర్శించి ఓదార్చారు. మహేష్ స్రవంతిలకు ఏ లోటులేకుండా కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి పైడా కుల అశోక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్రమౌళి, బండి శ్రీనివాస్, సర్పంచ్ ఎండీ అహ్మద్ పాషా, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఖభీర్, నల్లెల భరత్ కుమార్,మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండీ అజ్జు మేడం రమణ కర్, తదితరులు ఉన్నారు.



## మృతుడి కుటుంబానికి సబ్‌రిజిస్ట్రార్ పరామర్శ

నవతెలంగాణ - ములుగు

వెంకటాపూర్ మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మిడిదొడ్డి రాకేష్ ఇటీవలే అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్‌రిజిస్ట్రార్ తస్లీమా గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో 50 కేజీల బియ్యం అందించి సహృ దయాన్ని చాటుకున్నారు. తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ భారత్ మిషన్ విధుల పట్ల శిక్షణా కార్యక్రమం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో గురువారం గ్రామ స్థాయిలో స్వచ్ఛ భారత్ మిషన్ విధులు-రెండవ దశ అమలుపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం గురువారం సర్పంచ్ శ్రీపతిబాపు అధ్యక్షతన ప్రారంభమైంది. మహాదేవపూర్, పలిమెల రెండు మండలాల స్థాయిలో జరిగిన మొదటి రోజు శిక్షణా తరగతులకు స్వచ్ఛ భారత్ మిషన్ జిల్లా కో ఆర్డినేటర్ మంద వెంక టేష్ హాజరయ్యారు. గ్రామస్థాయిలో పారిశు ధ్యంపై చేయాల్సిన వివిధ కార్యక్రమాలు, ఓడిఎఫ్ ప్లస్ గ్రామాల గురించి వివరించారు. సుస్థిరమైన పారిశుధ్యం నిర్వహణ పద్ధతులు, వ్యర్థాల నుండి తడి చెత్త-పొడి చెత్త వేరు చేయుట, హానికరమైన వ్యర్థాలను నిర్వీర్యం చేయుట, తడి చెత్త నుండి సేంద్రియ ఎరువుల తయారీ, తదితర నిర్వహణ పట్ల మెలకువలు వివరించారు. ఇంకుడు గుంతల నిర్మాణం, గ్రామ పారిశుధ్యం ప్రణాళిక గురించి సాంకేతిక అధికారి నాగేందర్‌రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు బి రాణిబాయి, బుచ్చక్క, జెడ్పీటీసీ గుడాల అరుణ, ఎంపీఓ ప్రసాద్, వైస్ ఎంపీపీ బండం పుష్పలత, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యద ర్శులు, ఈజీఎస్ అధికారులు, ఎఫ్ఏలు, వీఓలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హెూంగార్డు కుటుంబానికి జిల్లా ఎస్పీ ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మతి చెందిన అమలి విశ్వనాథం కుటుంబానికి గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ సురేందర్ రెడ్డి రూ.50వేల ఆర్థిక సాయంను చెక్కు రూపంలో జిల్లా పోలిస్ కార్యాల యంలో హెూంగార్డు సతీమణి రజితకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి హెూంగార్డు కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. దివంగత హెూంగార్డు కుటుంబానికి పోలిస్‌శాఖ అండగా ఉంటుందని పేర్కొ న్నారు. అలాగే శాఖ పరంగా రావలసిన ప్రయోజన ప్రయోజనాలన్నీ తరగ తిలో వచ్చేలా చూస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ సురేందర్ రెడ్డి, సీసీ ఫసియొద్దిన్ పాల్గొన్నారు.



## ఆధార్ అప్డేట్ కేంద్రాన్ని వినియోగించుకోవాలి

నవతెలంగాణ-వెంకటాపురం

ఆధార్ అప్డేట్ కేంద్రాన్ని గ్రామస్తులు అందరూ వినియోగించుకోవాలని తహసీల్దార్ నాగరాజు సూచించారు. గురువారం మండల పరిధిలోని రచపల్లి పంచాయితీ భవనంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక ఆధార్ అప్డేట్ కేంద్రాన్ని ఆధార్ ఈఎండీ దేవేందర్, డీఎం విజయ్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆధార్ అప్డేట్ అందరి బాధ్యతగా భావించాలని అన్నారు. ఆధార్ కేంద్రంలో ఇప్పటివరకు ఈ పంచాయతీలో 355 ఆధార్ కార్డులు అప్డేట్ చెందినట్లు కేంద్ర నిర్వాహకులు ఏడుకొండలు అధికారకి వివరించారు.



## అంగన్‌వాడీ కేంద్రం, నర్సరీని డీఆర్డిఓ పీడీ పరిశీలన

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బసవరాజుపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని, నర్సరీని డీఆర్‌డీఓ పీడీ పురుషోత్తం గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. అంగ న్వాడీ కేంద్రానికి చేరుకొని గర్భిణీలకు, బాలింతలకు పోషక పదార్థాలు అందు తున్నాయా అని ఆరా తీశారు. అనంతరం నర్సరీ పరిశీలించి వంద శాతం మొక్కలు బతికేవిధంగా చూడాలన్నారు.



## వన నర్సరీన ఎంపీడీవో సందర్శన

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల కింద బొమ్మపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన వన నర్సరీని, బృహత్ పల్లె ప్రకృతి వనం పనులను గురువారం ఎంపీడీవో రవీందర్‌నాథ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నర్సరీలో మొక్కల పెంపకం, షేడ్ నెట్ ఏర్పాటు పై సంతృప్తి వ్యక్తం చేశారు.ఎండలు తీవ్రంగా ఉన్నందున నర్సరీ మొక్కలకు వన సేవకుల ద్వారా తప్పనిసరిగా రోజుకు రెండు మార్లు నీటిని పట్టించి 100శాతం మొక్కలు బతికేటట్లు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. బృహత్ పల్లె ప్రకృతివనంలో నాటిన మొక్కలు ఏపుగా పెరగడంపై సర్పంచ్‌ను అభినందించారు. నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టి మొదటిసారి బొమ్మపూర్ వచ్చిన సంద ర్భంగా ఎంపీడీఓ రవీంద్రనాథ్‌ను స్థానిక సర్పంచ్ పద్మ రవీందర్‌రెడ్డి శాలువ కప్పి స్వాగతం పలికారు. ఎంపీఓ ప్రసాద్, ఉపాధి హామీ ఏపీవో రమేష్, పంచాయతీ కార్యదర్శి రాజు, తదితరులు ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ గ్రామానికి చెందిన ఒడేటి మల్లారెడ్డికి రూ.1,25000, బొమ్మపూర్ గ్రామానికి చెందిన వెంకటికి రూ.48000, విజయకు రూ.14000, ఎడపల్లీ గ్రామానికి చెందిన తిరుమలకు రూ.9000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మహాదేవపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యాలయం లోగురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పెండ్యాల మమత మనోహర్, పీఏసీఎస్ చైర్మెన్ సల్ల తిరుపతి రెడ్డి, వైస్‌ఎంపీపీ బండం పుష్పలత, సర్పంచ్‌లు శ్రీపతి బాపు, ఓడేటి పద్మ, పార్టీ మంథని నియోజక వర్గ మహిళ ఇన్‌చార్జి కేదారి గీత , రైతుబంధు సమితి మండల అధ్యక్షులు బండం లక్ష్మారెడ్డి, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కుంభం పద్మ జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లీ మహేష్, పార్టీ యూత్ అధ్యక్షులు అలీం ఖాన్, నియోజక వర్గ యూత్ ప్రధాన కార్యదర్శి మెరుగు శేఖర్, మండల ఉపాధ్యక్షులు రామయ్య పాల్గొన్నారు.

## ఏజెన్సీ గ్రామాల్లో గిరిజనేతరుల బతుకులు దుర్భరం

- న్యాయం చేయాలని ఎమ్మెల్యే సీతక్కకు గిరిజనేతరుల విజ్ఞప్తి

నవతెలంగాణ - ములుగు

గిరిజనుల హక్కులు, చట్టాల పేరుతో ఏడు దశా బ్దాలుగా ములుగు జిల్లా ఏజెన్సీ గ్రామాల్లో జీవనం కొనసాగిస్తున్న గిరిజనేతరులపై గిరిజనులు దౌర్జన్యా లకు పాల్పడుతున్నారని, గిరిజన గ్రామాల్లో నివసి స్తున్న గిరిజనేతర్లు ములుగు ఎమ్మెల్యే సీతక్క తమ కష్టాలను వివరించారు. గురువారం ములుగు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పస్రా, రాంపూర్, మోద్దుల గూడెం గ్రామాలకు చెందిన పలువురు గ్రామస్తులతో పాటు ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, పిఎస్ఎస్ చైర్మన్ ఎల్లారెడ్డి, ఎంపీటీసీ లకావత్ చందులాల్, ప్రముఖులు సీతక్కని కలిసి తమ బాధలను వివరించారు. ఆది వాసుల రక్షణ పేరుతో రూపొందించిన 1/70 చట్టం, పెస చట్టం వంటి చట్టాలతో ఏజెన్సీ లో నివసిస్తు గిరి జనేతరులను కొంతమంది గిరిజనులు భయభ్రాం తులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూ బదలాయింపు లేకపోవడం వల్ల షెడ్యూల్ గ్రామాల్లో గిరిజనులు అభద్రతాభావంతో జీవించాల్సిన దుస్థితి నెలకొని ఉందని వారు వాపోయారు. ఎల్ టిఆర్ కేసుల పేరుతో గిరిజనేతరులను కొంతమంది గిరిజ



నులు బ్లాక్మెయిలింగ్ రాజకీయాలకు పాల్పడుతూ డ బ్బులు వసూలు చేస్తున్నారని, ఇటువంటి దుర్మార్గమైన చర్యలను అడ్డుకోవాలని గ్రామస్తులు ఎమ్మెల్యే సితక్కను కోరారు. ఏజెన్సీలోని గిరిజన ఇతరులను మానసిక శోభకు గురి చేస్తున్న వారిని నియంత్రించా లని, ఏజెన్సీ నివసిస్తున్న గిరిజనేతరులకు రక్షణ కల్పిం చాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఎల్లారెడ్డి, మాజీ అధ్యక్షులు పాపిరెడ్డి, పలు పార్టీలకు చెందిన నాయకులు కాట్రగడ్డ సతీష్ కుమార్, అనిశెట్టి రామకృష్ణ, ఏనుగు రవీందర్ రెడ్డి, మద్దినేని తేజరాజు, ఇరుగు పైడి, అనంతరెడ్డి, సామ రమణమ్మ, బొమ్మర బోయిన వీరభిక్షం, యాస పూలమ్మ, యాస సమ్మక్క, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, బర్ల కిరణ్ రెడ్డి, కాట్రగడ్డ సుధీర్ కుమార్, తోడుసు వెంకన్న, తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## తిమ్మాపురంలో ఘనంగా గుట్టముసలమ్మ జాతర

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని తిమ్మాపురం గుట్ట ముసలమ్మ జాతరను గురువారం ఆదివాసీ సంస్కతి సాంప్రదా యల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ నెల 14 నుండి 18 వరకు జాతరను అంగరంగ వైభవంగా ని ర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మంగళ వారం మండమేలిగే పండుగ నుండి జాతరను ప్రారం భించిన ఆదివాసులు బుధవారం ఒక్క పొద్దులతో గుట్ట నుండి ముసలమ్మ దేవతను గుడికి తెచ్చే కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం ముసలమ్మ వనదేవతకు ఎదురుకోలు నిర్వహించారు ఆదివాసీ గిరిజన సంస్కతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా డోలి వాయిద్యాలు సన్నాయి మేళాలతో ఆదివాసీ యువతీ యువకుల నత్యాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఆదివాసీలు నిర్వహించుకునే చిన్న చిన్న పిల్ల జాతరాలను ప్రభు త్వాలే చొరవతీసుకుని గొలుసుకట్టు జాతరలుగా నిర్వహించి ఆదివాసీల సాంప్రదాయాలను కాపాడా లని పెసా జిల్లా కో-ఆర్డినేటర్ కొమరం ప్రభాకర్



డిమాండ్ చేశారు. శుక్రవారం మొక్కులు, శనివారం గట్టు ముసలమ్మ వనప్రవేశంతో జాతర ముగుస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో దేవరబాల కొముురం రామయ్య, కుల పెద్దలు కొముురం చిన్నసమ్మయ్య, నర్సింగరావు(బొర్రయ్య), రేష నర్సింహారావు, మాజీ సర్పంచ్ కొమరం నర్సింహారావు(బాబు), మాజీ ఎంపీటీసీ కొముురం సారయ్య కొముురం నర్సయ్య టీచర్, కొముురం బాలయ్య, పోలేబొయిన భిక్షపతి, పెసా కమిటీ సభ్యులు కొముురం రవికుమార్, కొము రం మహిపాల్, కొమురంభీమ్ యూత్ అధ్యక్షుడు కొముురం మధు, రేష మహేందర్ పాల్గొన్నారు.

## పేలుడు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జీఎం గురవయ్య (సేఫ్టీ)

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

సింగరేణి గనులలో పేలుడు పదార్థాలు విని యోగంలో ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని కార్పొ రేట్ జీఎం(సేఫ్టీ) గురువయ్య అన్నారు. గురువారం ఆయన అన్ని ఏరియాలో రక్షణ అధికారంతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ పేలుడు పదార్థాలు వినియోగించే సంద ర్భంలో గానీ, నాశనం చేసే సందర్భంలో



సంబంధిత ఉద్యోగులు తీసుకోవలసిన జాగ్రత్తలపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియా రక్షణ అధికారి జి ఎల్ ప్రసాద్, ఏరియాలోని అన్ని గనుల సేఫ్టీ అధికారులు పాల్గొన్నారు.

## యాసైంగి పంట వివరాలు నమోదు చేయాలి

- వ్యవసాయశాఖ అధికారి పోరిక జై సింగ్

నవతెలంగాణ -తాడ్వాయి

రైతులు యాసంగి పంటల వివరాలు తప్ప నిసరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసా యశాఖ అధికారి కోరిక జై సింగ్ సూచించారు. గురు వారం మండలంలోని బంధాల గ్రామపంచాయతీ పరిధి పోచాపూర్ గ్రామంలో రైతులు సాగు చేసిన మొక్కజొన్న పంటను ఏఈఓ రవికుమార్‌తో కలిసి పరిశీలించి, పంట నమోదు కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా పోరిక జైసింగ్ మాట్లా డుతూ యాసంగిలో రైతులు వారి పొలంలో సాంగ్ చేసిన పంటలు, రకం, సాగు చేసిన విస్తీర్ణాలను ఆయా గ్రామాల వ్యవసాయ విస్తీర్ణ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు పంట పొలాలను క్షేత్రస్థా యిలో పరిశీలించి పంటలు నమోదు చేస్తారని ఆ సమయంలో రైతులు అందుబాటులో ఉండి వివరా



లు తెలుపాలన్నారు. తద్వారా పంట ఉత్ప త్తులను అమ్ముకోవడానికి, పంట నష్టం జరిగినప్పుడు అంచనా వేయడానికి ఉపయోగపడుతుందని అన్నా రు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రవికుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీఐ మహేందర్‌ను కలిసిన నాయకులు



**నవతెలంగాణ-కాశిబుగ్గ**

ఏనుమాముల పోలీస్‌స్టేషన్ నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించింది మహేందర్ ను గురువారం సమాచార హక్కువికాససమితి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభా కాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా సిఐ కి పుష్పగుచ్చం అందించి శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో సమితి జిల్లా అధ్యక్షుడు సాదుల పూర్ణచందర్, వరంగల్ మండల అధ్యక్షుడు చిదురాల ముఖేష్, తౌటం రమేష్ పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు పనులను మళ్లీ అడ్డుకున్న రైతులు



**పర్వతగిరి :** మండలంలోని చౌటపల్లి నుండి చింత నెక్కొండ వరకు నడుస్తున్న బీటీరోడ్డు పనులను స్థానిక రైతులు గురువారం మళ్ళీ అడ్డుకో వడంతో వెంటనే సంబంధిత డీఈ బాబురావు వెంటనే సైట్ వద్దకు వచ్చారు. బీటీ రోడ్డు నిర్మాణం పనులు పరిశీలన చేశారు. ఈ సందర్భంగా రోడ్డు పనులు నాణ్యతతోనే జరుగుతున్నాయని ఎలాంటిలోపం లేదని,వచ్చే నాలుగేళ్ల వరకు మరమ్మతుల పూర్తి బాధ్యత కాంట్రాక్టర్‌కు వుంటుందని రైతులకు నచ్చజెప్పారు. ఈ కార్యక్రమంలోఇరుకు పాపారావు, సంపత్‌రావు, పి.దేవేందర్ రావు,సంగని ఐలయ్య పాల్గొన్నారు.

## హక్కుల కోసం ఐక్యమత్యంగా పోరాడుదాం

**నవతెలంగాణ-వరంగల్**



చట్టబద్ధంగా రావలసిన హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని సామాజిక తరగతులపై బీజే పీ ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలని అంటున్న ఐద్వా రాష్ట్రసహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాలతో 'నవ తెలంగాణ' రిపోర్టర్ ముఖాముఖి.

**నవతెలంగాణ రిపోర్టర్ :** జన చైతన్య యాత్ర ఎక్కడ ప్రారంభమవుతుంది ?

**నలిగంటి రత్నమాల :** వరంగల్ తూర్పు నియోజక వర్గంలోని ఆజం జాహీ మిల్ గ్రౌండ్ లో శుక్రవారం ఉదయం 10 గంటలకు జన చైతన్య యాత్ర ప్రారంభం

**నవతెలంగాణరిపోర్టర్:** ఎంతమంది జనాన్ని ఈ గ్రౌండ్ కు తరలించనున్నారు.

**నలిగంటి రత్నమాల:** వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి మహిళలు, పురుషులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ కలిసి సుమారుగా 20 వేలు మంది తరలిరానున్నారు.

**నవతెలంగాణ రిపోర్టర్:** మీ పోరాటం గూర్చి కొన్ని మాటలు

**నలిగంటి రత్నమాల :** ఎస్సీ, ఎస్టీ, బీసీల హక్కుల కోసం, మహిళా చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ల అంశాన్ని అమలు చేయాలని. చట్టబద్ధంగా రావాల్సిన హక్కుల కోసం పోరాడుతున్నాం.

**నవతెలంగాణ రిపోర్టర్:** జనచైతన్య యాత్ర గురించి కొన్ని మీ మాటల్లో ?

**నలిగంటి రత్నమాల :** జనచైతన్య యాత్ర బహిరంగ సభకు భారీగా జనాన్ని తరలించేందుకు బలంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. జన చైతన్య యాత్ర చేస్తూ బిజెపి మతోన్మాద కార్పొరేట్ విధానాలను వ్యతిరేకించడానికి ఈ యాత్ర ఉపయుక్తకరంగా కొనసాగుతుంది.

## రేషన్ డీలర్ల దోపిడిని అరికట్టాలి

**నవతెలంగాణ-పర్వతగిరి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఉచితంగా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పంపిణీ లో రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడుతూ దోచుకుంటున్నారని ఏనుగల్ 12 వ వార్డు సభ్యులు తొర్రి లక్ష్మణ్ యాదవ్ ఆరోపించారు. గ్రామంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రేషన్ దుకాణాల్లో డీలర్లు ఎలక్ట్రానిక్ కాంటాలు ఐనా లబ్ధిదారుల కళ్లుగప్పుతూ 2 కిలోల చొప్పున ఏర్పడకుండా తప్పుడు తూకాలతో దోచుకుంటూ మోసం చేస్తున్నారన్నారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న బియ్యాన్ని తమ తమ దుకాణాల్లోనే లబ్ధిదారుల నుండి నేరుగా విక్రయిస్తున్నారని అన్నారు. విక్రయించిన బియ్యాన్ని రాత్రి వేళల్లో అక్రమంగా తరలిస్తున్న ఎవరు పట్టించు కోవడంలేదని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే గ్రామాలోని రేషన్ షాపుల్లో తనిఖీలు చేపట్టి దోపిడిని అరికట్టాలి అని అన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం కాలయాపన

**నవతెలంగాణ-శాయంపేట**



కేంద్ర ప్రభుత్వంఅధికారం చేపట్టి 9 ఏళ్ల గడుస్తున్నా ఎస్సీ ఉపవర్గీకరణ చేయకుండా మాదిగలను మోసం చేస్తూ కాలయాపన చేస్తుందని ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు మస్కే సదయ్య అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో గురువారం ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముద్రించిన కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా సదయ్య మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి వస్తే 100 రోజుల్లోనే ఎస్సీ ఉపవర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి, అధికారం చేపట్టి 9 ఏళ్ల గడుస్తున్న ఉపవర్గీకరణపై ఊసెత్తడం లేదని మండిపడ్డారు. బిజెపి ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ ఏప్రిల్ 4న రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం దిగ్బంధం చేయడంతోపాటు, ఈనెల 27, 28న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమాలకు మహాజన సోషలిస్ట్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి మండల అధ్యక్షులు బండారి పైడి, అధికార ప్రతినిధి జిన్నాఅమర్నాథ్, ఉపాధ్యక్షులు మహమ్మద్, ప్రధాన కార్యదర్శి ముక్కెర సదానందం, కోఆర్డినేటర్ గజ్జి సదయ్య, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ సురేందర్, శ్రీను, ప్రసాద్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## అకాల వర్షంతో రైతుల ఇబ్బందులు

**నవతెలంగాణ-పరకాల**

అకాలవర్షంతో పట్టణంతోపాటు మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో వాతావరణంలో గణనీయమైన మార్పులతో అక్కడక్కడ గురువారం మధ్యాహ్నం వర్షం పడడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు, మనోవేదనకు గురై ఇటీవల కాలంలో చేతికొచ్చిన మిర్చిని ఏరికుప్పలుగా కళ్ళల్లో పోయడంతో అయో మయానికిగురై తాడిపత్రి, కవర్లుకప్పడంతో కొంత ఉపశమనం మరికొంత రైతులు సమయానికి కవర్లు అందక ఏరిన మిర్చి వర్షంతాకిడికి తడిసిపోయాయి.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : డీఎఫ్‌వో

**నవతెలంగాణ-వరంగల్**



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని డీఎఫ్‌ఓ శంకర్ లింగం అన్నారు. వరంగల్ మహా నగర పాలకసంస్థ పరిధి ఇండోర్ స్టేడియం లో గురువారం మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఇండోర్ స్టేడియంలో విధులు నిర్వర్తిస్తున్న పారిశుధ్య కార్మికులకు శాలువాలుకప్పి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి రోజుల్లో మహిళలు ప్రతి రంగాల్లో ఉంటున్నారని ఏ రంగాల్లో మహిళలు ఉంటే ఆయా రంగాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. కార్యక్రమంలో సత్యం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి రూ.1లక్ష ఎల్‌ఓసి పంపిణీ

**నవతెలంగాణ-ధర్మసాగర్**



మండల కేంద్రానికి చెందిన దొనకొండ మనోజ్ రెడ్డి అనే యువకుడు అనారోగ్య కారణాలతో బాధపడుతు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చేరగా అక్కడి వైద్యులు శస్త్రచికిత్స చేయాలని సూచించారు. ఈ విషయం తెలిసిన ధర్మ సాగర్ సర్పంచ్ ఎర్రబెల్లి శరత్ ఎమ్మెల్సీ కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందించి సీఎంఆర్ఎఫ్ నుండి రూ.1లక్ష ఎల్ ఓ సి ని మంజూరు చేయించి అట్టి కాపీని గురువారం హనుమకొండలోని వారి నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తంలా,అనారోగ్యంకు గురై, ఆర్థిక స్తోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ సర్పంచ్ ఎర్రబెల్లి శరత్, యండి.హఫీజ్, అడిగొప్పుల ప్రవీణ్, గుండె జగన్ తదితరులు పాల్గొన్నారు.

## శకుంతల మృతిపట్ల జర్నలిస్టుల సంతాపం

**నవతెలంగాణ-శాయంపేట**



మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన న్యూస్ 10 ఎడిటర్ చేన్న రామకష్ణ తల్లి శకుంతల అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి మరణించింది. పత్తిపాకలోని వారి స్వగృహం నందు ఆమె పార్థివ దేహాన్ని గురువారం పలువురు జర్నలిస్టులు సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సీనియర్ జర్నలిస్టు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్, టిపిజేఎఫ్ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆర్వి ప్రసాద్, జన నిర్ణయం ఎడిటర్ దామెర రాజేందర్, శాయంపేట మండల జర్నలిస్టులు బాల్నే తిలక్ బాబు, సామల సూర్యప్రకాష్, మంత్రి వెంకటేశ్వర్లు, నవీన్, శ్రీధర్, రాజేందర్, రాజిరెడ్డి, నర్సయ్య సందర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ప్రతిపక్షాలపై దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతున్న కేంద్రం



### కేంద్రంపై పోరాటం కొనసాగుతుంది

### ప్రజా క్షేత్రంలో బీజేపీ తీరును ఎండగడతాం

### రైతుల పక్షపాతి బీఆర్ఎస్ ప్రభుత్వం

### 23న కుడా గ్రౌండ్స్ లో భారీ బహిరంగ సభ

### ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

**నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతూ కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతుందని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ఆరోపించారు. హనుమకొండ రాంనగర్‌లోని గురువారం నిర్వహిం చిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలపై బీజేపీ ప్రభుత్వం కావాలని దర్యాప్తుసంస్థ లను ఉసిగొల్పుతోందని ఆరోపించారు. రైతుల తరపున పోరాడిన ప్రభుత్వం బీఆర్ఎస్ అన్నారు. సీఎం కేసీఆర్ రైతులపక్షపాతి అని కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. చివరకు ప్రభుత్వ పథకాలకు మార్గదర్శకాలుగా, నిజమైన గ్రామ అభివృద్ధి అంటే ఎలా ఉండాలో గంగదేవిపల్లి లాంటి గ్రామంలో ప్రత్యక్షంగా చూపించిన బాలవికాస వంటి స్వచ్ఛంద సంస్థలను కూడా వదిలి పెట్టడంలేదని క్రైస్తవ, ముస్లిం మైనారిటీ సంస్థలను అణిచి వేయడమే నరేంద్ర మోడీఏకైక లక్ష్యంగా కనబడుతోందని బాల వికాస సంస్థలపై చేసిన ఐటీదాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మహిళా బిల్లు కోసం పోరాడి నందుకే కవితపై ఈడి సీబీఐ కేసులను కుట్రపూరి తంగా మోపారని అన్నారు. కేంద్రంపై పోరాడుతున్న ఇతర ప్రతిపక్ష పార్టీల పైన కూడా బీజేపీ కక్షపూరితంగా దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తుందన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్‌కి తెలిసింది ప్రాజెక్ట్ లను నిర్మించడం పేదరికాన్ని నిర్మూలించడం అయితే నరేంద్ర మోడీకి మాత్రం మత విద్వేషాలను రెచ్చగొట్టి దేశాన్ని విడగొట్టడం తమను ప్రశ్నించే ప్రతిపక్ష పార్టీలను ప్రభుత్వాలను పడగొట్టడం మాత్రమే తెలుసు అన్నారు. ఈనెల 23న హనుమకొండ జిల్లాలో రాష్ట్ర మంత్రివర్యులు కేటీఆర్ పర్యటించనున్నారని తెలిపారు. పలుఅభివృద్ధి కార్య క్రమాలు, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మంత్రిప్రారంభించనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కుడా మైదానంలో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. బండి సంజయ్ కవితకు భేషరతుగా క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్ లైబ్రరీ చైర్మన్ అజీజ్ ఖాన్ గారు, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హరితహారంకు మొక్కలు సిద్ధం చేయాలి

### డీఆర్‌డీవో ఆకవరం శ్రీనివాస్‌కుమార్



**నవతెలంగాణ-కమలాపూర్**

తెలంగాణకు హరితహారం కార్యక్రమానికి ప్రతీ గ్రామంలో మొక్కలు నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని డీఆర్‌డీఓ ఆకవరం శ్రీనివాస్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాలలో నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటుటకు ప్రణాళిక సిద్ధం చేసు కోవాలని అధికారులకు సూచించారు. 48 గంటల్లో ప్రతి గ్రామంలో తప్పనిసరిగా నర్సరీలో ఉన్న ప్రతిబ్యాగులో విత్తనాలుగానీ, నారులేదా కటింగ్ పెట్టాలని ప్రతినర్సరీలో పెంచబడుతున్న మొక్కల వివరాలను ఒకఫ్లెక్సీ రూపంలో గ్రామప్రజలకు అర్థమయ్యేవిధంగా తగిలించాలని నర్సరీలో పెంచుతున్న మొక్కలకు తగినట్టుగా ప్రణాళికలను సిద్ధం చేసుకుని కలెక్టర్‌కు అతి త్వరగా పంపాలన్నారు. ప్రతీనర్సరీలో తప్పనిసరిగా మునగా, టేకుమా, పపాయతోపాటు3 రకాల పండ్ల మొక్కలు, మూడురకాల పూలమొక్కలు పెంచాలని, వేసవి దృష్ట్యా ప్రతిరోజూ ఉదయం ఎనిమిది గంటల లోపు సాయంత్రం 4గంటల తర్వాత విధిగా నర్సరీ లోని ప్రతి మొక్కలకు నీరు అందించాలని, అనివార్య కారణాల వల్ల మొక్కలు చనిపోతే వెంటనే పెట్టడానికి ప్రైమరీ బెడ్స్‌లలో విత్తనాలు వేసి నారు సిద్ధం చేసుకోవాలని, గ్రామంలో వివిధ ప్రాంతాలలో నాటిన మొక్కలకు వారానికి రెండుసార్లు నీరు పట్టించాలని, పంచాయితీరాజ్‌చట్టం ప్రకారం ప్రతీగ్రామంలో 85శాతం మొక్కలు బతికించాలని ఆదేశించారు. పై ఆదేశాలను పాటించని అధికారులపై జిల్లా కలెక్టర్ ద్వారా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీఓ విమల, పంచాయతీ కార్యదర్శి రాజారాం, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాయమవుతున్న మొరం... మొద్దు నిద్రలో అధికారగణం

### రాత్రికి రాత్రే డంపింగ్.. టిప్పర్లలో పట్టణానికి తరలింపు

### మొరం మాఫియా వాహనాలతో హడలిపోతున్న ప్రజలు

### టెక్స్ టైల్ పార్క్ అనుమతి సాకుతో యధేచ్ఛగా మొరం రవాణా



**నవతెలంగాణ-సంగెం**

మండలంలో యధేచ్ఛగా మొరం దందా సాగుతున్నా అధికారగణం చూసి చూడనట్టు, మాకేంతెల్వదుఅన్నచందంగా, దందాచేసే వ్యక్తులకు కొమ్ముకాస్తు న్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఒకటి కాదు రెండు కాదు పదులసంఖ్యలో టిప్పర్లలో పగలు, రాత్రి మొరాన్ని తరలిస్తూనే ఉన్నారు. అన్నిశాఖల అధికారులు కండ్లకు కట్టినట్టు చూస్తున్న చూసి చూడనట్టు అసలేం జరుగుతుందో తెల్వనట్టు దళారులకు కొమ్ముకాస్తున్నారు. చేసినపాపం తలో పిడికెడు అన్నట్టుగా వచ్చిన లాభాల్లో అదే మాదిరిగా వాటాలు ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల పరిధిలోని ఎస్సారెస్పీ కాకతీయకాలువ వెంకటాపూర్ శివారు నుండి మొదలై తీగరాజుపల్లి గ్రామం వరకు ఉంది. కానీ కాలువ వెంట రెండు వైపులా గుట్టలుగా పోసి ఉన్న మొరం ఎక్కడ కనిపించే పరిస్థితి లేదు. ఎక్కడికక్కడే టిప్పర్లతో మొరాన్ని కొందరు పట్టణాలకు తరలిస్తుంటే మరికొందరు ప్రైవేటు వ్యక్తుల భూముల్లో డంపింగ్ చేసి, ఒకటిప్పర్ మొరం రూ.10వేల నుండి రూ.15 వేలకు అమ్ముతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇంతింతై వటుడింతై అన్నచందంగా ట్రాక్టర్ల ద్వారా ప్రారంభమైన దందా ఇప్పుడు ఎడతెరిపి లేకుండా టిప్పర్లతో రవాణా సాగుతుంది. టిప్పర్ల రవాణాతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళలో మండలంలోని రహదారులలో ఎటు చూసినా మాఫియా మొరం దందా వాహనాలు హోరెత్తిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి.

టెక్స్‌టైల్ పార్కు రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఎస్సారెస్పీ కాకతీయ కాలువ నుండి ఓ కాంట్రాక్టరుకు అనుమతి ఇచ్చిందన్న ఒక అబద్ధపు సాకుతో, యధేచ్ఛగా ఇతర మొరం మాఫియా సమూహాలుగా ఏర్పడి కాలువ నుండి మొరాన్ని తరలిస్తూ డబ్బులు దండుకుంటున్నారు. రాబోయే రోజుల్లో కాకతీయ ఎస్సారెస్పీ కాలువ గండ్లు పడి కూడిపోయే ప్రమాదముందని ప్రజలు ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఎస్సారెస్పీ కాకతీయ కాలువ అధికారులు గానీ, మైనింగ్ అధికారులు గానీ, పోలీసు సిబ్బందిగానీ, రెవెన్యూ సిబ్బంది గానీ, రవాణా శాఖ గానీ తప్పకా లను పట్టించుకోవడం లేదని ప్రజలు అనుకుంటున్నారు.అందరూ నిమ్మకు నీరెత్తి నట్లు ఉంటూ ప్రజలకు కావాల్సిన సాగునీటి కోసం ఏర్పాటుచేసిన కాలువల మనుగడకు ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఉంది. ఇప్పటికైనా మొరం అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తులను గుర్తించి,వారి వాహనాలను స్వాధీనం చేసుకొని,రాజ్యాంగ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు.

# అంధత్వ రహిత తెలంగాణగా తీర్చిదిద్దడమే కేసీఆర్ లక్ష్యం

### వరంగల్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి



**నవతెలంగాణ-శాయంపేట**

ప్రతి ఒక్కరికి కంటి చూపు సరిగా ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని అంధత్వ రహిత తెలంగాణగా తీర్చిదిద్దడమే సీఎంలక్ష్యమని వరంగల్ జెడ్పీ చైర్పర్సన్ గండ్రజ్యోతిఅన్నారు. మండలంలోని పత్తిపాకలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడత కంటివెలుగు శిబిరాన్ని గురువారం ఆమె సందర్శించి పరిశీలించారు. ఇప్పటివరకు ఎంతమందికి కంటి పరీక్షలు నిర్వహించారని పీహెచ్‌సీ వైద్యాధికారి సాయికృష్ణను అడిగి తెలుసుకున్నారు. కంటి వెలుగు పురోగతి గూర్చి వైద్యులతో చర్చించారు. గ్రామంలో 1230 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 400 మందికి ఉచిత కళ్లద్దాలు పంపిణీ చేయడం జరిగిందని వైద్య సిబ్బంది తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని మిగతా రాష్ట్రాల కూడా అమలు చేసే యోచనలో ఉన్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ విద్య, వైద్య రంగానికి పెద్ద పీట వేస్తున్నారని, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని కొనియాడారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని 18 ఏళ్ల పైబడిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, స్థానిక సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి, ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి, నాయకులు చిట్టిరెడ్డి జైపాల్ రెడ్డి, వసుల ప్రవీణ్, పెండల కిరణ్ పాల్గొన్నారు.

### మృతురాలి కుటుంబానికి పరామర్శ

మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన న్యూస్ 10 ఎడిటర్ చెన్నా రామకృష్ణ తల్లి శకుంతల అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి మృతి చెందగా బాధిత కుటుంబాన్ని గురువారం వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి, తెలంగాణ రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వరరావు సందర్శించి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి, సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి, నాయకులు ప్రవీణ్, జైపాల్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, కిరణ్ పాల్గొన్నారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

మండల పరిధిలోని గ్రామాలలో 9 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.2 00,500 సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం జడ్పీ చైర్‌పర్సన్ జ్యోతి లబ్ధిదారుల ఇంటికి నేరుగా వెళ్లి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్య చికిత్సలు చేయించుకున్నప్పటికీ వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకుంటున్నట్లు తెలిపారు. ఆమె వెంట ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రామ్ శెట్టి లతా లక్ష్మారెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, సర్పంచులు అరికిళ్ల ప్రసాద్, పోతుసుమలత రమణారెడ్డి, పొడమేకల మమతా సంపత్, అబ్బు ప్రకాష్ రెడ్డి, బొమ్మకంటి సాంబయ్య చిట్టిరెడ్డి రాజిరెడ్డి, ముక్కెర అనూష ప్రేమ్ సాగర్, ఎంపీటీసీలు వావీలాల వేణుగోపాల ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నాగుర్ల పరామర్శ

**నవతెలంగాణ-నడికూడ**

మండలంలోని నర్సక్కపల్లి గ్రామానికి చెందిన స్వతంత్ర సమరయోధుడు, ఉప్పు సత్యాగ్రహి, సురావు చంద్రరావు కుమారుడు సురావు మధుకర్ అకాల మృతి చెందగా వారి కుటుంబాన్ని ఓదార్చి, పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు. వారితోపాటు తెలంగాణ బిసి సంక్షేమసంఘం రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వరికెల కిషన్ రావు, నాయకులు నవత శివాజీ, ఆరే సంక్షేమ సంఘం నడికూడ మండల అధ్యక్షుడు లోకేటి నగేష్ రావు, మారిజోడు నరసింహారావు, వరికెల దేవారావు, నాగుర్ల చిన్న బాబురావు, లోనే సతీష్, లింగారావు, నర్సింగరావు, రాజు, ఇటుకల నర్సింగారావు, చిరంజీవి, రాజయ్య, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



## కార్పొరేటుకు ధీటుగా ప్రభుత్వ గురుకులాలు

### తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్

**నవతెలంగాణ-వరంగల్**



ప్రభుత్వ గురుకులాలు, పాఠశాలలు ఉన్నాయని వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం 12వ డివిజన్ దేశాయిపేటలో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలకు ముస్లిం మతపెద్దలు, మైనారిటినాయకులు,కార్పొరేటర్లు, అధికారులతో కలిసి పాఠశాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రెసిడెన్షియల్ విద్యా విధానం తీసుకొచ్చిన తర్వాత సమాజంలో వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకుచెందిన పేదలకు విద్యాఅవకాశాలు పెరిగాయని తల్లిదండ్రులపై భారం పడకుండా కార్పొరేట్ స్థాయి విద్యను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుంద న్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కావటి కవితరాజుయాదవ్,సురేష్ జోషి, పురాన్ తదితరులు పాల్గొన్నారు.

## బాలుడిపై దాడిచేసిన దంపతులను అరెస్టు చేయాలి

### బాలుడి కుటుంబానికి కేవీపీఎస్, డీబీఎఫ్ నాయకులపరామర్శ

**నవతెలంగాణ-శాయంపేట**



మండలంలోని పెద్దకోడపాక గ్రామంలోని దళిత మైనర్ బాలుడు మంద కళ్యాణ్‌పై కిరాణా షాప్‌లో తరాజు ముట్టుకున్నాడనే నేపంతో షాపు దంపతులు కులం పేరుతో దూషిస్తూ దాడి చేశారని వారిపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసుతోపాటు హత్యాయత్నం కేసు నమోదు చేయడమే కాక, వెంటనే అరెస్టు చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్ బాబు పోలీసు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం హనుమకొండ జిల్లా కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు, జిల్లా కార్యదర్శి మంద సంపత్, డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్‌లు బాలుడి కుటుంబాన్ని సందర్శించి పరామర్శించి, ఘటనకు సంబంధించిన పూర్వపరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ్యాణ్ ఈనెల 6న ఫ్రూట్ జ్యూస్ కొనడానికి మేఘన కిరణా షాప్ కు వెళ్లగా, షాపులోని తరాజు ముట్టుకున్నాడనే నేపంతో రాజోజు రాజేందర్, అతని భార్య బాలుడిని కులంపేరుతో దూషించి, దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని తెలిపారు. గాయపడిన బాలుని ఎంజీఎంలో చికిత్స జరిపించి, జరిగిన ఘటనపై ఈనెల 8న స్థానిక పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దాడి చేసిన దంపతులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసునమోదు చేయడమేకాక బాలుడిని చంపడానికి ప్రయత్నించిన దంపతులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి దళితులపై రోజురోజుకు దాడులు, అరాచకాలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

బాధిత బాలుడి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. వారి వెంట కెవిపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు బొట్ల కుమార్, మండల కార్యదర్శి మామిడి రమేష్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మంద సురేష్, డి బిఎఫ్ జిల్లానాయకులు మాదాసి సురేష్, రజక వత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పొట్లపల్లి రాజు పాల్గొన్నారు.

## కుట్టు శిక్షణతో జీవనోపాధి పొందాలి

**నవతెలంగాణ-రాయపర్తి**



కుట్టు మిషన్ శిక్షణలో పూర్తి స్థాయిలో నైపుణ్యం పొంది జీవనోపాధి పొందాలని ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి అన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, శ్రీనిధి ఆధ్వర్యంలో కాట్రపల్లి గ్రామంలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం నిర్వహించగా గురువారం నాటికి ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెలకువలతో కూడినశిక్షణ అందించాలని, అది వారి జీవనోపాధికి పూర్తిగా ఉపయోగపడేలా ఉండాలన్నారు.వెనుకబడిన, మధ్యతరగతి మహిళలు ఆర్థికంగా ఎదగాలి అనేదే ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నియోజకవర్గనికి అనేక పథకాలు తీసుకువస్తున్నారని తెలిపారు. శిక్షణ తీసుకున్న ప్రతీఒక్కరికి ధ్రువీకరణ పత్రంతో పాటు విలువ చేసే మిషన్‌ను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, ఏపీఎం అశోక్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మండల శ్రీధర్, సీసీ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీని సద్వినియోగం చేసుకోవాలి

**నవతెలంగాణ-నెక్కొండ రూరల్**



గ్రామాల్లో పేదలకు తమ తమ ప్రాంతాల్లో నే ఉపాధి కల్పించేందుకు చేపట్టిన పథకాన్ని గిరిజన తండవాసులు సద్వినియోగం చేసుకోవాలని మహబూబ్‌నాయక్ తండా సర్పంచ్ మాలోతు పూర్ణ అన్నారు. గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను ఆమె ప్రారంభించి కూలీలకు గరిష్ట వేతనంపై అవగాహన కల్పించి ఆదిశగా పనులు చేయాలన్నారు. ప్రతిరోజు కూలీలకు ఉదయం, మధ్యాహ్నం రెండు హాజరులు తప్పనిసరిగా కొట్టాలని మీ హాజరు తప్పక రెండు పూటల నమోదు తప్పనిసరన్నారు. ఈసీ రజిత, పంచాయతీ కార్యదర్శి రవి, టెక్నికల్ అసిస్టెంట్ చాగంటి యాకాంతం, కారోబర్ నరేష్ పాల్గొన్నారు.

## బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడదాం

### ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ



**నవతెలంగాణ-మట్టెవాడ**

బిజెపి అధికారంలోకి వచ్చాక భారతదేశన్ని హిందూ రాష్ట్రం చేసే విధంగా మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తుందని ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ అన్నారు. సిపిఎం పార్టీ ఈనెల 17 నుండి 29 వరకు నిర్వహిస్తున్న జన చైతన్యయాత్రలో ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు ఏసి రెడ్డి నగర్ లోని రఘునందన భవన్లో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ దేశంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ గత తొమ్మిదేళ్లుగా దళితులు ముస్లింలపై దాడులు చేస్తూ కులాల మధ్య చిచ్చు పెడుతూ ప్రజల్లో ద్వేషాన్ని నాటుతుందని అన్నారు. సంక్షేమం, ప్రజాస్వామ్యం, మతసామరస్యం, సామాజిక న్యాయం రోజురోజుకు అడుగంటి పోయేలా చేస్తున్నారని అన్నారు. నల్లధనం తీసుకొస్తానని మోసం చేసిన మోడీ ఏటా నిరుద్యోగులకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని, యువతకు మొండి చేయి చూపారని అన్నారు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ దేశసంపదను కార్పొరేట్లకు దోచి పెడుతున్నాడని ఇవన్నీ ప్రజల్లో ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో ఆటపాటలతో నాటికలతో అర్థమయ్యేలా వివరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం వినోద్, రాష్ట్ర నాయకులు బూర్గుల ప్రభాకర్, జిల్లా కార్యదర్శి వలదాసు దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే రాజయ్యను కలిసిన డైరెక్టర్ ఆంజనేయులు



నవతెలంగాణ-లింగాలఘనపురం

తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ఉప ముఖ్య మంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య ఆశీర్వాదంతో రెండవసారి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా మండలంలోని కళ్లెం గ్రామానికి చెందిన బుషిగుంపల ఎన్నికైన సందర్భంగా గురువారం ఎమ్మెల్యే రాజయ్యను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్ దాస్ ఉపేందర్, మబ్బు కరుణాకర్,గాదెపాక విష్ణు,దాసరి స్వామి, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజయ్య పరామర్శ



నవతెలంగాణ-రఘునాథపల్లి

వెల్ది గ్రామానికి చెందిన జనగామ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్, ఎమ్మెల్యే అనుచరుడు నునేముంతల యాకస్వామి గౌడ్, వారి సోదరుడు నునేముంతల రమేష్ గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. ఇంటి వద్ద ఉండి విశ్రాంతి తీసుకుంటున్న వారిని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష,కార్యదర్శులు వారాల రమేష్ యాదవ్, ముసిపట్ల విజయ్, ఎస్సి సెల్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రాల లక్ష్మణ్, బిర్రు మధు, మడ్లపల్లి సునీత, చెరుకు మల్లేష్ గౌడ్, గాదే పాక యాదగిరి, పెద్దగొని రాజు తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలను...

# కేంద్రం వెంటనే మానుకోవాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న**



నవతెలంగాణ-మరిపెడ

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే మానుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజు మరిపెడ మండలం ఆనేపురం గ్రామ శివారు వెంకట్ నాయక్ తండలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి అనంతరం వారు మాట్లాడుతూ ఈసారి కేంద్ర బడ్జెట్లో ఉపాధి హామీకి 30 వేల కోట్లు తగ్గించి కూలీల నోట్లో మన్ను కొట్టారని ఉపాధిని నిర్వీర్యం చేయుటకు ఉపాధికార్డుకు ఆధార్ కార్డు లింక్ చేసి కూలీలను ఉపాధి పనికి దూరం చేయటానికి పూనుకుంటున్నారని అన్నారు. ఉపాధికి రెండు లక్షల కోట్లు కేటాయించాలని ప్రతి సంవత్సరం కుటుంబానికి 200 పని దినాలు కల్పించాలని రోజు వేతనం 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి విధానాలను నిరసిస్తూ మార్చి 17న సాయంత్రం ఐదు గంటలకు మహబూబాబాద్‌లో జరిగే జన చైతన్య యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయాలని ఉపాధి కూలీలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ అరుణ సుజాత భూక్య రామ్లాల్ జరుపుల లాల్య రమేష్ కౌసల్య పాల్గొన్నారు.

## 34వ రోజుకు ఇందిరమ్మ ఇండ్ల రిలే నిరాహార దీక్షలు



నవతెలంగాణ-జనగామ

ఇందిరమ్మ మూడో విడత ఇండ్ల స్థలాల లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన దీక్షలు గురువారం నాటికి 34వ రోజుకు చేరుకున్నాయి. పట్టణంలో సమీపంలోని బాణాపురం ఇందిరమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల స్థలం వద్ద చేపట్టిన దీక్షలకు ఇళ్ల స్థలాల సాధన కమిటీ అధ్యక్షుడు కళ్యాణ లింగం దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా లింగం మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా లబ్ధిదారులు ఆందోళన చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం 2012-13 సంవత్సరంలో మూడో విడత ఇందిరమ్మ పథకం ద్వారా పట్టాలిచ్చి స్థలాలు చూపించడం మరిచారని అన్నారు. నేటి తెలంగాణ ప్రభుత్వం పట్టాలు ఇచ్చిన వాళ్లకు 6 నెలల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని వాగ్దానం చేసి నేటికీ ఐదు సంవత్సరాలు కావస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి చేయలేదన్నారు.స్థానిక ఎమ్మెల్యే వెంటనే మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కమిటీ సభ్యులు పిట్టల శారద, ఎర్ర రజిత, పాముకుంట్ల చందు, పొన్నాల ఉమా, గంద్ర చంద్రశేఖర్, మచ్చ వరలక్ష్మి, కూకట్ల యాకయ్య, కత్తి మల్లమ్మ బాల్దె స్వరూప, ఎస్. రాజు, పి. పద్మ ఎండి. సంరిన్, ఎం.శ్రామిక తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో సౌకర్యాలు కల్పించాలి

**జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్**



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని నాంచారిమడూరు గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ గృహాలకు మంచినీరు విద్యుత్ సౌకర్యం తక్షణమే ఏర్పాటు చేయాలని జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్ అధికారులను కోరారు. గురువారం అధికారులతో కలిసి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వం నాంచారి మడూరు గ్రామంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కృషి మేరకు దళితులకు బీసీలకు కలిపి 50 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మాణం పూర్తి అయ్యాక లబ్ధిదారులకు కేటాయించడం జరిగిందని అన్నారు. అధికారులు, కాంట్రాక్టర్ అలసత్వం వల్ల త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించలేదని తెలుసుకొని గ్రామ పెద్దలతో కలిసి కాలనీని సందర్శించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని అన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఈఈ మల్లేశం, విద్యుత్తు అధికారి మధుసూదన్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరించేవిధంగా కృషి చేయాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉపాకర్ రెడ్డి, ఇమ్మడి వెంకట రమణ, గుంటుక కుమార స్వామి, నలమాస సోమన్న, గిద్దే గండు ఉప్పలయ్య, సైదులు, బిర్రు యాకయ్య, నిరటి ప్రశాంత్ ,పంచాయతీ కార్యదర్శి ఉషా రాణి, ఉడుత యాకయ్య, మంద సోమ నర్సయ్య, శివ పాల్గొన్నారు.

## సిద్ధిలింగంను సన్మానించిన కురుమ నాయకులు



నవతెలంగాణ-బచ్చన్నపేట

జనగామ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన బాల్దే సిద్ధిలింగం కురుమని బచ్చన్న పేట కురుమ సంఘం నాయకులు పెంబర్తిలోని ఆయన నివాసంలో గురువారం కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురుమలకు ప్రాధాన్యతను కల్పించి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాల్దే సిద్ధిలింగం కురుమని నియమించినందుకు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కురుమ సోదరులు పరిపుష్టిగా అభివృద్ధి చెందాలని కోరారు.వేరే ఇతర రాష్ట్రాలలో కురుమ సోదరులకు గొర్రెల పంపిణీ స్కీమ్‌లు లేవని, కేవలం తెలంగాణాలో మాత్రమే ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలన్నదే ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు మేకల కవితా రాజు, మీసా ఆయి మల్లయ్య శ్రీను,ఎంపీటీసీ మల్గ నర్సమ్మ సిద్ధిరాములు, కొమురవెల్లి మాజీ డైరెక్టర్ జూకంటి కిష్టయ్య, బచ్చన్నపేట కురుమ సంఘం అధ్యక్షులు జంగిడి సిద్దులు, జీఎంపీఎస్ అధ్యక్షులు శీను, కరికే కరుణాకర్, ఎనుగుల రాములు, ఏనుగుల కనకయ్య, గున్నాల సందీప్ పాల్గొన్నారు.

# గిరిజనులను మోసం చేసిన బీజేపీ

**గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆంగోత్ వెంకన్న**



నవతెలంగాణ-మహబూబాబాద్

బీజేపీ అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు గడిచినా గిరిజనుల అభివృద్ధి విషయంలో మోసం చేసిందని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆంగోతు వెంకన్న అన్నారు. సీపీఎం ప్రజా చైతన్య యాత్ర సందర్భంగా వెంకన్న '**నవతెలంగాణ**'కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. గిరిజనులను అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చి అధికారంలో వచ్చిన తరువాత గిరిజనులకు మొండి చేయి చూపించిందని గిరిజనులు పోరాడి సాధించుకున్న పోడు రైతుల సమస్యలను మోసం చేసిందని అన్నారు.

అదేవిధంగా గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ గిరిజనులకు అడవిపై హక్కు లేకుండా చేస్తుందని, మానుకోట జిల్లాలో గిరిజన యూనివర్సిటీ విషయంలో మోసం చేసిందని, బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేసే విషయంలో పూర్తిగా విఫలమైందని గుర్తు చేశారు. మరోసారి బిజెపి అధికారంలో వస్తే గిరిజనులకు ఉన్నటువంటి హక్కులు చట్టాలు పూర్తిగా ధ్వంసం అవుతాయని, ముందే బిజెపి విషయంలో జాగ్రత్త పడాలని తెలిపారు. మానుకోట సమగ్రంగా అభివృద్ధి జరగాలంటే గిరిజనులు ఐక్యంగా ఉండి పోరాడి సాధించుకున్న హక్కులు కాపాడుకోవాలని గుర్తు చేశారు.

# బీజేపీ పాలన ప్రజాస్వామ్యానికి ప్రమాదం



**నేటి బహిరంగ సభను జయప్రదం చేయండి - సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**

నవతెలంగాణ-మహబూబాబాద్

దేశంలో సంక్షేమం మతసామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, ప్రమాదంలో పడిందని వాటిని పరిరక్షించుకోవాలంటే బీజేపీని ఓడించడమే లక్ష్యమని సీపీఎం నిర్వహించే ప్రజా జనచైతన్య యాత్రను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. జన చైతన్య యాత్ర సందర్భంగా శ్రీనివాస్ '**నవతెలంగాణ**'కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. దేశంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఫాసిస్టు విధానాలను అవలంభిస్తుందని, మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని, ప్రజలకు, తెలంగాణకు ఇచ్చిన హామీలను విస్మరించిందని అన్నారు.తెలంగాణ విభజన హామీలైన బయ్యారం ఉక్కు పరిశ్రమను నిర్మించడంలో పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటులో నిర్లక్ష్యంగా వహించడంతో అది వేరే ప్రాంతానికి తరలిపోయిందన్నారు. గిరిజన యూనివర్సిటీ ఊసే లేదన్నారు. గిరిజనులకు పోడు భూముల హక్కులు కల్పించడంలో పాలకవర్గాలు పూర్తిగా విఫలమయ్యాయి అని అన్నారు. జిల్లా వ్యాప్తంగా గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములు పేదలు వేసుకున్న గుడిసెలను అధికార యంత్రంగా కూల్చివేసే చర్యలను వెంటనే నిలిపివేయాలని హెచ్చరించారు. జిల్లాకు అతిపెద్ద సాగునీటి వనరుగా ఉన్న బయ్యారం చెరువు నువ్వు మరమ్మతు చేయాలని, ఆధునీకరించాలని డిమాండ్ చేశారు.జిల్లా వ్యాప్తంగా కోతులు, కుక్కలు బెడద తీవ్రంగా ఉందని ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని వెంటనే వాటిని నిర్మూలించడానికి కార్యచరణ ప్రణాళిక రూపొం దించాలని కోరారు. రైతులు వేసుకున్న పంటలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ధరణి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా మిషన్ భగీరథ నిర్మాణం పైపులైను పనులు పూర్తిచేయాలని ఇంటింటికి మిషన్ భగీరథ స్వచ్ఛమైన తాగునీరు ఇవ్వాలని కోరారు. మానుకోట పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి రింగ్ రోడ్డుకు రూపకల్పన చేయాలని కోరారు.

అలాగే ఏ క్యాబిన్ వైపు సిగ్నల్ కాలనీ వద్ద మంజూరైన రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను వెంటనే చేపట్టాలని కోరారు. నిరుద్యోగ యువతకు రాయితీపై రుణాలు ఇవ్వాలని యూనిట్లు ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా కేంద్రంలో ఓపెన్ ఆడిటోరియం, ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాలో తొర్రూర్ నుంచి గార్ల వరకు మంజూరైన 930 నెంబర్ జాతీయ రహదారి పనులు వెంటనే చేపట్టాలని కోరారు. మహబూబాబాద్,కేసముద్రంమార్కెట్లను విస్తరించాలని, తొర్రూరు, డోర్నకల్‌లో మార్కెట్లు ఏర్పాటు చేసి పంట ఉత్పత్తులు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రానైట్ ఖనిజాలను సద్వినియోగం చేసుకొని భారీ పరిశ్రమలు నిర్మించినట్లయితే యువతకు ఉపాధి దొరుకుతుందని అన్నారు.జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యచరణ ప్రకటించాలని మహబూబాబాద్‌లో శుక్రవారం సాయంత్రం తాసిల్దార్ సెంటర్లో నిర్వహించే జన చైతన్య బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పై మళ్లీ విచారణ చేపట్టాలి

**సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్**



నవతెలంగాణ-జనగామ

నర్మెట మండలం వెల్దండ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారుల ఎంపికపై విచారణ చేపట్టాలని సీపీఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం ఆధ్వర్యంలో వెల్దండ గ్రామ అర్హులైన ఇండ్లు లేని నిరుపేదలతో కలిసి జనగామ కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ శివలింగయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విజేందర్ మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక విషయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు అనర్హులకు ఇండ్ల కేటాయింపు చేస్తున్నారని అన్నారు. వెల్దండ గ్రామంలో ఇండ్లులేని నిరుపేదలకు కాకుండా వ్యవసాయ భూములు ట్రాక్టర్లు కలిగిన వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించడం దారుణం అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ ప్రక్రియ ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరగలేదన్నారు. నిబంధనలను ఉల్లంఘించి గ్రామసభ జరిపారని అందులో అర్హత లేని వారిని గుర్తించారన్నారు. ఇప్పటికైనా అధికారులు మళ్లీ రీ సర్వే నిర్వహించి నిజమైన అర్హుల జాబితాని ప్రకటించాలని దాని తర్వాతనే డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ నిర్వహించాలని వారు కలెక్టర్‌ను కోరారు.నర్మెట్ట మండల తహసిల్దార్ శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ నాయకులకు తొత్తుగా మారి ఎమ్మెల్యే గెస్ట్ హౌస్ వద్ద అనర్హులకు ఇండ్ల పట్టాలు ఇండ్ల తాళాలు ఇవ్వడం అధికార దుర్వినియోగానికి పాల్పడమన్నారు. కావున అధికార దుర్వినియోగానికి పాల్పడిన నర్మెట్ట మండల తహసిల్దార్ శ్రీనివాస్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అర్హులైన పేదలు రాధిక, కొమురయ్య, సావిత్రి, అనిత, ఎల్లమ్మ, కళావతి సత్తయ్య, రవి పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధికి అందరూ సహకరించాలి

**అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్**



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ పట్టణ అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజల సహాయ సహకారాలు అవసరమని, అందరూ సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని ఆయన కార్యాలయంలో పట్టణంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులపై మున్సిపాలిటీ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. మార్చి నెలలో పట్టణ పరిధిలో నల్ల పన్నులు, ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ తదితర పన్నుల రూపంలో వచ్చే ఆదాయం కేటాయించిన లక్ష్యం చేరే వరకు సిబ్బంది పని చేయాలన్నారు. పట్టణంలో నర్సరీలు, వెజ్, నాన్ వెజ్ మార్కెట్ల పనులు, వైకుంఠధామాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, పట్టణ సుందరీకరణ పనులు, డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ సిస్టం, అంతర్గత రోడ్ల విస్తరణ తదితర అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం చిన్న పట్టణాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. అందులో భాగంగానే పురపాలక సంఘాల బలోపేతానికి అనేక నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పనులను కొనసాగిస్తుందని తెలిపారు. పట్టణంలో శానిటేషన్ క్రమం తప్పకుండా చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పురపాలక కమీషనర్ రజిత, డి.ఈ. చంద్రమౌళి, టిపిఒ వీరా స్వామి, ఎ.ఇ.మహిపాల్ తదితర సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.





## నియంత పాలనకు వ్యతిరేకంగా పోరాడాలి

నవతెలంగాణ-గార్ల

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా ప్రధాని మోడీ ఫాసిస్టు నియంత పాలన అమలు చేస్తున్నారని బీజేపీ నియంత పాలనకు వ్యతిరేకంగా యువత పోరాడాలనీ పివైఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారి ఐలయ్య అన్నారు. మండల పరిధిలోని చిన్న కిష్టాపురం గ్రామంలో గురువారం మంగీలాల్ అధ్యక్షతన జరిగిన పివైఎల్ మండల నిర్మాణ మహసభలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఇచ్చినహమిలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. రోజు రోజుకు నిరుద్యోగ సమస్య తీవ్రమవుతున్న యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఘోరంగా ప్రభుత్వాలు విఫలమవుతున్నారని విమర్శించారు. ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను అన్నింటిని ప్రైవేటీకరణ చేస్తున్నారన్నారని,పెట్టుబడుదారులకు, దోపిడీదారులకు, భూస్వాములకు ఉపయోగపడే విధంగా నూతన చట్టాలను తీసుకొస్తున్నారని అన్నారు మతం, ప్రాంతాల ముసుగులో ప్రజలను విడదీసి రెచ్చగొట్టి పాలిస్తున్నారని యువజన హక్కుల కోసం పోరాడాలని యువతకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ రాష్ట్ర నాయకులు సిహెచ్. గణేష్,జిల్లా అధ్యక్షుడు సోమా పాపన్న, న్యూడెమోక్రసి మండల కార్యదర్శి జి.సక్రు, మండల నాయకులు ఎం.వీరభద్రం,ఎం.మాన్య,నాయకులు వై.కొండలరావు,ఎం.వెంకన్న,జగన్,నరేష్, జె. వీరన్న, బి.లాల, రత్నం, సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లం, సారాయి పట్టివేత



నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ పరిధిలోని మరిపెడ మండలం, భీమ్లా తాండలో బుధ వారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఓ ట్రాలీలో రవాణా అవుతున్న 50 లీటర్ల నాటు సారాయి 15 బస్తాలు, 750 కిలోల నల్ల బెల్లం, 100 కిలోల పట్టికను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ వివరాలు శ్రీనివాసులు తెలిపారు. ఎక్సైజ్ సీఐ తెలిపిన వివరాల ప్రకారం భూక్య శ్రీరాములు అలియాస్ సీతయ్య, లునావత్ కోటేష్ గొలి తాండ నివాసి ఇద్దరు కలిసి హైదరాబాద్ నుంచి బెల్లం తెప్పించుకొని భట్టీల ద్వారా సారా తయారుచేసి విక్రయిస్తున్నారన్నారు. లునావత్ కోటేష్ మల్లేపల్లి గ్రామం దేవరకొండకు చెందిన పళ్ళ ఆంజనేయులు అనే వ్యక్తి ద్వారా హైదరాబాదు నుండి ఈ నల్ల బెల్లం కొనుగోలు చేసిఅతని వాహనం ద్వారా భూక్య రాములు అలియాస్ సీతయ్య అనే వ్యక్తి ద్వారా సారాబట్టీలు ద్వారా సారా తయారు చేస్తున్నాడన్నారు. అదే విధంగా ఈ దాడుల్లో 200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ మధు, శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ మధుకర్ కానిస్టేబుల్ మజార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని దుబ్బతండ గ్రామ సర్పంచ్ జాటోత్ విజయ్ కుమార్ బాబాయ్, బిఆర్ఎస్ యూత్ మండల నాయకుడు ప్రవీణ్ కుమార్ తండ్రి అయిన జాటోత్ రాగ్యా(68) చాలాకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. గురువారం జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ వారి నివాసానికి వెళ్లి మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యాలయం ఇంచార్జ్ బొడ భాస్కర్, సర్పంచ్ విజయ్ కుమార్, అమర్ సింగ్ తండ సర్పంచ్ అపావత్ సురేష్, శోభన్, బొలగాని శ్రీనివాస్, భద్రు తదితరులు పాల్గొన్నారు.

## నలుగురు నకిలీ నక్సల్స్ అరెస్ట్



నవతెలంగాణ-బయ్యారం

మావోయిస్టుల పేరుతో కిడ్నాప్, డబ్బులు వసూలుకు పాల్పడుతున్న అంతర్ జిల్లా నలుగురు నకిలీ నక్సలైట్లను సీసీఎస్, బయ్యారం పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మండలంలో మావోయిస్టుల పేరుతో కిడ్నాప్, డబ్బులు వసూలు చేస్తున్న నలుగురు అంతర్ జిల్లా నకిలీ నక్సల్స్ ముఠా అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 1 ఎయిర్ పిస్టల్ , 1 లక్ష 20 వేల నగదు, 4 సెల్ ఫోన్‌లు, 2 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన కొల్లి యాదగిరి రెడ్డి అను పాత ఇనుప సామాన్ల వ్యాపారి బయ్యారం పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసుకొని ప్రత్యేక టీంను పెట్టి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. ఉప్పనూతల ముత్తయ్య, పసుల లింగయ్య, బత్తుల రామక్రిష్ణ, నిమ్మల లింగయ్య అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ నిందుతులను పట్టుకోవడంలో చురుకుగా పాల్గొని సహకరించిన మహబూబాబాద్ సీసీఎస్ పోలీసులు, టెక్నికల్ టీంకు, అందరికి అభినందనలు తెలియజేశారు. మండలంలో ఎటువంటి నక్సలైట్, మావోఇస్ట్ ల ఉనికి లేదు కావున ప్రజలు బయపడాల్సిన అవసరం లేదని, నిర్భయంగా వచ్చి వారి సమస్యలు చెప్పుకోవచ్చని అన్నారు. ఈ సమావేశంలో సీఐ బాలాజీ, ఎస్సై రమాదేవి, సీసీఎస్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన జెడ్పీ చైర్మన్ కోరం



నవతెలంగాణ-బయ్యారం

ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య గురువారం మండలంలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. టేకులగూడెం గ్రామానికి చెందిన కల్తీ కిరణ్మయి వివాహ వేడుకకు హాజరై నూతన వస్త్రాలు అందజేసి ఆశీర్వదించారు. లక్ష్మీపురం గ్రామానికి చెందిన బొర్రా గణేష్ - హరిత దంపతులకు నూతన వస్త్రాలు అందజేసి వధూవరులను ఆశీర్వదించారు. కోయగూడెం గ్రామానికి చెందిన వజ్జ మంగపతి అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు కల్తీ కృష్ణ వేణి, వజ్జ వెంకట రమణ, గలిగె వెంకన్న, పూసం మని, పోలేబోయిన వెంకటేశ్వర్లు, రమేష్, ఎంపీటీసీ సనప సోమేష్, రాసమల్ల నాగేశ్వరరావు, పొడుగు సుగుణ, వట్టం రాంబాబు, నాగరాజు, లాలూ, రావూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను ఆక్రమించడం నేరం : తహసీల్దార్

నవతెలంగాణ-మరిపెడ

ప్రభుత్వ భూములను ఆక్రమించటం నేరమని, పట్టాలు కలిగి ఉంటే కార్యాలయానికి వచ్చి సక్రమంగా పొందాలని అనుమతులు లేకుండా ప్రభుత్వ భూముల్లో కట్టడాలు నిర్మించరాదని మరిపెడ తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్ హెచ్చరించారు. గురువారం మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని పీఏసీఎస్ గోదాం సమీపంలో మరిపెడకు చెందిన దళితులు ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపడుతుండగా క్షేత్ర స్థాయికి వెళ్లి నిలిపివేశారు. అనంతరం వారితో మాట్లాడుతూ మరిపెడ కొత్తగా ఏర్పడిన మునిసిపాలిటీ అని దీని అభివృద్ధి కోసం ప్రభుత్వ భూములను వివిధ భవనాలకు కేటాయించటం జరిగిందన్నారు. అందులో భాగంగానే పీఏసీఎస్ గోదాం సమీపంలోని ఈ మూడెకరాల 465సర్వే నెం గల భూమిలో మరిపెడకు మంజూరైన కోర్టు తదితర కార్యాలయాల నిర్మాణానికి మంజూరు చేయటం జరిగిందన్నారు. రికార్డుల్లో ప్రభుత్వ భూములుగా నమోదై ఉన్న స్థలాల్లో ఎలాంటి నిర్మాణాలు చేయరాదని, నిబంధనలు ఉల్లఘించి నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామన్నారు. పట్టాలు ఉంటే తీసుకుని కార్యాలయానికి వచ్చి రికార్డు చేసుకుని జిల్లా అధికారిని కలిసి అర్జీ పెట్టుకోవాలని సూచించారు.

**ఇనాం పట్టా కలిగిఉన్నాం : మరిపెడ దళితులు...........**

ఈ భూమిపై తమకు హక్కులు ఉన్నాయని, భూముల తాలూకా ఇనాం పట్టాలు ఉన్నాయని ఫీల్డ్ మీదకి వచ్చిన తహసీల్దార్‌కు మరిపెడ దళితులు వివరణ ఇచ్చారు. ఈ స్థలంలో నిరుపేదలైన దళితులం ఇళ్ల నిర్మించుకుంటామని, తమ తాతల పేరుతో ఉన్న ఈ భూములను తమకు కేటాయించాలని, గుడి నిర్మాణాన్ని చేసుకుంటామన్నారు.

# జనార్ధన్ రెడ్డి రాజీనామా చేయాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెలోతు సాయి కుమార్**





నవతెలంగాణ-మహబూబాబాద్

ఇటీవల టీఎస్‌పీఎస్సీ నిర్వహించిన అసిస్టెంట్ ఇంజనీర్ పరీక్షలో ప్రశ్న పత్రం లీకేజీకి కారణమైన టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్దన్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం కోర్టు సెంటర్‌లో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సాయి కుమార్ మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ ప్రశ్న పత్రాల లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహించి చైర్మన్ జనార్దన్ రెడ్డి రాజీనామా చేయాలని, ఈ కేసు పై సిట్‌కు బదులుగా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. డివిజన్ కార్యదర్శి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ కమిషన్ చైర్మన్ 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న జనార్దన్ రెడ్డిని సస్పెండ్ చేయాలని, నిరుద్యోగులతో కష్టపడి కోచింగ్ సెంటర్‌లో డబ్బులు కట్టలేక అవస్థలుబడి చదివి పరీక్ష రాస్తే, పేపర్ లీకేజ్ అవ్వడం చాలా బాధాకరమని అన్నారు. తక్షణమే నిందితులను కఠినంగా శిక్షించి సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సింహాద్రి,పట్టణ నాయకులు ఉపేందర్, రాకేష్, నితిన్, వినోద్,దుద్దెల నవీన్, బబ్బులు,అఖిల్, మహేష్ తదితరులున్నారు.

## అభివృద్ధే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే రాజయ్య



నవతెలంగాణ-రఘునాథపల్లి

అభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ సర్కార్ పనిచేస్తుందని, కంటి వెలుగు దేశానికి ఆదర్శవంతంగా నిలిచిందని మాజీ ఉపముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. గురువారం రఘునాథపల్లి మండలం రామన్నగూడెం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయానికి శంకుస్థాపన చేశారు.అనంతరం కంటి వెలుగు కార్యక్రమాన్ని సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని, అద్దాలు అవసరమైన వారికి వెంటనే అద్దాలు ఇస్తామన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని సంక్షేమ పథకాలు కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. అభివృద్ధి జరగాలంటే భారత రాష్ట్ర సమితికి కేసీఆర్ నాయకత్వానికి అండగా నిలవాలి అన్నారు. అభివృద్ధిలో స్టేషన్‌ఘన్‌పూర్ నాలుగో స్థానంలో నిలిచిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు వారాల రమేష్ యాదవ, ముసిపట్ల విజయ్, సునీత రాజు, తిప్పరపు మమత, తిప్పారపు రమ్య బాబురావు,లోకుంట్ల సుజన్ కుమార్, మధు బిర్రు, అశోక్, సర్పంచ్ రవి, ఎంపీడీవో హసిం, పిఆర్ డిఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కాలువలలో ఎప్పటి చెత్త అప్పుడే తొలగించాలి

**చైర్మన్ రామ్మోహన్ రెడ్డి**



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలో మురికి కాలువలో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి సిబ్బందిని ఆదేశించారు. గురువారం పట్టణంలోని 19వ వార్డులో పర్యటించి మురికి కాలువలో చెత్తతొలగింపును తనిఖీ చేశారు. ఈసందర్భంగా వార్డులో జరుగుతున్న డోర్‌టుడోర్ తడి,పొడిచెత్త సేకరణను తనిఖీచేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం వార్డులో తిరుగుతూ వివిధ సమస్యలను పరిశీలించారు. రెడ్డి బజారులో డ్రైనేజి బ్లాక్ అయ్యి మురికినీరు నిల్వ అవ్వడంతో వెంటనే మున్సిపల్ సిబ్బందిని పిలిపించి పారిశుద్ధ్య పనులు చేయించారు. చిరు వ్యాపారులు ప్రజలకు, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేసుకోవాలని వారికి సూచించారు. చైర్మన్ వెంట చిదిరాల శరత్, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీహరి, జవాన్ శ్రీను ఉన్నారు.

# వజ్జ మంగపతికి జోహార్లు

నవతెలంగాణ-బయ్యారం



మండల పరిధిలోని కోయగూడెం గ్రామానికి చెందిన సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు వజ్జ మంగపతి మొక్కజొన్న పైరు వద్దకు వెళ్ళి వస్తూ హఠాన్మరణం చెందాడు. ఆయన మృతదేహంపై పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, ఇతర నాయకులు ఎర్ర జండాను కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ పీడిత ప్రజల పక్షాన మంగ పతి చివరి శ్వాస దాకా నిలబడ్డాడని, కోయగూడెంలో నిజాయితీగల పార్టీ కార్యకర్తగా పనిచేశాడని అన్నారు. అనేక మంది పదవుల కోసం, పైసల కోసం వెంప ర్లాడుతూ బూర్జువా పార్టీలకు అమ్ముడు పోతున్న ఈ రోజుల్లో ఎన్నో ఆటుపోట్లను తట్టుకొని ఎర్రజెండాను విడువకుండా కొనసాగిన గొప్ప ఆదివాసీ కార్యకర్త అని అన్నారు. ఆయన ఆశయాల బాటలో ముందుకు సాగాలని, అదే ఆయన అర్పించే ఘననివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ రామగిరి బిక్షం, పార్టీఏజెన్సీ మండల కార్యదర్శి సనప పొమ్మయ్యమాజీ యంపీటీసీ పూనెం లింగయ్య, పార్టీ నాయకులు సూర్నపాక రాంబాబు, తాటి అచ్చయ్య, పూసం మంగపతి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-బయ్యారం

పెద్ద చెరువు నీళ్లను ఇష్టానుసారంగా వృథా చేస్తున్న ఇరిగేషన్ అధికారుల పై వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో గురువారం తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌కు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షుడు రామగిరి భిక్షం మాట్లాడుతూ వేసంగి ప్రారంభంలో బయ్యారం పెద్ద చెరువులు సుమారుగా 10 అడుగులు నీళ్లు ఉన్నాయని, రైతులు రెండవ పంట సాగు కోసం తూములు వదలాలని ఇరిగేషన్ అధికారులను అడిగితే రెండవ పంట సాగుకు నీళ్లు సరిపోవు పశువులకు, పంటలకు నీళ్లు ఉండాలని మాట్లాడిన ఇరిగేషన్ అధికారులు ఇప్పుడు చేపలు పట్టేవాళ్లతో కుమ్మక్కై గత పది రోజుల నుండి నీళ్లను వృథాగా వదిలేయడం రైతులు, పత్రికా విలేకరులు ప్రశ్నించిన ఇరిగేషన్ అధికారులు స్పందించకపోవడం, బాధ్యత లేని ఇరిగేషన్ అధికారుల పై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పివైఎల్ రాష్ట్ర నాయకులు తుడుము వీరభద్రం, జెర్రిపోతుల బుచ్చయ్య, కూనూరు యుగంధర్, మహేష్, రెడ్డి మల్ల విశ్వనాథం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.







## బ్రిడ్జి సైట్‌ను పరిశీలించిన అధికారులు



**నవతెలంగాణ-పర్వతగిరి**

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని రోళ్ళకల్ వద్ద బ్రిడ్జి సైట్‌ను పంచాయతీరాజ్ (ఎస్.ఈ) రఘువీరారెడ్డి, ఈ.ఈ శంకరయ్య, కాంట్రాక్టర్ రవీందర్ గురువారం పరిశీలించారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద బ్రిడ్జి కం చెక్ డ్యాం నిర్మించనున్నట్లు తెలిపారు. దీని నిర్మాణంతో రాయపర్తి, పర్వతగిరి మండలాల ప్రజలకు రోడ్డు మార్గం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డి.బాబురావు, ఏఈ కిరణ్ కుమార్, స్థానికులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**నవతెలంగాణ-పర్వతగిరి**

రాష్ట్ర ప్రభుత్వం పేదప్రజల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు ను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కమల, బూరుగుమళ్ల సర్పంచ్ ఎదుదొడ్ల ఇందిర అన్నారు. మండలంలోని బూరుగుమళ్ళ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ ఇందిర, ఎంపీపీ కమలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు పథకం ద్వారా కంటి సమస్యలు ఉన్న ప్రతిఒక్కరూ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, నాయకులు ఎలికట్ట వేణు జనార్ధన్ రెడ్డి, చింతల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, రాజశేఖర్, దామోదర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వైద్య బందం, వైద్య సిబ్బంది, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, మల్టీపర్పస్ వర్కర్లు పాల్గొన్నారు.

## ఆలయానికి ఎల్ఈడీ బల్బుల బహుకరణ



**నవతెలంగాణ-పరకాల**

పట్టణంలోని శ్రీ భవాని కుంకుమేశ్వర ఆలయానికి గురువారం పట్టణానికి చెందిన ముప్పిడి సూచిత -శ్యాంసుందర్‌రెడ్డి దంపతులు 30 ఎల్ఈడి బల్బులు బహూకరణ చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ గంద వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్యాంసుందర్ రెడ్డి- సూచిత దంపతులు ఆలయానికి బల్బుల బహూకరణ చేయడం అభినందనీయం అన్నారు. ఈ బల్బులను ఇటీవల ఆలయ ప్రాంగణంలో షెడ్ల నిర్మాణం లో కరెంటు వైర్లతో సహా ఫిట్టింగ్ చేయించడం జరిగిందన్నారు .ఈ కార్యక్రమంలో బహుకరణ చేసిన దంపతులు తో పాటు ఆలయ పూజారి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి



**నవతెలంగాణ-నల్లబెల్లి**

మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణములో గురువారం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పురం బద్రీనాథ్ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీ రాములు చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలను ఎంతోఘనంగా నిర్వహించారు. అనంతరం బస్టాండ్ ఆవరణంలోని ప్రయాణికులకు, వృద్ధులకు పండ్ల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గందే శ్రీనివాస్ గుప్తా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల ఉపాధ్యక్షుడు గంగిశెట్టి నాగభూషణ్, కోశాధికారి శివరాత్రి శ్రీనివాస్, సంఘ బాధ్యులు మురికి మనోహర్, రవీందర్, నీల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, పురం సతీష్, శివప్రసాద్, పూర్ణచందర్, చంద్రమౌళి, వెంకటేష్, కిరణ్‌లు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

**నవతెలంగాణ-మట్టెవాడ**

నేడు ప్రపంచంలో మహిళలు అన్ని రంగాలలో దూసుకుపోతున్నారని అలాంటి మహిళలను గౌరవిస్తూ వారికి అనారోగ్య సమస్యలు తలెత్తితే వైద్యం అందించే విధంగా ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళ మెల నిర్వహిస్తున్నట్లు హనుమకొండ జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాంబశివరావు తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా హెచ్ఐవీ/ఎయిడ్స్ నియంత్రణ నివారణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఐఎంఏ సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ఎండి.యాకూబ్‌పాషా, వరంగల్ ఎంజీఎం సూపరింటెండెంట్ వి చంద్రశేఖరరావు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఉమాశ్రీ, వాణిశ్రీ, డాక్టర్ శిరీష, డాక్టర్ మానస, డాక్టర్ సనత్ కుమార్, డాక్టర్ హిమబిందు, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ స్వప్న మాధురి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## దళితులను ప్రభుత్వం ఆదుకోవాలి

**నవతెలంగాణ-నల్లబెల్లి**


మండలంలోని మేడపల్లి, రాంపూర్ జంట గ్రామాల అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యక్రమాల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఉడుగుల సునీత ప్రవీణ్ గౌడ్, జడ్పిటిసి పెద్ది స్వప్న కు అర్హులైన దళితులకు దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్, మూడు ఎకరాల భూమి అందించి ప్రభుత్వం ఆదుకోవాలని వినతితో కూడిన పత్రాలను అందించారు. ఈ కార్యక్ర మంలో సంఘం ములుగు సుదర్శన్, అధ్యక్షుడు మామిడిపల్లి సంపత్, ప్రధాన కార్యదర్శి మంద నరేష్, కోశాధికారి మందనరసయ్య, ఉపాధ్యక్షుడు శాంత రాసి రవి, కుమార్, సంపత్, రాజు, రాము, పాల్గొన్నారు.

## సౌత్ సెంట్రల్ జోన్ జోనల్ మేనేజర్ కలిసిన నాయకులు

**నవతెలంగాణ-శాయంపేట**

భారతీయ జీవిత బీమా సంస్థ సౌత్ సెంట్రల్ జోన్ కు నూతనంగా జోనల్ మేనేజర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన ఎలికె.శ్యాంసుందర్ ను భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సంఘ్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జోనల్ మేనేజర్ శ్యాం సుందర్ మాట్లాడుతూ సౌత్‌సెంట్రల్ జోనును దేశంలోనే మొదటి స్థానానికి తీసుకురావడానికి ప్రతిఒక్కరుకృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ జోన్ అధ్యక్షులు మాడభూషని ఫణీంద్ర కుమార్, గౌరవాధ్యక్షులు పిన్నింటి సంపత్ రావు, కోశాధికారి సత్యనారాయణరెడ్డి, జాయింట్ సెక్రెటరీ భాస్కర్ రెడ్డి, సభ్యులు లక్ష్మణ్ రెడ్డి, కిషోర్ చంద్, ఆంథోని పాల్గొన్నారు.

## చల్లాకు ఓటమి రుచిచూపిస్తా : మొలుగూరి



**నవతెలంగాణ-నడికూడ**

పరకాల ఎమ్మెల్యే ధర్మారెడ్డికి ఓటమిని చూపిస్తానని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు మొలుగూరి బిక్షపతి అన్నారు. మండలంలోని కంఠాత్మకూర్‌లో గురువారం శక్తి కేంద్ర ఇన్చార్జ్ ఎరుకల దివాకర్ ఆధ్వర్యంలో బూత్ స్థాయి శక్తిని పెంపొందించేందుకు బూత్ కమిటీలను బలోపేతం చేసేందుకు గ్రామాల్లో బూత్ కమిటీలను వేయడం జరిగింది. ఈ సమావేశానికి పరకాల క్లస్టర్ ఇంచార్జ్, పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణలో బిజెపి అధికారమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర మొత్తం మీద కార్నర్స్ మీటింగ్స్ నిర్వహించడం జరిగిందని, అనుకున్న దానికన్నా ఎక్కువని కార్నర్ మీటింగ్లు విజయవంతమైనా యని ఈ సందర్భంగా తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో దేశంలో గద్దె ఎక్కడం ఖాయమని పరకాల నియోజకవర్గంలో బిజెపి ఎమ్మెల్యే గెలవడం ఖాయమని వాగ్దానం చేశారు. తాను ఎంతోమంది ఎమ్మెల్యేలను గెలిపించానని, పరకాల ఎమ్మెల్యే ను ఓడించే వరకు నిద్రపోయేది లేదని హెచ్చరించారు. పరకాల ప్రజలకు సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన తర్వాతనే పరకాలలో ఎన్నికల సమయంలో ఓట్లు అడిగే నైతిక బాధ్యత ఉంటుందని, ప్రజలు బిఆర్ఎస్ కు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరకాల కౌన్సిలర్ ఆర్పీ జయంతిలాల్, బిజెపి నాయకులు బండి రాజేందర్, బండ్ల వేణు, మేడిపల్లి లక్ష్మణ్, పల్లెబోయిన రాజు, సర్వాపూర్ ఉపసర్పంచ్ దండు సురేష్, మారబోయిన శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నామమాత్రంగా సాగిన మండల సభ




**నవతెలంగాణ-దామెర**

దామెర మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కాగితాల శంకర్ అధ్య క్షతన ఏర్పాటు చేసినారు. దా మెర సర్పంచ్ శ్రీరామ్ రెడ్డి ముం దుగా కలుగజేసుకొని మాట్లాడుతూ గ్రామపంచా యతీ భవనాన్ని అఖిలపక్షం తీర్మానించిన చోట కాకుండా మరోచోట ఏర్పాటు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. దీనితో సభలో కొద్దిసేపు గందరగోళ పరిస్థితి ఏర్పడినది కొద్దిసేపటి తర్వాత అధికారులు తమ నివేదికలను సభకు సమర్పించారు. ఆయా శాఖల అధికారులు తమ నివేదికలను చదివివినిపించారు. ఈ సందర్భంలో దామెర సర్పంచ్ శ్రీరాం రెడ్డి కలుగజేసుకొని దామరలో నీటిని సరిగా ఇవ్వడం లేదని లీకేజీలు చాలా ఉన్నాయని వీటిని పూర్తి చేయాలని వివరించారు. వీటిపై డిఇ వివరణ ఇస్తూ పైప లైను లీకేజీలు సరి చేస్తామని చెప్పారు.


ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కల్పనా కష్ణమూర్తి, వైస్ ఎంపీపీ జాకీర్ అలీ ,ఎంపీటీసీ రామకష్ణ,ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఎమ్మార్వో రియాజుద్దీన్, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

# అసమర్థ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి : ఎమ్మెల్యే పెద్ది

### తెలంగాణకు రూపాయి సాయం తీసుకురాలేదు

### చిల్లర రాజకీయాలకే పరిమితం..

### కేంద్ర మంత్రికి ఎమ్మెల్యే బహిరంగ లేఖ



**నవతెలంగాణ-నర్సంపేట**

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఈ ప్రాంత బిడ్డగా కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రూపాయి సాయం తీసుకరాలేకపోగా చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నాడని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ధ్వజమెత్తారు. ఈ మేరకు కిషన్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో ..కేంద్రమంత్రిగా ఉన్న మీరు ఆ బాధ్యతలు మరిచి అడ్డగోలు చిల్లర విమర్శలకే పరిమితమయ్యారు తప్ప ఏనాడూ తెలంగాణ ప్రయోజనాల కోసం పనిచేయలేదు. నాడు తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ కోసం రాజీనామా చేయకుండా పారిపోయాసినట్టుగానే నేడు కేంద్రమంత్రిగా ఉండి కూడా తెలంగాణాకు ఒక్క రూపాయికి కూడా తేలేక ఒక అసమర్థునిగా మిగిలిపోతున్నారు. పక్క రాష్ట్రాలకు కేంద్రం నిదులిస్తుంటే పట్టించుకోకుండా సిగ్గులేకుండా ఇక్కడ రాజకీయాలు చేస్తున్నారని తెలంగాణ ప్రభుత్వం గోదావరి వరదల సమయంలో రూ.1,000కోట్ల సహాయాన్ని అడిగితే ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని హైదరాబాద్‌లో భారీవర్షాలతో వరదలొస్తే బండిపోతే బండిఇస్తాం అంటూ డంబాచారాలు పలికి అర్థరూపాయి సాయం కూడా చేయలేకపోయారని దుయ్యబట్టారు. వరంగల్ జిల్లాలో గతఏడాది జనవరిలో వడగల్ల వాన సృష్టించిన విధ్వంసానికి రైతులు తీవ్రంగా నష్టపోతే తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ నష్టపోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడి అందించి ఆదుకుంది. తెలంగాణకు ప్రతీ విషయంలో మొండిచెయ్యి చూపుతారు కానీ బీజేపీ పాలిత రాష్ట్రాలకు మరియు ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు మాత్రం అడక్కుండానే నిదులు ఇస్తూ మీ ప్రభుత్వం వక్రబుద్ధిని చాటుకున్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని వరదసాయం అడిగితే మొండి చేయి చూపించిన మోదీ సర్కార్..బీజేపీ పాలిత.. ఎన్నికలున్న ఐదు రాష్ట్రాలకు రూ.1,816.16కోట్లను ప్రకతి వైపరీత్యాల సహాయనిది కింద కేటాయించింది మోదీ సర్కారు.. గోదావరి వరదల సమయంలో మాకు రూ.1000కోట్లు వరద సాయం ఇవ్వాలని తెలంగాణ సర్కారు కేంద్రాన్ని అడిగింది..ఒక్కరూపాయి కూడా మంజూరు చేయని బీజేపీ ప్రభుత్వం కర్ణాటక రాష్ట్రానికి రూ..941.04కోట్లు, మేఘాలయ రాష్ట్రానికి రూ.47.33కోట్లు,అస్సాం కు రూ.520.466కోట్లు, హిమాచల్ ప్రదేశ్‌కు 239.31కోట్లు మంజూరు చేసింది..తెలంగాణ పై బీజేపీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను చూపుతుంది. తెలంగాణను అభివద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనను చూసి ఓర్వలేక చిల్లర మల్లర విమర్శలు చేస్తూ అధికార వాంఛతో అడ్డదారులు తొక్కుతున్నారని దమ్ముంటే తెలంగాణకు రావాల్సిన నిదుల గురించి కేంద్రంలోని మీ మోదీ ప్రభుత్వంతో మాట్లాడాలని సవాల్ విసిరారు. చేతనైతే తెలంగాణకు విపత్తు సాయం తెచ్చి మాట్లాడండి,మీ వికత రాజకీయ క్రీడలను ప్రజలు గమనిస్తున్నారు.. మీ కుట్రలను తెలంగాణ సమాజం తిప్పికొడుతుంది.. ప్రజలే మీకు సరైన బుద్ధి చెబుతారు..ఈ ప్రాంత ప్రజల ఓట్లతో కేంద్రమంత్రి అయిన మీరు, ఈ ప్రాంత ప్రజల అవసరాలను విస్మరించి నిస్సిగ్గుగా చిల్లర రాజకీయాలను చేయటం హేయమైన చర్య. దీనికి మూల్యం చెల్లించుకోకతప్పదంటూ ఈ లేఖ ద్వారా ఎమ్మెల్యే హితవు పలికారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : ఎంపీపీ



**నవతెలంగాణ-సంగెం**

విశ్వంలో మేమున్నామంటూ మహిళలు అన్ని రంగాల్లో సగానికి పైగా ఉన్నత స్థానాలను సాధించి,ముందుకు నడవాలని ఎంపీపీ కందగట్ల కళావతి అన్నారు. మండలంలోని మొండ్రాయి గ్రామంలో , మొండ్రాయి డెవలప్మెంట్ ఫోరం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఆడపిల్ల పుడితే లక్ష్మీదేవత పుట్టిందనే కాలంలోకి వచ్చామని, సమాజంలో స్త్రీలుఎంతో గౌరవప్రదమైన శాఖల్లో పనిచేస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. మహిళలు నేల విడిచి నింగికెగిసి ఎన్నో అంతరిక్ష పరిశోధనలుచేసి తమకు ఎదురులేదని నిరూపించార న్నారు. కార్యక్రమ నిర్వహణ కోసం ఏండిఎఫ్ బృందం పాటుపడిన తీరును సభాముఖంగా అభినందిం చా రు. ఈ కార్యక్రమ నిర్వహణ కోసం అమెరికాలో ఉన్నమొండ్రాయివాసి ముస్కు క్రాంతి ఆర్థిక సహాయం అందించినందుకు అభినందించారు. మాట్లాడుతూ మనఊరి యువకులు ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించడంఅభినందనీయమన్నారు. మహిళలకు క్రీడలను నిర్వహించడానికి సహకరించిన శ్రీరత్న కరస్పాండెంట్ ప్రిన్సిపల్ మచ్చిక వెంకటేశ్వర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొండ్రాయి డెవలప్మెంట్ ఫోరం నిర్వాహకులు కక్కెర్ల వీరస్వామి,లక్క నరేష్,గుర్రం రాజశేఖర్‌లతో పాటు ఎంపీటీసీ కొనుకటి రాణి మొగిలి,ఏఎన్ఎం నిర్మల జ్యోతి,హై స్కూల్ ఇన్చార్జి హెడ్మాస్టర్ లక్ష్మణ్, ఏపీఎం కిషన్,సీసీ కుమారస్వామి,మహిళా సంఘం అధ్యక్షులు, వివో సంఘం అధ్యక్షులు, ఆశా కార్యకర్తలు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులు, అధికారులు సమన్వయంతో మెలగాలి



**నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ**

ఆటో కార్మికులు, అధికారులు సమన్వయంతో మెలుగుతూ ముందుకుసాగాలని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. గురువారం అంబేద్కర్ భవన్‌లో జరిగిన ఆటోకార్మికులు ఉన్నతా ధికారులతో ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అధికారులందరూ ఆటో కార్మికులకు తోడ్పాటుగా ఉండాలని ముఖ్యమంత్రి కెసిఆర్ చేయూతనివ్వడం జరిగిందన్నారు. గురువారం మూడు గంటలపాటు నిర్వహించిన అవగాహన సదస్సు లో పోలీస్, ట్రాఫిక్, ఆర్టీసీ, ఆర్టిఏ, లేబర్, సహకార రంగం నుండి పాల్గొన్న ఉన్నతాధికారులను మా ఆటో కార్మికులతో సమన్వయంగా ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి ఆటోడ్రైవర్ల సమస్యలను ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడంతోపాటు అధికారులకు ఉన్న సమస్యలను పరస్పర అవగాహనను కల్పించడం జరిగిందన్నారు. ఏప్రిల్ మాసంలో ప్రైవేట్ ఫైనాన్సర్ల నుండి ఆటో కార్మికులకు విముక్తి కోసం డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు సహ కారంతో 100 మందిఆటో కార్మికులకు లోన్లను ఇప్పిచ్చే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు, గృహలక్ష్మి పథకంలో కొంతశాతం మా ఆటో కార్మికులకు ఇచ్చి వారినీ ఆర్థికంగా ముందుకు తీసుకు పోవడానికి తన తోడ్పాటు ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్, హనుమకొండ జిల్లాకలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అడిషనల్ డీసీపీ కె.పుష్ప , హనుమకొండ జిల్లా డిటిసి పురుషోత్తం, వరంగల్ జిల్లా ఆర్టీవో అఫ్రీన్ సిద్ధిఖీ ,వరంగల్ జిల్లా ఆర్ఎం టిఎస్ఆర్టిసి శ్రీలత, లేబర్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ కొల ప్రసాద్, హనుమకొండ ఆర్టిఓ వాసుచంద్ర, ట్రాఫిక్ ఏసిపి మధుసూదన్ , కల్పలత సూపర్ బజార్ చైర్మన్ వర్ధమాన్ జనార్ధన్ , కల్పలత సూపర్ బజార్ ఎం.డి జగన్మోహన్ రావు , స్థానిక కార్పొరేటర్ నల్ల స్వరూపరాణి, త్రిచక్ర పొదుపు సంఘం అడ్వైజర్ రవీందర్ రెడ్డి , ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు



**నవతెలంగాణ-సుబేదారి**

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక చైర్మన్ ,మంత్రి శ్రీనివాస్ గౌడ్ జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా టీజీవో అసోసియేషన్ కో-ఆర్డినేటర్ ఎన్నమనేని జగన్ మోహన్ రావు తెలిపారు. జన్మదినం సందర్భంగా టీ జీ వో ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు గురు వారం జగన్మోహన్ రావు అధ్యక్షతన హనుమకొండ టీ జీ వో భవన్‌లో సమావేశమై మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ జన్మదినోత్సవ వేడుకలను కేక్‌కట్ చేసి హదయ పూర్వక అభినందనలు తెలియచేసారు. తదనంతరం మల్లికాంబ మనోవికాస కేంద్రంలో మానసిక వికలాంగులకు పండ్లను, మిఠాయిలను, సహృదయ అనాథ వృద్ధాశ్రమంలో అనాథ వృద్ధులకు ప్రత్యేక భోజనం, పండ్లు పంపిణీ చేసి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగాజగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఉద్యోగుల సమస్యలను సీఎంకు చేరవేసే వారధిగా, కీలక భూమికను పోషిస్తున్నారన్నారు. ఎల్లప్పుడూ అధికారులకు ఆత్మస్థైర్యాన్ని కలిగిస్తూ తెలంగాణ అభివృద్ధిలో అధికారులను మమేకం చేస్తూవారి హక్కుల పరిరక్షణకు నిరంతరం పాటుపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిజిఓ జనగామ జిల్లా అధ్యక్షులు అంజద్ అలీ, హనుమకొండ జిల్లా కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, వరంగల్ కార్యదర్శి శ్రీ ఫణి కుమార్, రాష్ట్ర కార్యదర్శులు కిరణ్ కుమార్ మరియు రాజేష్ కుమార్, కోశాధికారి ఈగ వెంకటేశ్వర్లు, నాగ నారాయణ, సబ్ రిజిస్ట్రార్ సంపత్ కుమార్, సంజీవరెడ్డి, జీవ రత్నం, వెంకటేశ్వరరావు, ప్రసాద్ రావు, మాధవ రెడ్డి, అజహర్ షరీఫ్, రాంచందర్ రావు, రిటైర్డ్ అధికారుల సంఘం ఉపాధ్యక్షులు హసన్, నాయకులు శేషు, రవీంద్ర, సుధీర్ గౌడ్, రఘుపతి రెడ్డి, పాక శ్రీనివాస్, రవి, గులాం ఎజ్దాని, అజారుద్దీన్, వివిధ శాఖల జిల్లా అధికారులు ,గెజిటెడ్ అధికారులు పాల్గొన్నారు.

# ఏకశిల ఈటెక్నో, సీబీఎస్ఈ క్యాంపస్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం






**నవతెలంగాణ-వర్ధన్నపేట**

సీజనల్ ఆరోగ్య సమస్యల్ని పురస్కరించుకొని ఖమ్మం హైవేలోని ఏకశిల సిబిఎస్ఇ అండ్ స్టేట్ స్కూల్స్‌లో ఏకశిల ఇ టెక్నో స్కూల్‌లో గురువారం ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించామని అడ్మిన్ ఇంచార్జీ ఎండి.బాబా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకశిల విద్యా సంస్థల చైర్మన్, ఏకశిల చా రిటబుల్ ట్రస్ట్అధినేత డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి ఆదేశాల మేరకు వాతావరణం లో మార్పుల వలన, కాలుష్యం ప్రభావం వలన రోగనిరోధక శక్తి బాగాతగ్గి, అనారోగ్యానికి గురవుతున్నామని, పౌష్టికాహారం తీసుకుంటూ తగినవ్యాయామం చేస్తూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని హితవు పలికారు. ఏకశిల చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభించిన నాటి నుండి ఇవ్వటం అనేది ఒక గొప్ప వరమని తర్వాతి తరాలకు తెలియ చెపుతూ, అనాథ, వద్ధ ఆశ్రమాలల్లో పండ్లు, ఆహార సామాగ్రి, దుస్తులు వితరణ చేస్తూ, వికలాంగులకు అవసరమైన పరికరాలు అందిస్తూ మా వంతు బాధ్యత వహిస్తున్నామన్నారు.

అనంతరం పర్కికహాస్పిటల్ నుండి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్‌రెడ్డి ఎంఎస్ ఈఎన్‌టీ గోల్డ్ , డాక్టర్ వర్షారెడ్డి, టీడీఎస్ దర్శన్ హాస్పిటల్ నుండి డాక్టర్ దూలం ప్రవీణ్ క్యాంప్ కో-ఆర్డినేటర్, డాక్టర్ శ్రావణి ఆప్తమాలాజిస్ట్, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ కూనూరు రవి కిరణ్‌లు ఆరోగ్య ప్రాముఖ్యత గురించి ప్రసంగించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగిన ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 529 మంది పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు , పాఠశాల సిబ్బంది పాల్గొని. ఉచితంగా చెవి, ముక్కు, గొంతు, దంతాలు, కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మెడిసిన్ అందించినట్లు తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న కొద్ది మంది విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఫస్ట్ ఎయిడ్ ఇన్ చార్జెస్ ఎల్. అమర్, సుజాత, స్కూల్ సిబ్బంది వెనిశెట్టి అమర్ నాథ్, అరుణ్, ఎం. కుమారస్వామి,రజనీకర్, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## యువకుడి ఇంటి ఎదుట మహిళ నిరసన



**నవతెలంగాణ-వేలేరు**

భర్త చనిపోయి ఒంటరిగా ఉంటున్న మహిళను యువకుడు మాయ మాటలు చెప్పి లోబర్చుకుని ఆమె వద్ద నుండి సూమారు రూ.15లక్షలు తీసుకుని ఇప్పుడు మోహం చాటేశాడని బాధిత మహిళ యువకుడి ఇంటి ముందు నిరసన చేపట్టిన ఘటన మండలంలోని ఎర్రబెల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. భాదిత మహిళ తెలిపిన వివరాల ప్రకారం హన్మకొండ జిల్లా వేలేరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామానికి చెందిన ముత్తోజు అజయ్ అనే యువకుడు గత నాలుగేళ్ల క్రితం నుండి తనకు పరిచయమై మాయ మాటలు చెప్పి తనను కొత్తకొండ దేవాలయం లో గత రెండేళ్ల క్రితం పెళ్లి చేసుకున్నాడని తెలిపింది. అప్పటి నుండి మేమిద్దరం కలిసే ఉంటున్నామని అన్నారు. మాకు పెళ్లి జరిగిన తర్వాత నేను అజయ్ స్వగ్రామంలో రూ.15 లక్షలతో సోంతంగా ఇళ్ల నిర్మించుకున్నానని తెలిపారు. ఆయన తన చెల్లిపెళ్లి తర్వాత నన్ను ఇంటికి తీసుకువెళ్లి తనతో పాటు ఉంటానని నమ్మించాడని అన్నారు. ఇప్పుడు గత నాలుగైదు నెలలుగా తనతో కలిసి ఉండటం లేదని నేను గత 10రోజుల క్రితం ఎర్రబెల్లి గ్రామానికి వస్తే నన్ను అజయ్ కుటుంబ సభ్యులు తీవ్రంగా కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం నేను ఎర్రబెల్లి గ్రామ సర్పంచ్ వద్దకు వెళ్లి తన సమస్య వివరించడంతో ఈనెల 19 న పెద్ద మనుషుల ఆధ్వర్యంలో పంచాయతీ నిర్వహించుకుంటామని ఇరువర్గాల వ్యక్తులం సర్పంచ్ కు తెలిపామని అన్నారు. గత నాలుగైదు రోజులుగా అజయ్ సైదాపూర్ లోని తన ఇంటి వద్దకు వచ్చి తనను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని తెలిపారు. దీంతో అజయ్ వేధింపులు భరించలేక నేను ఎర్రబెల్లి గ్రామంలో ఉన్న అజయ్ ఇంటికి వచ్చి ఆందోళన చేస్తున్నట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న వేలేరు పోలీసులు గ్రామానికి చేరుకుని మహిళతో మాట్లాడి ఆమెకు న్యాయం చేస్తామని హమీ ఇచ్చి అక్కడి నుంచి ఆమెను పంపించివేశారు.

## మాస్టర్జీ డిగ్రీ, పీజీ కళాశాలలో ప్లేస్‌మెంట్ డ్రైవ్

### 50 మంది విద్యార్థులు ఎంపిక

**నవతెలంగాణ-హన్మకొండ**

హనుమకొండ లోని మాస్టర్ జీ డిగ్రీ, పీజీ కళాశాలలో జరిగిన ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 50 మంది విద్యార్థులు ఎంపిక అయినట్లు మాస్టర్జీ విద్యా సంస్థల చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మెడిఅసిస్ట్ కంపెనీ నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో 50 మంది విద్యార్థులు ఎంపిక కావడంపై కళాశాల అకడమిక్ డైరెక్టర్ సంగంరెడ్డి అచుత్‌రాజ్ యాదవ్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రోలరాం ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఏడాది 2022-23 విద్యా సంవత్సరంలో ఇప్పటి వరకు 183 మంది విద్యార్థులు వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించినట్లు ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సాహిత్య తెలిపారు. జెన్‌ప్యాక్, హెచ్‌అండ్‌హెచ్ కంపెనీ, వేదిక్ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, కాన్స్‌ట్రిక్స్ మరికొన్ని కంపెనీల్లో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు అభిస్తున్నాయని పేర్కొన్నారు.

## శుభకార్యానికి వెళతూ... అనంత లోకాలకు

### పుష్‌పుల్ ట్రైన్ నుండి జారిపడి ఆర్ఎంపి వైద్యుడి భార్య మృతి



**నవతెలంగాణ-శాయంపేట**

వివాహ శుభకార్యానికి హాజరయ్యేందుకు పుష్‌పుల్ ట్రైన్‌లో హైదరాబాద్‌కు బయలుదేరిన ఆర్ఎంపీ వైద్యుడి కుటుంబం చర్లపల్లి రైల్వేస్టేషన్ వద్ద దిగుతుండగా ఆర్ఎంపి ప్రభాకర్ భార్య సంధ్య ట్రైన్ కింద పడిమృతిచెందారు. ఆమెను రక్షించేందుకు ప్రయత్నించిన ఆర్ఎంపి ప్రభాకర్ కాలు ఫ్రాక్చర్ కావడంతో చికిత్స నిమిత్తం శ్రీకర్ హాస్పటల్‌కు తరలించారు. ఈ ఘటన గురువారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం శాయంపేటకు చెందిన ఆర్ఎంపి వైద్యుడు రాచర్ల ప్రభాకర్ తన కుటుంబ సభ్యులతో కలిసి వివాహ శుభకార్యానికి హాజరయ్యేందుకు పుష్‌పుల్ ట్రైన్‌లో హైదరాబాద్ కు బయలుదేరారు. చర్లపల్లి వద్ద ఒకరి తరువాత ఒకరు ట్రైన్ దిగుతుండగా సంధ్య ట్రైన్ నుండి దిగబోతున్న సమయంలో ఒక్కసారిగా ట్రైన్ కదలడంతో ట్రైన్ కింద పడిపోయింది. ఆమె వెనుకనే ఉన్న ప్రభాకర్ ఆమెను రక్షించబోయి ట్రైన్ కింద పడిపోయాడు. సంధ్య అక్కడికక్కడే మరణించగా, ప్రభాకర్‌కు కాల్‌ఫ్రాక్చర్ అయింది. రైల్వే సిబ్బంది, అక్కడే ఉన్న ప్రయాణికుల సహకారంతో ప్రభాకర్‌ను రక్షించి ఈసీఐఎల్ ప్రాంతంలోని శ్రీకర్ హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం తరలించారు. శుభకార్యానికి హాజరయ్యేందుకు వెళ్తూ సంధ్య అనంతలోకానికి వెళ్లిపోయిందని కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు మిన్నంటాయి. శాయంపేట గ్రామీణ వైద్యుడిగా మంచిపేరున్న ప్రభాకర్ రైలు ప్రమాదంలో అతని భార్య సంధ్య మరణించందని, అదే ప్రమాదంలో ప్రభాకర్కు కాలుఫ్యాక్చర్ అయిందన్న సమాచారం తెలియడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## వాడి వేడిగా సర్వసభ్య సమావేశం

**నవతెలంగాణ-నల్లబెల్లి**

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఉడుగుల సునీత అధ్యక్షతన వాడీవేడిగా జరిగింది. ఈ కార్యక్రమానికి మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, గ్రామాల సర్పంచ్‌లు, మండల అధికారులు పాల్గొని మండలంలో జరిగిన అభివద్ధి, జరగవలసిన అభివృద్ధి పనుల గురించి చర్చిస్తుండగా సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామ పంచాయతీలకు రావలసిన బిల్లులను ఇవ్వకుండా గ్రామ పంచాయతీల పాలన ఎలాజరుగుతుందని, గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు ఎలా ఇవ్వగలుగుతామని అధికారులను నిలదీశారు.అప్పులు తీసుకొచ్చి అధికారులు చెప్పిన విధంగా స్మశానవాటికలు, డంపింగ్ యార్డులు, గ్రామ అభివద్ధి పనులు ఎన్నో చేశామని ఇప్పుడు అప్పులు కట్టలేక అనేక అవస్థలు పడుతున్నామని తెలిపారు. కాక జెడ్పిటిసి పెద్ది స్వప్న చొరవ తీసుకొని సకాలంలో వచ్చే విధంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తో మాట్లాడి తెలుపుతానని హామీ ఇవ్వగా సభ కొనసాగించారు. వ్యవసాయ శాఖ అధికారి వివరణ ఇవ్వగా రంగాపురం సర్పంచ్ చీకటి ప్రకాష్ మండలంలో మిర్చి ఎక్కువగా పండించే గ్రామాలలో రంగాపురం, నందిగామ, రేలకుంట ఇతర గ్రామాలలో నల్లి దోమ, ఇతర చీడపీడల బారినపడి పంటలు పూర్తిగా నాశనం అయ్యాయని వీటి నివారణ గురించి ఎటువంటి చర్యలు చేపట్టారు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని అధికారులను నిలదీసి అడగగా అధికారులు ఎటువంటి సమాధానం చెప్పకుండా దాటవేశారు.

నీటిపారుదల శాఖకు సంబంధించి మాట్లాడుతూ రైతులకు రెండు పంటలకు అందిస్తున్న సాగునీటిని పాకాల రంగా చెరువు ప్రాజెక్టు ద్వారా ప్రతి హెక్టార్కు సరిపడా అందిస్తున్నామని తెలుపగా కొందరు ప్రజా ప్రతినిధులు చివరి ఆయకట్టు ప్రాంతాలలో సరిగా కాలువలు లేక అందడం లేదని తెలిపారు. విద్యా రంగానికి సంబంధించి మన ఊరు మనబడి మండలంలోని 16 పాఠశాలల్లో నిర్వహించగా ఇప్పటివరకు పూర్తయిన పాఠశాలల బిల్లులు రాలేదని కొండైలుపల్లి సర్పంచ్ మోహన్ రెడ్డి, రేలకుంట సర్పంచ్ రత్నాకర్ రావు అధికారులకు తెలుపగా మన ఊరు మన బడి ఏఈ ని వివరణ ఇవ్వమని తెలుపగా ఏఈ రాలేదు అనడంతో ఫోన్లో మాట్లాడి పూర్తి డబ్బులు వచ్చే విధంగా చేస్తామని, మండలంలోని మన ఊరు మనబడి పాఠశాలల్లో పనులను సకాలంలో పూర్తి చేయాలని జెడ్పిటిసి పెద్ది స్వప్న అన్నారు. విద్యుత్ శాఖ అధికారి వివరణ ఇవ్వగా మండలంలోని పలు సబ్ స్టేషన్లలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, విద్యుత్ అధికారులకు ప్రజా ప్రతినిధులు ఫోన్లు చేస్తే పొంతనలేని సమాధానాలు చెప్తూ సాకులు తెలుపుతున్నారని అన్నారు. రైతులకు అందించే కరెంటును నాణ్యత పరంగా అందించాలని కోరారు.మండలంలోని కొండాపూర్ గ్రామపంచాయతీ పరిధి రాంనగర్, గణేష్ నగర్ ప్రాంతాలకు మిషన్ భగీరథ నీరు అందడం లేదని ఆ గ్రామాలకు మంచినీటి సౌకర్యం అందించడం కోసం బోర్లు వేయించి ఇంటింటికి నీటిని అందించి గ్రామ ప్రజలను కాపాడాలని జడ్పిటిసి అధికారులను కోరారు. గ్రామాల అభివద్ధి అంశంపై జరిగిన చర్చలో ప్రతి గ్రామంలో 100 శాతం సిసి రోడ్ల నిర్మాణం జరగడానికి మన ఎమ్మెల్యే కషి చేస్తున్నాడని అన్నారు. ప్రతి రోడ్డును నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్మించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్, ఎమ్మార్వో మంజుల, వైస్ ఎంపీపీ గందె శ్రీలత శ్రీనివాస్ గుప్తా, మండల అధికారులు, స్థానిక సర్పంచ్ రాజారాం, సర్పంచులు, ఎంపీటీసీలు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు సత్యపాల్ రెడ్డి పరామర్శ

**శాయంపేట** : మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన న్యూస్ 10 ఎడిటర్ చెన్న రామకష్ణ తల్లి శకుంతల, గట్లకానిపర్తికి చెందిన బూత్ అధ్యక్షుడు నాతి సాగర్ నానమ్మ వరలక్ష్మి అనారోగ్యంతో మృతిచెందగాబాధిత కుటుంబాలను గురువారం బిజెపి రాష్ట్ర నాయకులు చందుపట్ల సత్యపాల్ రెడ్డి సందర్శించి భౌతిక కాయలకు పూలమాలవేసి నివాళులర్పించారు.ఆయన వెంట మండల అధ్యక్షులు గడ్డం రమేష్, నాయకులు రాయరాకుల మొగిలి, నరహరిశెట్టి రామకష్ణ, ఎర్ర రాకేష్ రెడ్డి, పూజారి సాంబయ్య పాల్గొన్నారు.







## స్వయం పాలన దినోత్సవం



**నవతెలంగాణ-లింగాలఘనపురం**

మండలంలోని కుందారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులై విద్యార్థులకు గురువారం పాఠాలు బోధించారు. విద్యార్థులు ఉత్సాహంగా ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయులుగా బి.శ్రావ్య, ఎంఈవోగా డి.స్వప్న, డిఇఓగా ఎం.ఈశ్వర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ కృష్ణ మూర్తి, ఉపాధ్యాయులు భాస్కర్, నవీన్ కుమార్, లావణ్య, జ్యోతి పాల్గొన్నారు.

## బైండోవర్ ఉల్లంఘించినందుకు లక్ష రూపాయలు జరిమానా



**నవతెలంగాణ-గూడూరు**

నాటు సారా, నల్ల బెల్లం కేసులలో ముద్దాయిగా ఉన్న కేసముద్రం మండలం గిర్ని తండాకు చెందిన బానోతు కృష్ణ బైండోవర్ ఉల్లంఘించినందుకు తహసీల్దార్ ముందు హాజరు పరుచగా తహసిల్దార్ ఫరీదుద్దీన్ లక్ష రూపాయలు జరిమానా విధించారు. కాగా గురువారం ముద్దాయి కృష్ణ లక్ష రూపాయలు చలాన్ ద్వారా చెల్లించి రసీదు ఎక్సైజ్ సీఐ బిక్షపతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బుచ్చయ్య, కానిస్టేబుల్ సుధాకర్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**నవతెలంగాణ-పెద్దవంగర**

రామచంద్రు తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఒక రోజు ఉపాధ్యాయులుగా మారి, తోటి విద్యార్థులకు చక్కగా పాఠ్యాంశాలు బోధించారు. ఎంఈఓగా దీవెన, ప్రధానోపాధ్యాయురాలిగా వర్ష, ఉపాధ్యాయులుగా రిషిత, ఐశ్వర్య, చరణ్, యశ్వంత్, వీరేశ్వర్‌లు వ్యవహరించి, ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిట్యాల కాంప్లెక్స్ హెచ్ఎం మడిపెద్ది వెంకన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులన్నారు. విద్యార్థులు చిన్నతనం నుండే పట్టుదలతో చదువుకుని, జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలు వెలికి తీయడానికి దోహదపడతాయన్నారు. పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిక్కాల సతీష్, ఉపాధ్యాయుడు గుర్రం శేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల శ్రద్ధగా ఉండాలి



**నవతెలంగాణ-తొర్రూర్ రూరల్**

గ్రామీణ ప్రాంతాలకు చెందిన గర్భిణి, బాలింత, ఇతర మహిళలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధతో ఉండాలని సర్పంచ్ మోత్కూరి రవీంద్రాచారి, ఐసిడిఎస్ ఏసీడిపిఓ ఇందిరమ్మ కోరారు. గురువారం మండలంలోని గుర్తూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ మహిళ, చిన్న పిల్లలు, అన్ని వర్గాల ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలంటే పండ్లు, కోడిగుడ్లు, పప్పు దినుసులు, ఆకుకూరలు వంటి పోషక ఆహార పదార్థాలను ఎక్కువగా తినాలని కోరారు. అనంతరం కోడిగుడ్లు, వెయింగ్ మిషన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ గౌసియా, ఎంపిటిసి మేరుగు మాధవి రమేష్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి నరేష్, చైల్డ్ వెల్ఫేర్ ప్రతినిధి వెంకటేష్, అంగన్వాడి టీచర్లు విజయలక్ష్మి, మల్లికాంబ, ఏఎన్ఎం రామాంజనేయ దేవి, ఆయాలు, ఆశ వర్కర్లు, గర్భిణీ, బాలింత, మహిళలు, చిన్నపిల్లలు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు 97 శాతం హాజరు

**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం మొదటి పరీక్షకు 97.34 శాతం మంది విద్యార్థులు హాజరైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి బైరి శ్రీనివాస్ గురువారం ఒకప్రకటనలో తెలిపారు. 18 పరీక్షా కేంద్రాల్లో జనరల్ విభాగంలో 3398 మంది విద్యార్థులకు గాను 47 మంది గైర్హాజరై 3445 మంది పరీక్షలకు హాజరైనట్లు, ఒకేషనల్ విభాగంలో 1147 మంది విద్యార్థులకు 75 మంది గైర్హాజరు కాగా 1972 పరీక్షలకు హాజరైనట్లు, రెండు విభాగాల్లో 4592 మందికి గాను 4470 మంది పరీక్షలు రాసినట్లు పేర్కొన్నారు. కాగా జిల్లా కలెక్టర్ సిహెచ్ శివ లింగయ్య దేవరుప్పుల ప్రభుత్వ కళాశాలలో, ఇంటర్మీడియట్ అధికారి బైరి శ్రీనివాస్ స్టేషన్ ఘన్‌పూర్ కళాశాలలోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.

## న్యాయబద్ధంగానే పంపిణీ చేశాం



**నవతెలంగాణ-నర్మెట్ట**

న్యాయబద్ధంగా ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్‌లను పంపిణీ చేశామని నర్మెట్ట ఎమ్మార్వో శ్రీనివాస్ తెలిపారు. బుధవారం రోజున ఎమ్మార్వో కార్యాలయం ఎదుట వెల్దండ గ్రామ నివాసులు డబుల్ బెడ్ రూమ్‌ల ఆశావహులు చేసినట్ ధర్నాలో వెల్దండ గ్రామంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్‌ల లిస్ట్‌లో కొత్తగా ఎలాంటి పేర్లు చేర్చలేదు. ఏలాంటి అవకతవకలు జరగలేదని తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతు గతంలో వెల్దండ గ్రామంలో జరిగిన గ్రామసభలు, ఎమ్మార్వో తీర్మాలను లిస్ట్ ఉన్న డబుల్ బెడ్ రూమ్ లను అర్హుల కు మాత్రమే డబల్ బెడ్ రూమ్ పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.

## ప్రభుత్వ సభ్యత్వాలను సద్వినియోగం చేసుకోవాలి

### సొసైటీ అధ్యక్షులు దుండి వెంకటేశ్వర్లు



**నవతెలంగాణ-దంతాలపల్లి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 18 సంవత్సరాలు నిండిన ముదిరాజ్ యువతకు సభ్యత్వం ఇస్తున్నడంతో ఉమ్మడి కుమ్మరి కుంట్ల, నిదానపురం గ్రామ ముదిరాజులు సద్వినియోగం చేసుకోవాలని కుమ్మరకుంట్ల మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు దుండి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం కుమ్మరి గుంట్ల, గ్రామపంచాయతీ ఆవరణంలో కుమ్మరి కుంట్ల మత్స్య సహకార సంఘం అధ్యక్షులు తెలంగాణ ముదిరాజ మహాసభ జిల్లా ప్రచార కార్యదర్శి దుండి వెంకటేశ్వర్లు మాట్లాడారు. కుమ్మరికుంట్ల, నిదానపురం ముదిరాజుల అందరికీ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి సభ్యత్వాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ముదిరాజుల అందరికీ సభ్యత్వాలు ఇస్తున్నందున ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ చొరవతో ముదిరాజుల అందరికీ సభ్యత్వాలు ఇప్పించుటకై ప్రభుత్వాన్ని ఒప్పించి ప్రతి ఒక్కరికి సభ్యత్వం ఇప్పించే విధంగా ప్రయత్నం చేయటం జరిగింది. అందుకు గాను బండ ప్రకాష్ ముదిరాజ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.కావున ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. సభ్యత్వం తీసుకోవడం వలన ప్రతి ముదిరాజ్ బిడ్డకు ప్రభుత్వమిచ్చే వివిధ సబ్సిడీ పథకాలకు అర్హులుగా నిలుస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షులు చిల్లా రామకృష్ణ ముదిరాజ్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి పాక ధర్మయ్య ముదిరాజ్, చిల్లసాలయ్య ముదిరాజ్, పోల్దాస్ యాకయ్య ముదిరాజ్, గుంటుక మహేష్ ముదిరాజ్,బత్తిని భరత్ ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో రెచ్చిపోతున్న వీధి కుక్కలు



**నవతెలంగాణ-గార్ల**

మండలంలోని వివిధ గ్రామాలలో ఒకే రోజు వీధి కుక్కలు ముగ్గురిని కరిచిన సంఘటనలు మండలంలో గురువారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కోట్యానాయక్ తండాకు చెందిన 6 సంవత్సరాల బాలుడు గుగులోత్ కార్తీక్,పెద్ద కిష్టాపురం గ్రామానికి చెందిన గంగావత్ భద్రి అనే వృద్ధురాలు, ముల్కనూరుకు చెందిన 5 సంవత్సరాల బాలుడు బెల్లం దివ్యంక చక్రవర్తిలకు వీధి కుక్కలు కరవడంతో స్దానిక సిహెచ్‌సి హాస్పిటల్‌లో వైద్య చికిత్స పొందారు.వీధి కుక్కలు కరిచిన ఘటనలో ఇటీవల హైదరాబాదులో ఓ బాలుడు మృతి చెందడం, మరి కొన్ని జిల్లాలలో వీధి కుక్కలు అనేక మందిని గాయపరిచిన ఘటనలతో ప్రజలు భయాందోళనలకు గురి కాగా తాజాగా మండలంలో ఒకే రోజు ముగ్గురిని కుక్కలు తీవ్రంగా గాయపరచడంతో మండల ప్రజలు బెంబేలెత్తున్నారు.అధికారులు స్పందించి వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఐకేపీ వీవోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలి

## కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్



**నవతెలంగాణ-మహబూబాబాద్**

ఐకేపీ విఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. సీఐటీయూ అనుబంధ ఐకేపీ విఓఏ యూనియన్ ఆధ్వర్యంలో మూడు రోజుల టోకెన్ సమ్మె శిబిరాన్ని గురువారం ఆయన తాహసిల్దార్ కార్యాలయం ముందు ప్రారంభించారు. ఈ సందర్భంగా వెలిశాల సుధాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. దేశంలో, రాష్ట్రంలో రోజు రోజుకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విఓఏలకు వేతనాలు పెంచకుండా పాలకులు శ్రమ దోపిడికి పాల్పడుతున్నారని విమర్శించారు. కనీస వేతనాలు 26 వేలు ఇవ్వాలని, అర్హులైన వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని, వివోఏలకు ప్రతి నెల రెగ్యులర్‌గా వేతనాలు వ్యక్తిగత ఖాతా ద్వారా చెల్లించాలని డిమాండ్ చేసారు. సీనియర్ విఓఏలను సిసిలుగా, ఎపిఎంలుగా ప్రమోషన్ కల్పించాలని, విఓఏలకు సెర్ప్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలని అన్నారు. ప్రతీ విఓఏకి 10 లక్షల రూపాయల భీమా సౌకర్యం కల్పించాలని, మరణించిన విఓఏ కుటుంబానికి 20 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, విఓఏలపై అధికారుల వేధింపులు అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేపు, ఎల్లుండి జరిగే సమ్మెలో విఓఏలు మరింత ఐక్యతతో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

**విఓఏలవి న్యాయమైన డిమాండ్లు**

**సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**

ఐకేపీలో క్షేత్రస్థాయిలో పని చేస్తున్న విఓఏల చాలా న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విఓఏల సమ్మె శిబిరం వద్దకు సీపీఎం జిల్లా బృందం వచ్చి మద్దతు ప్రకటించారు. కార్మికుల హక్కుల పరిరక్షణ పోరాటంలో అనునిత్యం సీపీఎం పాల్గొంటుందని, 17నుండి జరుగుతున్న జనచైతన్య యాత్రలో కార్మికుల డిమాండ్‌లు కూడా ఉన్నాయని తెలిపారు. ఈ సమ్మెలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, పట్టణ కన్వీనర్ కుమ్మరికుంట్ల నాగన్న, ఐకేపీ విఓఏ జిల్లా నాయకులు శోభారాణి, మౌనిక, కష్ణవేణి, శ్రీలత, పురుషోత్తం, లలిత, పవన్, వినోద, ఉమ, శ్రీలత, నెహ్రూ, అశోక్, ఉపేందర్, రేణుక, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లు ఇవ్వాలి


## సమగ్ర పట్టణాభివృద్ధికి కార్యాచరణ, ప్రణాళిక రూపొందించాలి - సీపీఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుర్ణపు సోమయ్య



**నవతెలంగాణ-మహబూబాబాద్**

జిల్లా కేంద్రం మహబూబాబాద్ పార్లమెంటు కేంద్రమైన ఐదు జిల్లాల కూడలిగా ఉన్న మహబూబాబాద్ జిల్లా కేంద్రాన్ని సమగ్ర అభివృద్ధి చేయడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని ఇంటింటికి మిషన్ భగీరథ తాగునీరు ఇవ్వాలని సీపీఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుర్ణపు సోమయ్య డిమాండ్ చేశారు. ప్రజా చైతన్య యాత్ర సందర్భంగా 'నవతెలంగాణ'కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. మహబూబాబాద్ పట్టణంలో లక్ష మంది నివసిస్తున్నారని, ప్రతి రోజు మరో లక్ష మంది వచ్చి పోతున్నారని వీరందరి కోసం సకల సదుపాయాలు కల్పించడానికి మానుకోట అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లాలో ఉన్న నలుగురు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి మానుకోట అభివృద్ధికి సీఎం నుంచి ప్రత్యేక నిధులు తీసుకురావాలని కోరారు. విద్యుత్ కనెక్షన్లు, ట్రాన్స్ఫార్మర్ల నిర్మాణం పూర్తి కాలేదన్నారు. కంపోజర్ నిర్మాణం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందని అన్నారు. శివారు కాలనీలకు శివారు గ్రామాలకు పైప్లైన్ వేయలేదని అన్నారు. మటన్ శివలో ఉన్న గిరిజన దళిత కాలనీలా పరిస్థితి దయంగా ఉందని కనీస అభివృద్ధికి నోచుకోవడం లేదని అన్నారు. శివారు కాలనీలో సిసి రోడ్లు, మురికి కాలువలు, విద్యుత్ స్తంభాలు వేసి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరారు.ప్రధానంగా ఉన్న హమాలీ కార్మికులకు అడ్డాలు ఏర్పాటు చేసి త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని అన్నారు. మానుకోట పట్టణ పరిధిలో ఉన్న పేదల కోసం ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని పనులు చేపట్టాలని కోరారు. పట్టణం చుట్టూ ఉన్న బంధం చెరువు నిజాం చెరువు కంబాల చెరువులను టూరిజం కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని కోరారు. పట్టణంలో వీధి వ్యాపారులకు ప్రత్యేక అడ్డాలు ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పించాలన్నారు. ట్రాఫిక్ సమస్య నివారణ కోసం ప్రత్యేక పార్కింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు.ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిర్వహించే సీపీఎం ప్రజా చైతన్య యాత్రను, మానుకోటలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

# టీఎస్‌పీఎస్సీ చైర్మన్ తక్షణమే రాజీనామా చేయాలి



**నవతెలంగాణ-జనగామ**

టీఎస్పీఎస్సీ చైర్మన్ వెంటనే రాజీనామా చేసి ఉద్యోగ నియామక పేపర్ లీకేజీ పై సిబిసిఐడితో సమగ్ర విచారణ జరిపించాలని డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శిలు దూసరి నాగరాజ్, ధర్మ భిక్షంలు డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీ చైర్మన్ కార్యదర్శి కమిషన్ సభ్యుల బాధ్యత రహిత్యాన్ని నిరసిస్తూ గురువారం కలెక్టరేట్ కార్యాలయ అడిషనల్ ఏవోకి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దడిగ సందీప్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శులు దూసరి నాగరాజ్, భానోతు ధర్మభిక్షంలు మాట్లాడుతూ పేపర్ లీకేజీ వ్యవహారంపై కమిషన్ చైర్మన్ రాజీనామా చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీ పై సిబిసిఐడితో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కాన్ఫిడెన్షియల్ విభాగంలోకి ఇతర సెక్షన్‌లో డ్యూటీ చేసే వ్యక్తులు అవుట్సోర్సింగ్ ఉద్యోగులు ఎలా ప్రవేశించారో..? యూజర్ ఐడి పాస్వర్డు వారి చేతికి ఎలా వచ్చాయో..? అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ పులిదిండి ప్రవీణ్ కుమార్, నెట్వర్క్ మేనేజర్ ఔట్సోర్సింగ్ ఉద్యోగి రాజశేఖర్ రెడ్డిల పాత్ర పై పూర్తిస్థాయి దర్యాప్తు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వేలాది నిరుద్యోగులు పబ్లిక్ సర్వీస్ కమిషన్ పట్ల నమ్మకం కోల్పోయారని, వేల రూపాయలు కోచింగ్ సెంటర్లుకు వెచ్చించి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువత తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని వారు అన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో 350 పైగా ఉద్యోగ సిబ్బంది అవసరం ఉండగా కేవలం 80 మంది సిబ్బందితో కాలం వెల్లదీస్తున్నారని కాన్ఫిడేషన్ విభాగంలోకి ఎవరు వెళ్తున్నారో పర్యవేక్షణ లేదని టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్ధన్ రెడ్డి ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని వారు కోరారు. కమిషన్ సభ్యులందరి పైన విచారణ చేపట్టాలని తెలంగాణ నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని అవసరమైతే కొత్త కమిషన్ వేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత కమిషన్ రద్దుచేయాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ నిరుద్యోగ నిరుద్యోగ యువతకు న్యాయం చేయకపోతే దశలవారీగా మరింత ఆందోళన కార్యక్రమాలు ఉదతం చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వలబోజు కళ్యాణ్, మారేడి వినోద్, డివైఎఫ్ఐ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ భాషాభాక విష్ణు పంతులు, నాయకులు సురేష్, గుర్రం శశిధర్, ఓల్లాల భాను తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల ఆందోళన



**నవతెలంగాణ-బచ్చన్నపేట**

జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై పంచాయతీ కార్యదర్శిని ఉపాధి లబ్ధిదారులు నిలదీశారు. గురువారం పనులపై వెళ్తే ఎందుకు వస్తున్నారని, ఉదయం ఏడు వరకు రాకపోతే తిరిగి పంపిస్తూ పనులను చేయకుండా చేస్తున్నాడని ఆరోపించారు.పంచాయతీ కార్యదర్శి దురుసుగా మాట్లాడుతున్నారని, పంచాయతీ కార్యదర్శి నిర్వాహకంపై ఉపాధి కూలీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి వెంకటేష్‌ను మార్చాలని, లేనిపక్షంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేపడుతామని డిమాండ్ చేశారు. గత మూడు నెలలుగా వేతనాలు పడడం లేదని, ఇట్టి విషయంపై టెక్నికల్ అసిస్టెంట్ స్వామి మాట్లాడుతూ ఉపాధి కూలీలు కోరిన మేరకు ఉదయం 8 వరకు పనులు చేపట్టి 1 వరకు చేయాలని ఆదేశించడంతో ఆందోళన విరమించారు.

## ఆటో డ్రైవర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



**నవతెలంగాణ-బచ్చన్నపేట**

బచ్చన్నపేట మండల ఆటో డ్రైవర్స్ యూనియన్ వెల్ఫర్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గురువారం జరిగిన నూతన కమిటీ నియామకంలో మండల అధ్యక్షులుగా సందెల లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా మామిడి ఐలయ్య, పురుమ రాంబాబు, పస్తం ఐలయ్య, మండల ప్రధాన కార్యదర్శిగా బోలుగుల లక్ష్మణ్, కార్యదర్శులుగా తవిటి భాస్కర్, చిలుముల రమేష్, గుంటుపల్లి శోబన్, కోశాధికారిగా ఎండి యాకుబ్ పాష, ఆటో ఆర్గనైజర్‌గా చందు, మండల కార్యవర్గ సభ్యులుగా బోలుగుల యాదగిరి, మినలాపురం శ్రీధర్, దొంతుల నాగేష్,గద్ద సత్యనారాయణ, బూరుగు కరుణాకర్, దూడల సిద్ధులు, బాలరాజు, కనకయ్య, శ్రీనివాస్ బిక్షపతిలు నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన డ్రైవర్లు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల ప్రయాణ విషయంలో జరుగుతున్న పరిణామాలపై, రవాణా చార్జీల విషయాలపై ఆటో డ్రైవర్లకు న్యాయం చేసే విధంగా తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ఆటో యూనియన్ నాయకులు డ్రైవర్లు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో మెరుగైన ఆరోగ్యం



**నవతెలంగాణ-కొత్తగూడ**

చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని ఐసిడిఎస్ కొత్తగూడ సెక్టార్ సూపర్వైజర్ సువర్ణపాక జ్యోతి అన్నారు. మానుకోట మహిళ, శిశు మాస ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని వేలుబెల్లి, చెరువు ముందు తండా గ్రామాలలో విద్యార్థులకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు.అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాల్లో ప్రొటీన్స్ అధికంగా ఉంటాయని, జీర్ణశక్తిని పెంచడంతో పాటు గుండె సంబంధిత వ్యాధులు దరి చేరవని చెప్పారు. ప్రజలందరూ ఆరోగ్య పరిరక్షణ కోసం చిరుధాన్యాలను తీసుకోవాలని సూచించారు. వీలైనంతవరకు చిన్న పిల్లలకు సిరి ధాన్యాలతో చేసిన పిండి వంటలను అందజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వేలుబెల్లి సర్పంచ్ వజ్జ వెంకటలక్ష్మి సురేందర్, ఎంపీటీసీ మోకాళ్ళ సంతోషరాణి వెంకటేష్, చెరువు ముందు తండా సర్పంచ్ జాటోత్ పూల్ సింగ్, ఉప సర్పంచ్ అంజలి, చైల్డ్ లైన్ టీం సరోజ, అనిల్, ఉపాధ్యాయులు ప్రమీల, జయసుధ, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**నవతెలంగాణ-బచ్చన్నపేట**

బచ్చన్నపేటలోని శ్రీనిధి గార్డెన్‌లో కామెడీ లక్ష్మారెడ్డి అరుణ కుమారుడు కరుణాకర్ రెడ్డి ఆద్య రిసెప్షన్‌కి జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యదిరెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఆయనతో పాటు జనగామ జిల్లా రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ గిరబోయిన భాగ్యలక్ష్మి అంజయ్య, మండల అధ్యక్షుడు బోడిగం చంద్రారెడ్డి, బచ్చన్నపేట సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ కల్లూరు అనిల్ రెడ్డి, కోఆప్షన్ నెంబర్ ఎండి షబ్బీర్, యూత్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి,బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ పడిగెల కర్నాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ కొండారి కృష్ణ, కవ్వం కరుణాకర్ రెడ్డి, కామెడీ శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి గాయాలు

**నవతెలంగాణ-లింగాలగణపురం**

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన గురువారం మండలంలోని నెల్లుట్ల గ్రామ సమీపం ఆర్టీసీ కాలనీ జనగామ సూర్యాపేట జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ బ్రిడ్జి దగ్గర చోటుచేసుకుంది. ఈ సంఘటనలో మండలంలోని బండ్లగూడెం గ్రామానికి చెందిన ముసుకు సత్తిరెడ్డి తీవ్ర గాయాలయ్యాయి 108 ద్వారా జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## రెండవ విడత స్వేచ్ఛ భారత్ పై శిక్షణ తరగతులు ప్రారంభం

**నవతెలంగాణ-గార్ల**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ స్వచ్ఛ రక్షణకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని ఎంపీపీ మూడ్ శివాజీ చౌహన్ అన్నారు. స్థానిక రైతు వేదికలో జిల్లా అధికారుల అదేశాల మేరకు గురువారం రెండవ విడత స్వచ్ఛ భారత్ ఎస్బిఎం మూడు రోజుల శిక్షణా తరగతులను ఎంపీపీ శివాజీ చౌహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్బిఎం కోఆర్డినేటర్ శ్రావణ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని పూర్తిగా అమలు చేయాలని గ్రామాలలో నీటి వృథాను అరికట్టడంతో పాటు ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఇంట్లో వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించుకొని అన్ని గ్రామాలను బహిరంగ మల విసర్జన లేని గ్రామాలుగా తీర్చి దిద్దేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, తడి, పొడి చెత్త నిర్వహణ, ఇంకుడు గుంతల ఏర్పాటు, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలను పవర్ ప్రాజెక్టర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ శిక్షణ తరగతులలో సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ఎంపీడీవో రవీంద్రావు ఎంపీఓ రజిని,అధికారులు ఆదామ్, ఎస్బిఎం కో-ఆర్డినేటర్ రవీందర్ రావు, ఏపీవో స్వజన్ స్వరూప్, అన్ని గ్రామాల సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, వివోఏలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా



**నవతెలంగాణ-నెల్లికుదురు**

నియోజకవర్గంలోని బీఆర్ఎస్ ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వారికి అండగా ఉంటానని మహబూబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ అన్నారు.మండలంలోని నర్సింహుల గూడెంలో జెడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు, పార్టీ కార్యకర్తలతో కలిసి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో కేసీఆర్ అధికారంలోకి వచ్చినంకనే తెలంగాణ అన్ని రంగాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రజల్లో తీసుకెళ్లి పార్టీనీ బూతు స్థాయి నుండి బలోపేతం చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ బాలాజీ నాయక్, తొర్రూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కసరబోయిన విజయ్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరిపాటి వెంకట్ రెడ్డి, సర్పంచ్‌లు ఎల్తూరి ఉప్పలయ్య, బుజ్జి వెంకన్న, నల్లని నవీన్ రావు, బొల్లెపల్లి శ్రీనివాస్, అరుణ రామ్ సింగ్, రాధిక, రమేష్, వీరన్న, పిఎసిఎస్ చైర్మన్లు గుండా వెంకన్న, దేవేందర్ రావు, ఎంపిటిసిలు, రైతు కో ఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నముప్పారంలో విషాదం



ఉమ్మడి నెల్లికుదురు మండలంలోని చిన్నముప్పారం గ్రామం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడు దర్శనం యుగేందర్ చిన్న కుమారుడు యశ్విన్ కుమార్ (4) తీవ్ర శ్వాస కోశ సంబంధ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందారు. ఎమ్మెల్యే శంకర్ నాయక్ మృతదేహన్ని సందర్శించి పూలమాలు వేసి ప్రగాఢ సంతాపం సానుభూతిని వ్యక్తం చేసి 10,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. కాగా మానుకోట ఎంపీ కవిత ఢిల్లీ నుండి ఫోన్లో పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్, తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ మాజీ చైర్మన్ జిలకర యాలాద్రి, యూత్ మండల నాయకుడు ఎడ్ల మహేష్, తెలంగాణ సంస్కృతిక సారథి, రాష్ట్ర కళాకారుడు గిద్దె రాంనర్సయ్య, మానుకోట ప్రసాద్, స్థానిక కళాకారులు, సర్పంచ్ చీకటి ప్రవీణ్ ఓకే ఎంపీటీసీ కదరి జగన్,శ్రీరామగిరి సహకార సంఘం చైర్మన్ గుండా వెంకన్న, యాదవ సంఘం మండల అధ్యక్షుడు బొల్లు లింగమూర్తి, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సేవలు వినియోగించుకోవాలి : పరిమల



**నవతెలంగాణ-పెద్దవంగర**

ఆర్టీసీ సేవలను ప్రజలు వినియోగించు కోవాలని తొర్రూరు డిపో మేనేజర్ పరిమల, సర్పంచ్ దుంపల జమున సమ్మయ్య అన్నారు. గురువారం మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో 'ప్రజల వద్దకే ఆర్టీసీ కార్యక్రమాన్ని' నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ ఆర్టీసీలో ప్రయాణం సురక్షితమని, ఆర్టీసీలో ప్రయాణించి సంస్థను కాపాడుకోవలిసిన భాద్యత ప్రజలపై ఉందన్నారు. విద్యార్థులకు, దివ్యాంగులకు రాయితీపై పాసులు,బాలికల విద్యను ప్రోత్సహించడానికి 18సంవత్సరాలు నిండే వరకు బాలికలకు ఉచిత బస్‌పాస్ ఇస్తుందని పేర్కొన్నారు. అనంతరం తొర్రూరు, ఉప్పరగూడెం, పెద్దవంగర మీదుగా హైదరాబాద్‌కు బస్ సర్వీస్ కల్పించాలని కోరుతూ సర్పంచ్ డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సత్తయ్య, బైన బిక్షపతి, దుంపల చందర్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి : వైస్ ఎంపీపీ



**నవతెలంగాణ-పెద్దవంగర**

బాలింతలు, గర్భిణులు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని వైస్ ఎంపీపీ బొమ్మెరబోయిన కల్పన, ఐసీడీఎస్ సూపర్వైజర్ కవిత అన్నారు. గురువారం మండలంలోని ఉప్పరగూడెం అవుతాపురం గ్రామాల్లో 'మానుకోట మహిళా శిశు మాసోత్సవాలను' నిర్వహించారు. పోషక విలువలు కలిగిన ఆహారంపై బాలింతలు, గర్భిణులకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మెరుగైన ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అవుతాపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిరంజీవి, ఐసీపీఎస్ సోషల్ వర్కర్ వెంకన్న, కార్యదర్శులు హేమలత, తాజుద్దీన్, అంగన్వాడీ టీచర్లు సుకన్య, మంజుల, సునిత, రేణుక, రమ పాల్గొన్నారు.

## ప్రజలను చైతన్యపరిచేవి నాటికలు : మెట్టు శ్రీనివాస్



**నవతెలంగాణ-తొర్రూరు**

సమస్యలపై జనాల్ని చైతన్య పరుస్తూ అవగాహన కలిగించేవి నాటికలు అని రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ అన్నారు. గురువారం చైతన్య కళా సమైక్య 11వ జాతీయ తెలుగు ఆహ్వానిత నాటికల పోటీల ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నాలుగో రోజు నాటక పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. చైతన్య కళా సమైక్య నాటిక పోటీలు అధ్యక్షుడు మన్నూరు ఉమా నేతృత్వంలో నిర్వహిస్తున్నారు. ఈ సమావేశానికి సంస్థ ప్రధాన కార్యదర్శి సుంకరనేని పినాకపాణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మెట్టు శ్రీనివాస్ మాట్లాడారు. టీవీలు, సినిమా, సెల్ ఫోన్లు విస్తృతంగా ప్రచారంలో ఉన్నప్పటికీ ఈ చైతన్య కళా సమైక్య గత 40 ఏళ్లుగా నాటక పోటీలను నిర్వహించడం అభినందనీయ మన్నారు. కళ కళ కోసం కాదు ప్రజల చైతన్యం కోసం, నాటికల ద్వారా వారిలో స్ఫూర్తి నింపేందుకు కృషి చేస్తున్నారన్నారు. కళా రంగం స్ఫూర్తిగా సేవలు చేయటం వలన ఈరోజు రాష్ట్ర రోడ్ల డెవలప్మెంట్ కమిటీ చైర్మన్‌గా అవకాశం ఇచ్చిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్యసంస్థ వర్కింగ్ ప్రెసిడెంట్ జినుగా సురేందర్ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ మంగళంపల్లి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ పసుమర్తి శాంత సీతారాములు, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు ఏ దేవేందర్ రెడ్డి సిడబ్ల్యూసి జిల్లా చైర్మన్డాక్టర్ ఎస్ నాగవాణి, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ ఏ విజయ్ కుమార్, రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు తమ్మేర విశ్వేశ్వరరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్, పాలకుర్తి దేవస్థానం కమిటీ డైరెక్టర్ చలవదు సత్యనారాయణ, సంస్థ ఉపాధ్యక్షులు పట్నం శెట్టి, శ్రీశైలంకోశాధికారి గడల శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పలువురి పరామర్శ



**నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్**

సీనియర్ జర్నలిస్ట్ చిలగాని విజయ్ సతీమణి శోభారాణి (43) అనారోగ్యానికి గురై, హైద్రాబాద్‌లో చికిత్స పొందుతూ అనారోగ్యంతో మరణించగా, గురువారం పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్నేహితులు, బంధువులు, శ్రేయోభిలాషులు మృతుదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఉప ముఖ్య మంత్రులు ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే రాజయ్య, జెడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సూపరింటెంట్ సుగుణకర్, తహాశీల్దార్ పూల్ సింగ్, డిప్యూటీ డిఎం హెచ్ ఓ సుధీర్ కుమార్, నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి



**నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్**

గుండె పోటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో గురువారం జరిగింది. వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిగురు సరిత భర్త చిగురు ఆంజనేయులు (48) హఠాత్తుగా కింద పడటంతో గమనించిన స్థానికులు కుటుంబసభ్యులు ఆందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పరీక్షించి, తన వాహనంలో ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. మాజీ డిప్యూటీ సిఎం కడియం శ్రీహరి, జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పరామర్శించారు.



ఆనందినం విజస్వరం
# నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



7 జయశంకర్-భూపాలపల్లి, ములుగు

శుక్రవారం 17 మార్చి 2023


## దళిత బాలుడిపై దాడి చేసిన దంపతులను తక్షణమే అరెస్ట్ చేయాలి : కేవీపీఎస్

నవతెలంగాణ-భూపాలపల్లి

దళిత బాలుడు పై దాడి చేసిన దంపతులను వెంటనే అరెస్టు చేయాలని వారిపై ఎస్సీ ఎస్టీ తో పాటు హత్యాయత్నం కేసు నమోదు చేయాలని బాలుడికి మెరుగైన వైద్యం అందించాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హన్మకొండ జిల్లా శాయంపేట మండలంలోని పెద్దకొడేపాక గ్రామములో దళిత మైనర్ బాలుడు మంద కళ్యాణ్ (14) గ్రామ పెత్తందారుడు రాజోజు రాజేందర్ కిరాణం దుకాణం వద్దకు ఫ్రూట్ కొనుక్కోవడానికి వెళ్లగా తరాజు ముట్టుకున్నాడానే నెపంతో కులం పేరుతో దూషిస్తూ కిరాతకంగా దాడిచేసి హత్యాయత్నం కు పాల్పడ్డారని అన్నారు. తక్షణమే ఆ దంపతులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన పై స్థానిక పోలీస్ లో ఈనెల 8న ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకపోవడం, ఎఫ్ఐఆర్ చేయకపోవడం సరికాదన్నారు. దాడి చేసినప్పుడు బీరు సీసా పగులగొట్టి చంపడానికి ప్రయత్నించారని అందుకు హత్యాయత్నం కింద కేసు నమోదు చేయాలన్నారు. ఈ ఘటన పై స్పందించిన కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్ పై శాయంపేట ఎస్ఐ వీరభద్రరావు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. వార్త రాసిన విలేఖరిని కూడా బెదిరించడం పోలీసులకు భావ్యం కాదన్నారు. ఈ ఘటనపై పోలీసులు నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ఇప్పటికైనా బాలుడి పై దాడి చేసిన వారిపై ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు హత్యానేరం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత బాలుడి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని లేనియడల రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు కోసం బీజేపీపై ఇక యుద్ధమే : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-గోవిందరావుపేట

పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు కోసం బీజేపీపై ఇక యుద్ధమేనని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సతీష్ అన్నారు. గురువారం మండలం లోని పస్రా గ్రామానికి మాదిగల సంగ్రామ యాత్ర 11వ రోజులో భాగంగా చేరుకొంది. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు 28 ఏండ్లుగా మద్దతు తెలిపి,దేశంలో అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి 9 ఏండ్లుగా దేశంలో అధికారంలో ఉండి హామీని నెరవేర్చలేదన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలులో లేకపోవడం వల్ల విద్యా రంగంలో, ప్రభుత్వ ఉద్యోగాల్లో మాదిగ జాతి తీవ్రంగా నష్ట పోతున్నారని అన్నారు. రాష్ట్రంలో అత్యదిక జనాభా కలిగిన మాదిగలు తిరగబడితే బీజేపీ భూస్థాపితం అవుతుందని అన్నారు. ఏప్రిల్ 4 న జరిగే ఛలో హైదరాబాద్ కు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి ములుగు జిల్లా ఇన్చార్జి ఇరుగు పైడి, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు నెమలి నరసయ్య , సీనియర్ నాయకులు మడిపల్లి శ్యాంబాబు ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు పంగ శ్రీను, గద్దం సారయ్య,తిక్క దుర్గారావు, పసుల భద్రయ్య,మునగాల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోపాల మిత్రలను ప్రభుత్వం ఆదుకోవాలి

### గోపాలమిత్రల సంఘం మండల అధ్యక్షులు ఆకుల దామోదర్

నవతెలంగాణ-గణపురం

పశుసంవర్ధక శాఖలో దీర్ఘకాలంగా సేవలందిస్తున్న గోపాలమిత్రల పరిస్థితి దయనీయంగా మారిందని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని గోపాలమిత్రల సంఘం గణపురం మండల అధ్యక్షులు ఆకుల దామోదర్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పశు వైద్యసిబ్బందితో సమానంగా పనిచేస్తున్న ఉద్యోగ భద్రత లేదని వచ్చేవి అరకొర వేత నాలేనని అవీ కూడా నెలనెలా అందడం లేదన్నారు. గత సంవత్సరంనవంబర్ నుంచి మొత్తంగా నిలిచిపోయాయని ఆయన అన్నారు పశువైద్యం ప్రమాదకరమైనందున వారికి బీమా సౌకర్యం కల్పించాల్సి ఉండగా అదీ లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారని. పశుసంపద పెంచే లక్ష్యంతో ఉమ్మడి రాష్ట్రంలో 21 సంవత్సరాల క్రితం జాతీయ కత్రిమ గర్భధారణ పథకం కింద గోపాలమిత్ర నియామకాలను రాష్ట్ర పశుగణాభివద్ధి సంస్థ (లైవ్ స్టాక్ డెవెలప్మెంట్ ఏజెన్సీ) చేపట్టిందని రాష్ట్ర విభజన నాటికి తెలంగా ణలో 1,414 మంది గోపాలమిత్రలు ఉన్నారని అన్నారు. వీరు రైతుల ఇంటికి వెళ్లి పశువులకు కృత్రిమ గర్భధారణ టీకాలు, నట్టల నివారణ మందులు వేయడం, గర్భకోశ వ్యాధులు, జబ్బవాపు, గొంతువాపు నివారణకు, టీకాలు వేయడంతో పాటు ప్రభుత్వ అభి వృద్ధి సంక్షేమ పథకాలపై అవగాహన,విజ్ఞాన సద స్సుల నిర్వహణకు కృషి చేస్తున్నారని అన్నారు. ఏళ్లుగా పని చేస్తున్న వారికి ఉద్యోగ సేవల క్రమబద్ధీ కరణ జరగలేదని అన్నారు. గోపాలమిత్రలకు నెలకు రూ. 3,500 వేతనమే ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించి 2020లో రూ.8,500కు పెంచారని అన్నారు. ఆ తర్వాత రెండేళ్ల వ్యవధిలో 2022 అక్టోబ రులో పీఆర్సీలో చిరుద్యోగులకు 30 శాతం వేతన పెంపుదలను అమలు చేయడంతో వారి జీతం రూ.11,050కి పెరిగిందని అన్నారు. ఈ పెంపు నవంబర్ నుంచి అమల్లోకి వస్తుందని పశుసంవర్ధక శాఖ ప్రకటించినా ఇంకా విడుదలే కాలేదని అన్నారు. మరోవైపు వీరికి బీమా సౌకర్యం కల్పించాల్సి ఉండగా దానిని ఈ ఏడాది అమలు చేయలేదని అన్నారు. పీఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కూడా లేకపోవడంతో గోపాలమిత్రలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.



## నీట్ పీజీలో ప్రతిభా విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం సూరారం ఎంపీటీసీ మడక తిరుమల ప్రతాప్ రెడ్డి కుమారుడు మనోహర్ రెడ్డి నీట్ పీజీలో ఆల్ ఇండియా లో 3000 ర్యాంక్ సాధించినందుకు గురువారం జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్ శాలువాతో సన్మానించారు. ఇదే గ్రామానికి చెందినఆకుల సందీప్ పీజీ లో ర్యాంక్ వచ్చినందుకు అభినందించారు. గ్రామానికి సంబంధించిన ఇద్దరు విద్యార్థులు ఆల్ండియా ర్యాంకు సాధించినందుకు సర్పంచి నాగుల లక్ష్మారెడ్డి, ఎంపిటిసి మడక తిరుమల ప్రతాపరెడ్డి, పాఠశాల హెచ్ఎంలు సల్ల మొండయ్య, రత్నాలచ్చిరెడ్డి, గ్రామస్తులు అభినందించారు. ఇలాంటి ర్యాంకులు వీరితోపాటు మరి కొంతమంది కూడా సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గ్రామానికి పేరు ప్రతిష్ట తేవాలని వారు కోరారు

## ఎలక్ట్రికల్ లైన్‌కు అంతరాయం కలిగించొద్దు : ఎస్సై

నవతెలంగాణ -భూపాలపల్లి డెస్క్

11-కేవీ ఎలక్ట్రికల్ లైన్‌కు అంతరాయం కలిగిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై దాసరి సుధాకర్ అన్నారు. గురువారం మహాముత్తారం మండలం లోని వదినేపల్లి, మహాముత్తారం గ్రామాలలో కమ్యూనిటీ ప్రోగ్రాం ఏర్పాటు చేసి మాట్లాడారు.. 11 కెవి ఎలక్ట్రికల్ లైన్ కు అంతరాయం కలిగిస్తున్న వారిని హెచ్చరించారు. ఇకపై ఎవరైనా ఎలక్ట్రికల్ లైన్ కు ఇబ్బంది కలిగించినట్లయితే వారిపై కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీనికి తోడు గ్రామంలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే సమాచారం ఇవ్వాలని కోరారు. గుడుంబా గుట్కా, గాంజయి, గేమింగ్ వంటి వాటికి యువత దూరంగా ఉండాలని సూచించారు. మావోయిస్టులకు ఎవరు సహకరించోద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్, సిఆర్పిఎఫ్ ఏసి మంజుల సిఆర్పిఎఫ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పథకాలను నిర్వీర్యం చేసిన బీఆర్ఎస్

నవతెలంగాణ-రేగొండ

కాంగ్రెస్ పథకాలను ప్రస్తుత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని కాంగ్రెస్ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం మండలంలోని గోరికొత్తపల్లి, నిజాంపల్లి, గాంధీనగర్, కొత్తపల్లి, కోనరావుపేట, వెంకటేశ్వర్లపల్లి గ్రామాలల్లో హాథ్ సే హాథ్ జోడో యాత్రలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి గడపగడపకు తింటూ వారు పడుతున్న బాధలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ వస్తే ప్రజల బతుకులు మారుతాయనుకుంటే కేసీఆర్ చేసింది ఏమీ లేదని అన్నారు. అనంతరం ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. గోరికొత్తపల్లి బస్టాండ్ సెంటర్‌లో ఓ టిఫిన్ సెంటర్ వద్ద జీఎస్సార్ సరదాగా దోశ వేసి సందడి చేశారు. పార్టీ అధ్యక్షుడు ఇప్ప కాయల నరసయ్య, నాయకులు గూటోజు కిష్టయ్య, వెంపటి భువన సుందర్, కనకం రమేష్, పత్తి తిరుపతి, బానోత్ రవీందర్, మొట్టే కిరణ్, సూరం వీరేందర్, సూదనబోయిన ఓంప్రకాష్, వైనాల ప్రభాకర్, జోరు సుదర్శన్, శ్రీరాం రాజు, సండెల మధూకర్, బొమ్మకంటి రవి, గూడ నరేష్, బైకని కుమార్, జివ్వాజి వీరస్వామి, రొడ్డ భద్రయ్య, తిప్పారపు రామారావు, ముత్యం సతీష్, రంపీస వీరన్న, అప్పని రాజు, ఓరుగంటి స్వామి, మేకల భిక్షపతి, వెంకటేష్, చిగురుమామిడి కుమారస్వామి, బోయిని కుమారస్వామి, వీరబ్రహ్మం ఉన్నారు.

## ముందస్తు ప్రణాళికతో తాగునీటి ఎద్దడి నివారించాలి

### జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి

నవతెలంగాణ - ములుగు

ముందస్తు ప్రణాలికతో త్రాగునీటి ఎద్దటి నివారించాలని ములుగు జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ములుగు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఆమెఅధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య, వ్యవసాయ, మిషన్ భగీరథ, మహిళా, శిశు సంక్షేమ, విద్యాశాఖ, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్, విద్యుత్ తదితర అంశాలపై పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహించారు. మొదట వైద్య ఆరోగ్య శాఖ తరపున డాక్టర్ అల్లెం అప్పయ్య హాజరు కాగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరోగ్య మహిళా కార్యక్రమంపై ములుగు జిల్లాలో ఈ కార్యక్రమంలో మహిళలకు అందుతున్న వైద్యం గురించి చర్చించారు. అదే విధంగా న్యూట్రిషన్ కిట్లు, కంటి వెలుగు ,టిబి, కటుంబ నియంత్రణ, ములుగు జిల్లా ఆసుపత్రి , ఏటూరునాగారం ఏరియాఆసుపత్రి వంటి వాటిలో రోగులకు అందుతున్న చికిత్స గురించి చర్చించారు. జిల్లా వ్యవసాయ తరపున జిల్లా వ్యవసాయ అదికారి గౌస్ హైదర్ హాజరై జిల్లాలోని ప్రగతి నివేదికను ,




రైతు బంధు వంటి అంశాలపై చర్చించారు. మిషన్ భగీరథ సమీక్షలో భాగంగా ఆ శాఖకు సంబంధించిన డీఈ రవిందర్ ఇంట్రా, గ్రిడ్ అధికారులు పాల్గొనగా వెంకటాపూర్ మండలంలోని గ్రామాలలో, ములుగు మండలంలోని కొన్ని గ్రామాలలో త్రాగునీరు అందక ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి ప్రజా ప్రతినిధులు అధికారులపై సీరియస్ అయ్యారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రతి గడపకు త్రాగునీరు అందించాలని సదుద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రజల ముందుకు తీసుకవస్తే మీరు ఏం చేస్తున్నారంటూ సీరియస్ అయ్యారు. ప్రజలకు త్రాగునీటి విషయంలో ఇబ్బందులు ఏర్పడితే సహించేది లేదన్నారు. మహిళా, శిశు సంక్షేమశాఖ అదికారి ప్రేమలత హాజరై ఆ శాఖకు సంబంధించిన ప్రగతి నివేదికను వివరించారు. విద్యా శాఖ తరపున అకాడమిక్ మానిటరింగ్ అధికారి బద్దం సుదర్శన్ రెడ్డి హాజరై ప్రగతి నివేదికను తెలుపగా ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యం ఉన్న ఉపాధ్యాయులు ఉన్నారని కావునా కార్పొరేట్ పాఠశాలకు దీటుగా విద్యార్థులకు విద్యా బోధన జరుగాలని జడ్పీ వైస్ చైర్మన్ సూచించారు, మన ఊరు మనబడి కార్యక్రమంలో జరుగుతున్న అభివృద్ధి పనులను సభా సభ్యులు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ శాఖ, పంచాయతీరాజ్ , ఇంజనీరింగ్ విభాగంలో జిల్లాకు విడుదలైన రూ. 32 కోట్ల సీసీ రోడ్ల గురించి ఆ పనుల పురోగతి గురించి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ములుగు, వెంకటాపురం, వెంకటాపూర్ , వాజేడు, కన్నాయిగూడెం జడ్పీటిసిలు గై రుద్రమదేవి, పాయం రమణ, తల్లాడి పుష్పలత, కరం చంద్ గాంధీ, కోఆప్షన్ సభ్యులు వలీ యాబి, రియాజ్ మిర్జా, ములుగు , వెంకటాపూర్, తాడ్వాయి మండల ఎంపిపిలు గండ్రకోటి శ్రీదేవి, బుర్రి రజిత, వాణి శ్రీ, జడ్పీ సిఇఓ ప్రసూన రాణి, జిల్లా పంచాయితీ అధికారి వెంకయ్య, ఎక్సైజ్ సిఐ సుధీర్ కుమార్, వివిద శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 'మున్నూరు కాపు మహిళల అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి'

నవతెలంగాణ- ములుగు

మున్నూరు కాపు మహిళల అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నామని మున్నూరు కాపు మహిళా పరస్పర సహకార పొదుపు, పరపతి సంఘం లిమిటెడ్ ఉన్నత కార్యనిర్వహణ అధికారి సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో గురువారం ములుగు నియోజకవర్గం మున్నురూ కాపు ముఖ్య నాయకుల సమావేశం కోఆర్డినేటర్ పిట్టల మధుసూదన్ పటేల్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్నూరు కాపు మహిళా పరస్పర సహకార పొదుపు, పరపతి సంఘం లిమిటెడ్ ఉన్నత కార్యనిర్వాహణ అధికారి మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు సర్దార్ పుట్టం పురుషోత్తమారావు పటేల్ హాజరై



మాట్లాడారు. మహిళా మేలుకో ఆర్థిక స్వావలంబన సాధించు కో అనే నినాదంతో మున్నూరు కాపు మహిళా మాక్స్ సొసైటీ ఏర్పాటు చేశామన్నారు. తద్వార చిన్న తరహా కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి ఆర్థిక స్వావలంబకు తోడ్పడుతామని అన్నారు. మున్నురూ కాపు ప్రతి మహిళా సభ్యురాలుగా చేరి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. అనంతరం జెడ్పీటీసీ సకినాల భవాని పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపుల మహిళ కోసం ఏర్పాటు చేసిన పొదుపు, పరపతి సంఘాన్ని మున్నూరు కాపు మహిళలందరూ సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు చింతనిప్పుల బిక్షపతి పటేల్, మండల కోఆర్డినేటర్ సిరికొండ బలరాం పటేల్, పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి బాణాల సుధాకర్ పటేల్, డైరెక్టర్ గండ్రత్ జయకర్, ఎడ్ల సంపత్ పటేల్, అనుముల సురేష్ పటేల్, సముద్రాల రఘోత్తం పటేల్, సుంకరి రవీందర్ పటేల్, చంద్ర ప్రకాష్ పటేల్, గండు రవీందర్ పటేల్, గాదె రాజు పటేల్, కాబట్టి ప్రభాకర్ పటేల్, మాలగానీ రాజు పటేల్, తోట అశోక్ పటేల్, గాదే ఆకాశ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి కృషి చేయాలి : జడ్పీటీసీ గొర్రె సాగర్

నవతెలంగాణ చిట్యాల

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండల అభివద్ధికి కషి చేయాలని జడ్పీటీసీ గొర్రె సాగర్ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దావు వినోద అధ్యక్షతన గురువారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా జడ్పిటిసి హాజరయ్యారు. సమావేశంలో వ్యవసాయ, విద్య, ఆరోగ్య, పశుసంవర్ధక శాఖ, ఐసిడిఎస్, మత్స్యశాఖ, ఆర్టీసీ, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఈజీఎస్ లాంటి పలు శాఖల పనితీరు, ప్రగతి నివేదికలపై చర్చించారు. అనంతరం జడ్పీటీసీ గొర్రె సాగర్ మాట్లాడుతూ వేసవి సమీపించినందున నీటి ఎద్దడి తలెత్తకుండా నివారణ చర్యలు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ట్రాన్స్ కో అధికారులు విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. వేసవిలో కూలీలకు విధిగా వంద రోజులపాటు ఉపాధి పనులు కల్పించాలని తెలిపారు. బావు సింగ్ పల్లి గ్రామానికి చెందిన చెంచుల భూములను కొంత




మంది అక్రమంగా పట్టాలు చేసుకున్నారని, పట్టా లని తొలగించి చెంచుల భూములను వారికి అప్పగించాలని తాసిల్దారును ఆదేశించారు. మండలా ధికారులు సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సమా వేశంలో తాసిల్దార్ సమ్మయ్య, ఎంపీడీవో రామయ్య, పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, అధికారులు రఘుపతి, అలీమ్, మహతి, రవికుమార్, అనిల్ కుమార్,సునీల్,లలిత,జయప్రద, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ ను ప్రత్యేక పంచాయతీగా ప్రకటించాలి

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా నాగారం పంచాయతీ పరిధి రాంపూర్ గిరిజనేతర ప్రాంతాన్ని ముద్దుల గుడెం గ్రామంతో కలిపి ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలని రాంపూర్ మొద్దుల గూడెం వాసులు ఎమ్మెల్యే సీతక్కకు గురువారం వినతి పత్రం అందించారు. అనంతరం వారు విలేకర్లతో మాట్లాడారు. ఇప్పటి వరకు పసర నాగారం గ్రామ పంచాయతీలో భాగంగా ఉన్న రాంపూర్ రెవెన్యూ గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయితీగా ఏర్పాటు చేయుటకై విన్నవించుకొనుచున్నామన్నారు. ములుగు జిల్లా ఏజెన్సి మండలాల్లో గిరిజనేతరుల హక్కులు కాలరాస్తున్నారన్నారు. ప్రధానంగా ఆదివాసీ వర్గానికి చెందిన కోయలు, నాయకపోడులలోని కొందరు దుర్బుద్ధితో ఏజెన్సీలో దాదాపుగా ఏడు దశాబ్దాల నుంచి నివసించే గిరిజనేతరులు నానా అవస్థలు పడుతున్నారన్నారు. నాన్ ఏజెన్సి గ్రామాలను వేర్వేరు గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేస్తేనే సమస్య సమసిపోయి సముచిత న్యాయం జరుగుతుందన్నారు. పంచాయితీరాజ్ చట్టం సెక్షన్ 3 ప్రకారం ప్రత్యేక గ్రామపంచాయితీగా ఏర్పాటు చేయటానికి అవసరమైన అన్ని అర్హతలు రాంపూర్ గ్రామానికి ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో రాంపూర్ గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయితీగా ఏర్పాటుకు సహాయ సహకారాలు అందిచాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దలు ఈదు నూరి పాపిరెడ్డి, కాట్రగడ్డ సతీష్ కుమార్. సూడి శ్రీనివాసరెడ్డి ఎంపీపీ. పన్నాల ఎల్లారెడ్డి సింగిల్ విండో చైర్మెన్..లావుడ్య రామచందర్ ఎంపీటీసీ.అనిశెట్టి రామకష్ణ. ఏనుగు రవిందర్ రెడ్డి,, లాకావత్ చందూలాల్ మాజీ, మద్దినేని తేజరాజు. ఇరుగు పెడి మాదిగ, మద్ది అనంత్ రెడ్డి,. బొమ్మరబోయిన బిక్షం. యాస పూలమ్మ, సామ రమణమ్మ. సామ సమ్మక్క. బచ్చమ్మ ముక్కాలు. పన్నాల శ్రీనివాసరెడ్డి. కాట్రగడ్డ సుధీర్ కుమార్. పల్లపు కుమారి. తోడుసు వెంకన్న, బర్ల కిరణ్ రెడ్డి, బర్ల శ్రీనివాస్. వీరితోపాటు 50 మంది పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి : బీజేపీ

నవతెలంగాణ - ములుగు

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను గ్రామ గ్రామాన ఎండ కొడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించాలని బిజెపి జిల్లా ఇన్చార్జి బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ములుగు నియోజకవర్గ కన్వీనర్ సిరికొండ బలరాం అధ్యక్షతన బూత్ సశక్తికరణ్ అభియాన్ వర్క్ షాప్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేశారు. ఈ ప్రభాకర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ బూత్ కమిటీలలో శక్తి కేంద్ర ఇంచార్జ్ స్వల్ప కాలిక్ విస్తారక్ కలిసి 10 రోజుల పాటు బూత్ కమిటీలు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. మోడీ సంక్షేమ పథకాలు, రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలు వివరిస్తూ గ్రామాల వారీగా బూత్ లలో పదిరోజులు ఇంటింటికీ తిరిగి కార్యక్రమం పూర్తి చేయాలని వివరించారు. జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గాజుల కష్ణ గౌడ్, నగరపు రమేష్, గిరిజన మోర్చ రాష్ట్ర పాలసీ అండ్ రీసెర్చ్ భూక్య రాజు నాయక్, నియోజకవర్గ నాయకులు భూక్య జవహర్ లాల్, జిల్లా ఉత్తంనాయక్, జిల్లా ఉపాధ్యక్షులు అడప బిక్షపతి, జిల్లా కార్యదర్శి పోదెం రవీందర్, శీలమంతుల రవీంద్ర చారి, తదతరులు పాల్గొన్నారు.

## ప్రశ్నిస్తే 14 రోజులు జైలా .... : బీజేవైఎం

నవతెలంగాణ - ములుగు

నిరుద్యోగ అభ్యర్థుల కోసం ప్రశ్నిస్తే 14 రోజులు జైలుకు పంపిస్తారా... ఇది ప్రజాస్వామ్యమా .. దొరలపాలనా అని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి అన్నారు. బీజేపీ యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ ఆధ్వర్యంలో గ్రూప్ 1, ఏఈ పేపర్ లీక్ సందర్భంగా టిఎస్ పిఎస్సి ఆఫీస్ ముందు నిరసన చేస్తున్న బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు భాను ప్రకాష్ ను అక్రమంగా అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించి నందుకు నిరసన ములుగు జిల్లా కేంద్రంలో చౌరస్తా వద్ద రాష్ట్ర ప్రభుత్వం దిష్టి బొమ్మ దహనం చేశారు. భాస్కర్ రెడ్డి హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో సరైన గుణపాఠం చెబుతారని అన్నారు. ప్రశ్న పత్రాల లీకేజీ పై సిట్టింగ్ జడ్జి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. జిల్లా ఇంచార్జి బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ములుగు అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్ , కృష్ణ బలరాం, తెలంగాణా పాలసీ అండ్ రీసెర్చ్ ఇంచార్జి రాజునాయక్ పాల్గొన్నారు.



## మండల సభకు సర్పంచుల గైర్హాజరు

### అభివద్ధి పనుల బిల్లులు చెల్లించడంలో జాప్యంయి- గ్రామాల అభివద్ధిని కుంటూ పడేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కామిడీ రత్నాకర్ రెడ్డి

నవతెలంగాణ-చిట్యాల

మండల సభకు సర్పంచులు గైర్హాజరయ్యారు దీంతో మండల సభ వెలవెల పోయింది ఈ విషయమై సర్పంచులను మండల సభకు రాకపోవడానికి గల కారణాలను సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కామెడీ రత్నాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి సిద్దంకి భాస్కర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం లేకపోవడంతో తాము గ్రామాల్లో చేపట్టిన అభివద్ధి పనుల బిల్లులు జాప్యం జరుగుతున్నాయని పేర్కొన్నారు గత ఐదు ఆరు నెలల నుండి స్టేట్ ఫైనాన్స్ సెంట్రల్ ఫైనాన్స్ పండు తమ గ్రామ పంచాయతీలకు రాలేదని దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామాల్లో చేపట్టిన పనులకు అప్పులు తెచ్చి అభివద్ధి చేశామని పేర్కొన్నారు ఎంబి రికార్డ్ చేసి చెక్కులు ప్రిపేర్ చేసి ఎస్ టి ఓ ల సబ్మిట్ చేసినప్పటికీ తమ బిల్లులు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు మండలంలోని 25 గ్రామపంచాయతీల పరిస్థితి అద్వానంగా తయారైందని గ్రామపంచాయతీలను నడపడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఈ విషయమై సంబంధిత ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ అధికారులు ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి సర్పంచుల బిల్లులు చెల్లించేందుకు కషి చేయాలని వారు పేర్కొన్నారు తీవ్ర మనస్థాపానికి గురై మండల సర్వసభ్య సమావేశానికి హాజరు కాకుండా బహిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు . ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి తమ బాధ గోడు ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి తాము చేసిన పనుల బిల్లులను వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకొని తమకు ఆర్థిక భరోసా కల్పించాలని ప్రజా ప్రతినిధులు తెలిపారు.

## ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న వారిపై చర్య తీసుకోవాలి : ఎంపీటీసీ

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రంలోని ప్రభుత్వ భూముల్ని కబ్జా కోరులు కబ్జా చేస్తున్నారని వారిపై చర్య తీసుకుని ప్రభుత్వ భూమిని కాపాడాలని ఎంపీటీసీ కట్కూరి పద్మా నరేందర్ అన్నారు. గురువారం మండల సర్వసభ్య సమావేశంలో కట్కూరి పద్మ మాట్లాడుతూ... మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రక్కన ఉన్న ప్రభుత్వ భూమిని కొంతమంది కబ్జాదారులు కబ్జా చేయడం కోసం ప్రయత్నిస్తున్నారని దానిని చదును చేసినప్పటికీ రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని తెలిపారు. మండల కేంద్రంలో ఉన్న అనేక ప్రభుత్వ భూములను గుట్టుచప్పుడు కాకుండా ఆక్రమిస్తున్నారని దీనిపై వెంటనే చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని తాసిల్దార్ సమ్మయ్యను కు వివరించారు. ఈ విషయం స్పందించిన తాసిల్దార్ ప్రభుత్వ భూములపై బోర్డులు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.



## అవినీతి నిర్మూలనలో యువత భాగస్వాములు కావాలి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

సమాజంలోని అవినీతి నిర్మూలనలో యువత భాగస్వాములు కావాలని తహశీల్దార్ సుమన్ అన్నారు.గురువారం మండలకేంద్రంలోని జెడ్పిహెచ్ ఎస్ పాఠశాల ఆవరణలో సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షులు చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ ఆధ్వర్యంలో సహ చట్టం రక్షణ వేదిక మండల శాఖ అధ్వర్యంలో అవినీతి నిర్మూలనలో విద్యార్థుల పాత్ర అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలకు సంబందించిన విజేతల బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి తహశీల్దార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.అవినీతికి వ్యతిరేకంగా విద్యార్థులు,యువత ముందుండి పోరాడాలన్నారు.అవినీతికి అలవాటు పడి లంచాలు తీసుకుంటున్న కార్యాలయ అధికారులపై అవినీతి నిరోధక శాఖ ఎన్ని రకాలుగా దాడులు చేసిన అవినీతి తగ్గక పోవడం బాధాకరమన్నారు. అవినీతి రహిత సమాజం కోసం విద్యార్థులు కదం తొక్కలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అనే విధంగా విద్యార్థులు కష్టపడి చదివి దేశ భవిష్యత్తును మార్చాలన్నారు.వ్యాస రచన పోటీలో గెలుపొందిన ఎండి అంజుమ్ జెడ్పిహెచ్ ఎస్ ప్రథమ,గౌడ శతి ద్వితీయ, నందిని తతీయ మోడల్ స్కూల్ విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ రాళ్లబండి శ్రీనివాస్ ను జర్నలిస్ట్ విభాగంలో ఉత్తమ మండల జర్నలిస్టుగా, ఉపాధ్యాయ విభాగంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా మొట్లపల్లి జెడ్పిహెచ్ ఎస్ పాఠశాల పి ఈ టి గుండెల్లి రాజయ్య, మెట్టుపల్లి ఉపాధ్యాయుడు విష్ణుమూర్తిలను స.హ.చట్టం జిల్లా శాఖ నేతత్వంలో రాష్ట్ర కమిటీ ఎంపిక మేరకు మండలానికి కి చెందిన వీరిని ఎంపిక చేసి అవార్డుతో పాటు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స.హ చట్టం జిల్లా ఉపాధ్యక్షుడు యుగంధర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి విజేందర్, తిరుపతిరెడ్డి, రాజు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# హాత్ సే హాత్ జోడో అంటారు..? కానీ చేతులు కలుపరు..?

## జనగామ కాంగ్రెస్‌లో ఎవరి దారి వారిదే - స్ఫూర్తి కలిగించలేకపోయిన అధినాయకత్వం

**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**

హాత్ సే హాత్ జోడో కార్యక్రమాలంటూ ప్రజల వద్దకు వెళ్తారు..? కాని చేతులు కలుపరు..? గడపగడపకు కాంగ్రెస్ అంటూ గ్రామాలు కలియతిరుగుతారు... కానీ ఒకరి గడపను మరొకరు తొక్కరు. రేపు టికెట్ ఎవరికి వస్తుందో, ఎవరు గెలుస్తారో తెలియదు కానీ ఇప్పటికిప్పుడు మాత్రం ఆగమయ్యేది మాత్రం కార్యకర్తలే. ఏ నాయకత్వం కింద పని చేస్తే ఏమౌతుందోననే ఆందోళనలో ఉన్నారు. రాజకీయ మనుగడ కోసం ఎవరి వ్యూహాలు వారికుంటాయి.కాని మరో 6 నెలలో గడప ముంగిట్లోకి అసెంబ్లీ ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో నియోజకవర్గంలోని నాయకులు ముగ్గురు మూడు వర్గాలుగా వీడిపోవడం పట్ల కార్యకర్తలలో అయోమయం నెలకొంది. జనగామ కాంగ్రెస్‌లో అంతా ఓ స్థాయి ఉన్న నాయకులే కాని వారెప్పుడు కలువరు. కలిసి కార్యక్రమాలు నిర్వహించలేరు.

### స్ఫూరిని పొందలేకపోయారా...

ప్రజలందరినీ ఏకం చేసి తిరిగి పార్టీని అధికారంలోకి తీసుకురావాలనే ఉద్దేశంతో దేశమంతా పాద యాత్ర చేసిన పార్టీ అధినేత రాహూల్ గాంధీ ఆ స్ఫూర్తిని మాత్రం ఇక్కడి నేతల్లో కలిగించలేకపోయారు. ఇక్కడి నాయకులు కూడా రాహూల్ గాంధీ యాత్రకు కొనసాగింపుగా యాత్రలు కొనసాగిస్తున్నా ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉంది వ్యవహారం. ఒక నాయకుడు ఒక దిక్కులో హాత్ సే హాత్ యాత్ర చేస్తే మరో నాయకుడు మరో దిక్కులో తన యాత్రను కొనసాగిస్తారు. ఇంకో నాయకుడు సమయంలో కోసం వేచి చూస్తున్నట్లుగా చెబుతున్నారు. జనగామ నియోజకవర్గ కాంగ్రెస్‌లో పిసిసి మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి, మాజీ శాసన సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిలు ముగ్గురు మూడు వర్గాలుగా విడిపోయిన విషయం బహిరంగ విధితమే. పొన్నాల లక్ష్మయ్య వర్గానికి, జంగా రాఘవరెడ్డి వర్గానికి ఒక్కో వర్గానికి ఒక్కో పట్టణాధ్యక్షుడు, మండల శాఖకు కూడా ఒక్కో అధ్యక్షుడు కొనసాగుతున్నారు. వేరు వేరుగా పట్టణ, మండల కమిటీలున్నాయి. పొన్నాల వర్గానికి కొన్నె మహేందర్‌రెడ్డి మండల పార్టీ అధ్యక్షులుగా, ధర్మపురి శ్రీనివాస్ పట్టణ శాఖ అధ్యక్షులు కాగా జంగా రాఘవరెడ్డి వర్గానికి మండల పార్టీ అధ్యక్షులుగా చిర్ర సత్యనారాయణరెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షులుగా చెంచారపు బుచ్చిరెడ్డిలు వ్యవహరిస్తున్నారు. వారి వారి కార్యాలయాల వద్ద ఇలా బ్యానర్లు చాలా కాలం నుండే కొలువుదీరి ఉన్నాయి. కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అధికారికంగా మండల, పట్టణ కమిటీలు ప్రకటించకున్నా ఆయన ప్రత్యేక వర్గంగా తన కార్యక్రమాలు నిర్వహించుకుంటూ ముందుకు సాగుతున్నారు.

### కొనసాగుతున్న పాదత్రలు..

ప్రస్తుతం పొన్నాల లక్ష్మయ్య వర్గం ఆధ్వర్యంలో కొనసాగుతున్న పాదయాత్ర చేర్యాల, దూల్మిట్ట, కొమురవెళ్ళి మండలాల్లో కొనసాగుతోంది. కాని పొన్నాల ప్రత్యక్షంగా హాజరు కావడం లేదు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ చేర్యాల ప్రాంత నాయకులు గిరి కొండల్‌రెడ్డిలు ఆయా ప్రాంతాల్లో గడపగడపకు కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్తున్నారు. నిన్న మొన్నటి వరకు నర్మెట, తరిగొప్పుల జనగామ మండలాల్లో సాగింది. కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కొనసాగిస్తున్న హాత్ సే హాత్ జోడో పాదయాత్ర నర్మెట, తరిగొప్పుల, జనగామ మండలాలల్లో సాగుతుంది. కొమురవెళ్ళి, చేర్యాల, దూల్మిట్ట, మద్దూరు మండలాల్లో చేపట్టిన పాద యాత్ర ఆయన ఇటీవలనే ముగించారు.

### సమయం కోసం చూస్తున్నా.. : జంగా

తాను పార్టీ జిల్లా అధ్యక్షుడినని, తాను కూడా హాత్ సే హాత్ జోడో పాద యాత్ర చేసేందుకు మంచి సమయం కోసం వేచి చూస్తున్నానని డిసిసి అధ్యక్షులు జంగా రాఘవారెడ్డి అన్నారు. మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, మాజీ శాసన సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిలు పాద యాత్రలతో ప్రజలతో మామేకమౌతుండగా మీ వర్గం నుండి ఎలాంటి చడీ చప్పుడు వినిపించడం లేదెందుకనే విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్ళగా ఎవరి ప్రయత్నాలు వారివని, తాను బాధ్యత గల పదవిలో ఉన్నందున ఎప్పుడు ఏమి చేయాలో తనకు తెలుసునని, కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటున్నానని వివరించారు.



# సీతారామ ఇదేమి మాయ..?

**ఎంపీ నిధులు మట్టి పాలు - లక్షల నిధులు వృథా**

**సీసీ రోడ్డు కనబడకుండా మట్టి**

**పగుళ్లు పట్టిన ఉపాధి హామీ సీసీ రోడ్డు**

**నవతెలంగాణ-పాలకుర్తి**

సీతారామచంద్రస్వామి ఆలయానికి వెళ్లేందుకు ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు మట్టి పాలయ్యింది. రాజ్యసభ సభ్యుడు రాపోలు ఆనంద భాస్కర్ తన ఎంపీ నిధుల నుండి మండలంలోని వల్మీడీలో గల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం గుట్ట పైకి వెళ్లేందుకు సుమారు 8 లక్షల నిధులను 2016-18 సంవత్సరంలో మంజూరు చేయడంతో సిసి రోడ్డు పనులను గుత్తేదారు పూర్తి చేశారు. టూరిజం ప్యాకేజీలో పర్యాటక కేంద్రంగా వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని తీర్చిదిద్దేందుకు సీఎం కేసీఆర్ సహకారంతో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సుమారు 7 కోట్ల నిధులను మంజూరు చేయడంతో పర్యాటక అభివృద్ధిలో చేపట్టిన పనుల్లో సీసీ రోడ్డు కనుమరుగయ్యింది. ఎంపీ నిధులు సుమారు 8 లక్షలు వృథా అయ్యాయి. పర్యాటక పనుల్లో భాగంగా సిసి రోడ్డుపై సుమారు మూడు నుండి నాలుగు ఫీట్ల ఎత్తు వరకు మట్టి పోయడంతో ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు కనబడకుండా పోయింది. సీతా రామచంద్రస్వామి ఆలయం వద్దకు వెళ్లేందుకు ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు మట్టిపాలు కావడంతో సీతారామ ఇదేమి మాయ అన్న చందంగా మిగిలింది. టూరిజం ప్యాకేజీలో పర్యాటక పనుల అభివృద్ధి కోసం వల్మిడి ఆలయాన్ని చేర్చినప్పటికీ అధికారులు ముందస్తు ప్రణాళిక లేకుండానే సిసి రోడ్డు ఏర్పాటు చేయడంతో ఎంపీ నిధులన్నీ మట్టిపాలయ్యాయి. సుమారు 11 లక్షలతో 2022 ఏప్రిల్‌లో ఉపాధి హామీ నిధులతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు పగుళ్లు పట్టింది. నాణ్యత లోపానికి పగుళ్లే నిదర్శనమని పలువురు అభిప్రాయపడుతున్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిన అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్లే రోడ్డు పగుళ్లకు దారి తీసిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పర్యాటక పనుల్లో భారీ వాహనాలు వస్తాయని తెలిసినప్పటికీ అధికారులు, కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలను పాటించలేదని విమర్శలు ఉన్నాయి. పర్యాటక పనులతో పాటు ఇతర పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# వ్యవసాయ రంగంపై పట్టింపేది

**నవతెలంగాణ-సుబేదారి**

ఆరుగాలం కష్టం చేసి పంటలు పండించే రైతులను ఆదుకునే నాధుడే కరువయ్యారు. వ్యవసాయ రంగంపై పట్టింపేలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓ పక్క విద్యుత్ సరఫరా సరిగ్గా లేక వేసిన పంటలు ఎండిపోతున్నాయి.నాట్లు వేసిన సమయంలో డిసెంబరు, జనవరి నెలలో భూగర్భ జలాల పుష్కలంగా ఉండగా ఇప్పుడు భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయి. వరి పంటలు పొట్ట దశలో ఉండి చాలా నీరు అవసరమైన నీరు లేక పంటలు ఎండిపోయి రైతులు వేసిన పంటలు సగం మేర వదులి వేస్తున్నారు.మొత్తం పెట్టుబడి వరి విత్తనాలు, ట్రాక్టర్ దున్నడము ,నాటు కూలీలు,ఎరువులువినియోగించే తీరా ఈ దశలో వరి పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన ఉన్నారు.ఈ తరుణంలో కొద్దో గొప్పో పంటలు ఉండగా వాటికి ఇప్పుడు యూరియా అవసరం చాలాఉంది. ఈ సమయంలో యూరియా ఎమ్ఆర్‌పి ధర 266 ఉండగా320 నుంచి 350 వరకు అధిక ధరలకు అమ్ముతున్న అధికారులు పర్యవేక్షణ శూన్యంగాకనపడుతుంది. వ్యాపారులు ఇదే అదనుగా భావించి అధిక ధరలకు అమ్మిరైతులను దోచుకుంటున్నారు. యూరియా పంటలకు అదునుగా వేయడానికి రైతులు అధిక వడ్డీలతో అప్పులు తెచ్చి ఎరువులు కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఎరువుల ధరలు ఎమ్ఆర్‌పి కంటే ఎక్కువగా అమ్మితే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు, దేవాదుల ద్వారా ఇప్పటికైనా చెరువులు నింపితే కనీసం సగం పంటలైన కాపాడుకుంటామని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. మొక్కజొన్న పంటలు చేతికి అందిన తరుణంలో మొక్కజొన్న ధరలు రోజురోజుకు పడిపోతున్నాయని రైతులు వాపోతున్నారు.వ్యాపారులు మొక్కజొన్నలు కొనుగోలు చేసి అధిక ధరలను ఉన్నప్పుడు అమ్ముకుని లాభాలార్జిస్తున్నారు అని రైతులు అంటున్నారు. ఏ పంటలకైనా సరైన ధరలు అందడం లేదని రైతులంటున్నారు. డిజిల్ ధరలు విపరీతంగా పెరిగిన క్రమంలో ట్రాక్టర్ కూలీల ధరలు పెంచారు. ఈ సారి మొక్కజొన్నలో కత్తెర పురుగుతో పంటల చాలా నష్ట పోయారు. విపరీతంగా పెస్టిసైడ్‌వాడి అధిక పెట్టుబడి పెట్టి ఎంతో కొంత దిగుబడి సాధించిన క్రమంలో మొక్కలకు గిట్టుబాటు ధర కల్పించితే బాగుంటుందని రైతులు అంటున్నారు.

### రైతుకు భరోసా కల్పించాలి : శ్రీనివాస్, రైతు



రైతులు ఎన్నో ఆటుపోట్లు, సమస్యలను ఎదుర్కొంటూ పంటలు పండిస్తున్నారు.ఆ పంటలు పండించే రైతుకు ఎవరూ భరోసా కల్పించడం లేదు, ఎరువుల ధరలు పెరిగినా కూడా పట్టించుకునే వారు లేరు ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా వ్యాపారులు అమ్ముతున్న ఎవరు పట్టించుకుంటలేరు మాకు అవసరం కాబట్టి తప్పకుండా తీసుకొచ్చి పంటలకు వేసుకోవడం జరుగుతా ఉంది.

### ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం :

### జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్



మా మండల వ్యవసాయ అధికారులు ప్రతి నిత్యం పర్యవేక్షణ ఉంటుంది.దానితో పాటు ప్రతినెల ఎరువుల దుకాణాలకు వెళ్లి సాంపిల్స్ తీసుకుంటారు.ఎరువులు అధిక ధరలకు అమ్మడం లాంటివి ఏమీ లేదు ఎవరైనా అధిక ధరలకు అమ్మితే మాకు కంప్లైంట్ ఇస్తే మేము తక్షణమే చర్యలు తీసుకుంటాము.

# మద్యం దుకాణం మూసివేతలో మతలబేమిటో ?

**నవతెలంగాణ-ధర్మసాగర్**




మండలకేంద్రంలోని శివశక్తి వైన్స్ బుధవారం ఎలాంటి కారణాలు తెలుపకుండా మూసివేయడం వెనుక ఆంతర్యమేమిటో ఏమిటో తెలుసు కోవడానికి స్థానిక ఎక్సైజ్ సీఐ సౌమ్యను వివరణ కోరగా ఏలాంటి విషయాలను తెలుపకుండానే దాటి వేయడం వెనుక అసలు మతలవేంటి అనేది తెలియాల్సి ఉంది. స్థానిక మండల కేంద్రంలోని ప్రజలు శివశక్తి వైన్స్ షాపు గురించి రకరకాలుగా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వైన్ షాప్‌లో రకరకాలుగా కల్తీ మద్యం విక్రయిస్తున్నట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తూ, ఇందుకు సంబం ధించిన ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చినట్లు విశ్వాసనీయ సమాచారం. ఈ విషయంపై ఎక్సైజ్ హైదరాబాద్ శాఖ నుండి ఉన్నతాధికారులు షాపుల పర్యవేక్షణకు వస్తున్న క్రమంలో ఇందుకు సంబంధించిన ముందస్తు సమాచారం వైన్స్ యజమానులకు సమాచారం చేరగా ఎక్కడి మద్యం అక్కడ గప్చుప్‌గా ఉంచి షాపు మూసి వేయడం జరిగింది. దీంతో షాపులు మూసి వేయడం జరిగింది. అనంతరం వారు వెళ్ళిన తర్వాత యధావిధిగా క్రయవిక్రయాలు కొనసాగించడం జరిగింది. ఈ విషయం పై స్థానిక ఎక్సైజ్ సీఐ సౌమ్యను వివరణ కోరగా ఎలాంటి వివరాలు ఇవ్వకుండా దాటివేయగా, ఈ విషయంపైజిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్‌ను వివరణకోరగా ఇట్టి విషయంపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.